ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం
fb.com/vaartha Digital
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
12-10-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 251 పేజీలు: 10+4 వెల: 8.00





ఐఐడి అవార్డుకు నారా భువనేశ్వరి ఎంపిక 2లో
పప్పు దినుసుల సాగు మరింత పెరగాలి: ప్రధాని 5లో


# సంపద వృద్ధికి సమగ్ర కృషి



### ప్రజల కోసం పలు పబ్లిక్ పాలసీలు

## మూడేళ్లలో అమరావతి ఇన్‌ఫ్రా పనులు

### 2027 డిసెంబరుకు పోలవరం పూర్తి

### వచ్చే జనవరికి క్వాంటం వ్యాలీ సిద్ధం: సీఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ప్రతి ప్రతిపాదన, ప్రణాళిక కచ్చితంగా కార్యచరణలోకి తీసుకుని రావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.16 నెలల కితం పూర్తి ఆర్థికసంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని క్రమంగా గాడిలో పెడుతున్నామని, ఒకరకంగా మెరుపు వేగంతో కార్యచరణ చేస్తున్నామని, అమరావతి నిర్మాణం వేగవంతంగా జరుగుతోందన్నారు.మరో రెండు రోజుల్లో సీఆర్డీఏ కార్యాలయం అమరావతిలో అందుబాటులోకి వస్తోందని సీఎం స్పష్టం చేసారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో విధ్వంసం చేస్తే, మేము వికాసం వైపునకు తీసుకుని వచ్చామన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు అధిగమించమని కాదు.ఆ ప్రభావాన్ని సంక్షేమంపై పడనివ్వడంలేదు. సంపద సృష్టించే దిశలో నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. ఆదాయ అర్జన రంగాలపై దృష్టి పెట్టామన్నారు.సూపర్ సిక్స్ వాగ్దానాలను సూపర్‌హిట్ చేసామన్నారు. సీఎం చంద్రబాబు రాష్ట్రాభివృద్ధిపై పలువురు మంత్రులు, ఎంఎల్ఏలు అధికారులు 15 ఏళ్ళ ఆయన ముఖ్యమంత్రి ప్రస్థావనం సందర్భంగా అభినందించారు.ఈ సందర్భంగా సీఎం వారితో ఇష్టాగోష్టిగా మాట్లాడారు.కొన్ని అంశాలపై సమీక్షలు నిర్వహించారు.ఆయా అంశాలపై సీఎం మాట్లాడుతూ ప్రధాని మోడీ నాయకత్వంలో భారతదేశ అభివృద్ధి అన్ స్టాపబుల్ అని ముఖ్యమంత్రి అన్నారు. ప్రపంచంలోని వివిధ దేశాల్లో సంక్షోభాలు వస్తున్నాయని, నేపాల్, బంగ్లాదేశ్, ఫ్రాన్స్ ఇలా చాలా దేశాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులు చూస్తున్నామని సీఎం వ్యాఖ్యానించారు. సుస్థిరతకు, నాయకత్వానికి మారుపేరు భారతదేశమేనని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా సంస్కరణలు ప్రారంభించి అన్ని ప్రాంతాలకు అభివృద్ధిని వికేంద్రీకరించామని అన్నారు. దీనిపై మాట్లాడుతూ విశాఖ, అమరావతి, విజయవాడ, తిరుపతి వంటి నగరాల అభివృద్ధిపై దృష్టి పెడుతున్నామన్నారు. సేవల రంగం ద్వారా ఎక్కువ గ్రోత్ సాధించేలా చర్యలు చేపట్టామన్నారు. అమరావతిలో ప్రారంభించిన ప్రతిపని రాబోయే మూడేళ్లల్లో పూర్తి అవుతాయని, రూ.50వేల కోట్ల విలువైన మోలిక వసతుల పనులు పూర్తయి, ప్రధానిచే ప్రారంభం అవుతాయన్నారు. 2019లో గెలిచి ఉంటే 2021 నాటికి పోలవరం పూర్తి అయ్యేది. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల డయాఫ్రం వాల్ దెబ్బతింది. అధికారంలోకి వచ్చాక పోలవరంపై దృష్టి పెట్టాం. 2027 డిసెంబరు నాటికి పోలవరం పూర్తి చేస్తాం. కియా ఫ్యాక్టరీ కోసం గొల్లపల్లి రిజర్వాయరును ఒక్క ఏడాదిలో పూర్తిచేసి నీరిచ్చాం. హంద్రీనీవా ప్రాజెక్టు కాల్వల విస్తరణ పనులు కేవలం 100 రోజుల్లో పూర్తి చేసి నీరు ఇచ్చామని అని సీఎం అన్నారు. అమరావతిలో మొత్తం ప్రైవేట్ భూములే. హైటెక్ సిటిరాక ముందు హైదరాబాద్‌లో ఎకరం రూ.1లక్ష >>2



### మరిన్ని గ్లోబల్ సిటీలకు

## విమాన సర్వీసులు

### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ-సింగపూర్ మధ్య నూతన విమాన సర్వీస్‌ను ఇండిగో సంస్థ ప్రారంభించనుంది. ఈ సేవను విజయవాడ నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కీలకమైన పాత్రపోషించారు. తాజాగా ఈ సర్వీసుకు సంబంధించి వివరాలను రామ్మోహన్ నాయుడు మీడియాకు వెల్లడించారు. విజయవాడ నుండి వారానికి మూడు సార్లు మంగళ, గురు, శనివారాల్లో ఈ సర్వీసు ఉండనుందని, ఈ నవంబర్ 15 నుండి ఈ ఇండిగో విమాన సర్వీసు ప్రారంభం కానుందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. విజయవాడ నుండి సింగపూర్ లోని ఛాంగీ విమానాశ్రయాల మధ్య నేరుగా వారానికి మూడు సార్లు ఈ విమాన సర్వీసు స్థానికులకు సేవలందించనుంది.కాగా ఇదే సర్వీసు విషయమై ఈ సంవత్సరం జులై 28వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ పర్యటన సమయంలో ప్రస్తావన వచ్చినట్టు రామ్మోహన్ నాయుడు గుర్తు చేశారు. ప్రవాసాంధ్రుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు.. వందరోజులోనే సర్వీసును ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. స్వర్ణాంధ్ర 2047లో ప్రవాసాంధ్రుల పాత్ర అత్యంత కీలకమైనదని రామ్మోహన్ నాయుడు తెలిపారు. చంద్రబాబు నాయుడు తన విజన్ ను స్పష్టంగా అమలుచేస్తున్న నేపథ్యంలో విమానయాన అవసరాలు పెరగనున్నాయనీ.. భవిష్యత్ లో కోటికి పైగా ప్రవాసాంధ్రులు ప్రయాణాలు జరిపే అవకాశం ఉండటంతో ఇంటర్నేషనల్ కనెక్టివిటీని మరింత విస్తృతం చేస్తామని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ప్రజలు, వ్యాపారవేత్తలు, విద్యార్థుల >>2

### కాలుష్య నివారణకు

# ప్రత్యేక కమిటీ

### కొత్త పొల్యూషన్ పాలసీ తెస్తాం, ఏ సమస్యకైనా శాశ్వత పరిష్కారం కావాలి: డిసిఎం పవన్

**విజయవాడ,ఆక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏ సమస్యకైనా శాశ్వత పరిష్కారాన్ని ఆలోచించాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. కాలుష్య నియంత్రణకు సాంకేతిక కార్యచరణతో పాటు,పోల్యూషన్‌ను వ్యాప్తి చేసే వారి తీవ్రంగా స్పందిస్తామన్నారు. ప్రజారోగ్యంపై ప్రభావితం చేసే కాలుష్యానికి కారణమైన ఉత్పాదక వ్యవస్థలపై తీవ్రంగా స్పందించాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్షలో కాకినాడ జిల్లా యంత్రాంగం పాల్గొంది. ఉప్పాడ తీర ప్రాంతంలో కాలుష్య నియంత్రణ అంశాలపై పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు కాకినాడ జిల్లాలో ఉన్న పారిశ్రామిక కాలుష్యం, మైనింగ్ మూలంగా తలెత్తుతున్న కాలుష్య ఇబ్బందులపై చర్చించారు.



శనివారం కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో సమీక్షిస్తున్న డిసిఎం పవన్ కల్యాణ్

కాకినాడలో చేపట్టిన మత్స్యకారులతో మాట.. మంతిలో మత్స్యకారులు ప్రస్తావించిన అంశాలు, వారి సందేహాలపై పీసీబీ నుంచి వివరాలు తీసుకున్నారు పవన్ కల్యాణ్. పొల్యూషన్ ఆడిట్‌కి అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించారు. కాకినాడ జిల్లాతోపాటు గోదావరి జిల్లాల్లో ఉన్న కాలుష్య పరిస్థితులు, పర్యావరణ పరిరక్షణపై వివరాలు అడిగి పవన్ కల్యాణ్ తెలుసుకున్నారు. ఉప్పాడ తీరం ప్రాంతంలో కాలుష్య నియంత్రణ అంశాలపై వీలైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని డీసీఎం పవన్ అధికారులను కోరారు.కాకినాడ జిల్లాపై పారిశ్రామిక కాలుష్యం, మైనింగ్ మూలంగా తలెత్తుతున్న ఇబ్బందులపై డీసీఎం అధి.కారులకు కీలక సూచనలు >>2



శనివారం ఉండిలో కూరగాయలను పరిశీలిస్తున్న కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

## 'పిఎం ధన్‌ధాన్య కృషి యోజన'తో ఎంతో లబ్ధి

### కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ

**ఉండి, నరసాపురం ప్రభాతవార్త:** న్యూఢిల్లీలోని నేషనల్ అగ్రికల్చరల్ సైన్స్ కాంప్లెక్స్ (ఎన్.ఏ.ఎస్.సి) నుంచి నిర్వహించిన ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన (పీఎండిడికెవై) పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో గౌరవ భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. పశ్చిమగోదావరిజిల్లా ఉండి మండలం ఉండి కృషి విజ్ఞాన కేంద్రం >>2








## 16న ప్రధాని రాక కర్నూలులో పర్యటన షెడ్యూలు ఖరారు

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధాని నరేంద్ర మోడీ ఏపీ పర్యటన షెడ్యూల్ ఖరారయింది. ఈనెల 16వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఏపీలోని కర్నూల్ జిల్లాలో మోదీ పర్యటన కొనసాగనుంది. ఇందుకు సంబంధించి పూర్తి షెడ్యూల్ విడుదలైంది. ప్రధాని మోడీ టూర్ ఇలా ఉంటుంది, 16వ తేదీ ఉదయం 7.50గం టలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో ప్రధాని నరేంద్ర మోడీ బయలుదేరుతారు. ఉదయం >>2



## పేర్ని నాని, మరో 29 మందిపై కేసు

### సిఐని బెదిరించారని అభియోగం

**విజయవాడ,అక్టోబరు 11,పభాతవార్త ప్రతినిధి:** వైసీపీ నేత,మాజీ మంత్రి పేర్ని నానితో పాటు మరో 29మందిపై కేసు నమోదుచేశారు.ఆర్.పేట సిఐ ఏసుబాబుపై >>2

### కల్తీ మద్యం కేసులో

# బిగుస్తున్న ఉచ్చు

### జయచంద్రారెడ్డి అరెస్ట్‌కు రంగం సిద్ధం

### బెంగళూరులో ఎక్సైజ్ అధికారుల మకాం

### నిందితుల కస్టడీ పిటిషన్ 13కు వాయిదా

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ మద్యం తయారీ కేసులో మరింత మందిని నిందితులుగా చేర్చే అవకాశం కనిపిస్తోంది. ఈ కేసులో ఎ2గా ఉన్న కట్టా రాజు ఇచ్చిన వివరాల ఆధారంగా నిందితుల సంఖ్య ఇప్పటికే 23కి పెరిగింది. ఈ సంతఖ్య మరింత పెరగొచ్చని ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. కొత్తగా ఎ-17గా జయచంద్రారెడ్డి,ఎ-18గా గిరిధర్‌రెడ్డిల పేర్లనూ కేసులో చేర్చారు. రిమాండ్‌లో ఉన్న నిందితులను విచారించడానికి కస్టడీకి ఇవ్వాలంటూ ఎక్సైజ్ పోలీసులు తంబళ్ళపల్లె కోర్టులో దాఖలు చేసిన పిటీషన్ సోమవారానికి వాయిదా పడింది. ఇప్పటికే తమ అదుపులో ఉన్న కీలక నిందితుడు ఉ-1 జనార్ధన్‌రావు నుంచి పోలీసులు వివరాలు రాబట్టే ప్రయత్నం ఏస్తున్నారు. కీలక నిందితుడు,టిడిపి నుంచి సస్పెండైన జయచంద్రారెడ్డి అరెస్ట్‌కు ఎక్సైజ్ అధికారులు రంగం సిద్దం చేశారు. బెంగుళూరులో ఆయన ఉంటున్న స్థావరాలను గుర్తించారు. ప్రత్యేక బృందాలు అక్కడికి వెళ్ళాయి. జయంచంద్రారెడ్డి బావమరిది గిరిథర్‌రెడ్డి కూడా లొంగిపోవడానికి సిద్దమైనట్లు తెలిపింది. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నానికి చెందిన జనార్ధన్‌రావు జయచంద్రారెడ్డికి స్నేహితుడు కావడంతో ములకలచెరువుకు వచ్చిన సమయంలో పలువురితో పరిచయం పెంచుకున్నారు. వీరి ద్వారా నకిలీ మద్యం తయారుచేసి నియోజక వర్గంలో వైన్‌షాపులు బెల్ట్ షాపుల ద్వారా >>2

## రూ.8కోట్ల ఎర్రచందనం స్వాధీనం



### ఇద్దరు అంతర్రాష్ట్ర స్మగ్లర్ల అరెస్టు

**తిరుపతి,అక్టోబరు 11ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం అడవుల్లో అమూల్యమైన జాతీయసంపద ఎర్రచందనం వృక్షాలను నరికి అక్రమంగా రవాణాచేస్తున్న ఎనిమిదికోట్ల రూపాయలు విలువైన ఎర్ర చందనం దుంగలను తిరుపతి టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆక్రమ >>2

# సంపద వృద్ధికి సమగ్ర కృషి

>> ఉండేది...ఇప్పుడు రూ.100 కోట్లకు చేరింది. పరిశ్రమలు, రహదారుల లాంటి అభివృద్ధి జరిగితే భూమి విలువ పెరుగుతుంది. అమరావతి రైతుల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగదు అభివృద్ధిని కొంత మేరకే పరిమితం చేస్తే అమరావతి ఓ చిన్న మున్సిపాల్టీగా మిగిలిపోతుంది. హైదరాబాద్ తరహాలో అమరావతి కూడా గుంటూరు-విజయవాడ-తెనాలి తదితర ప్రాంతాలు కలిసి మహానగరంగా రూపొందుతుంది. భూములిచ్చిన వారిని ఆదుకుంటాం. విస్తరణ విషయంలోనూ ఏ మాత్రం ఇబ్బంది లేకుండా అభివృద్ధి చేస్తామన్నారు. ఇప్పుడు ఉండే భూమి ఇప్పటికే సరిపోతుంది. భవిష్యత్ అవసరాల మేరకు రైతులతో మాట్లాడి అమరావతిని అభివృద్ధి చేస్తాం. అమరావతిలో 2026 జనవరికి క్వాంటం వ్యాలీ అందుబాటులోకి వస్తుంది. ఇప్పుడు క్వాంటం కంప్యూటింగ్‌కు అవసరమైన అనుబంధ సంస్థలు పెట్టుబడులతో ముందుకు వచ్చాయి. అలాగే జాతీయ, అంతర్జాతీయ ప్రముఖ విద్యా సంస్థలు కొన్ని ఉన్నాయి. మరికొన్ని రాబోతున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. సీఎంగా భావితరాల కోసం ఆలోచన చేయాలి. 1994లో చాలా కఠిన నిర్ణయాలు తీసుకున్నాను.ఇప్పుడు సంపద సృష్టిస్తున్నాం..పేదలకు అందిస్తున్నాం. ప్రజలందరికీ ప్రయోజనం కలిగేలా మంచి పబ్లిక్ పాలసీలు తీసుకువచ్చామని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం విజన్ కల్పన చేయటంతో పాటు దాన్ని సుసాధ్యం చేసే దిశగాపనిచేయాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.శరీరానికి పోషకాలు ఎంత అవసరమో సమాజానికి మంచి పాలసీల అవసరం అంతే ఉందని సీఎం అన్నారు. వచ్చే 22 ఏళ్లలో మన రాష్ట్రం ఎక్కడ ఉండాలన్న అంశాన్ని నిర్దేశించేందుకే విజన్ రూపొందించి అమలు చేస్తున్నట్టు వివరించారు. వచే."రాష్ట్రంలోని స్టేక్ హోల్డర్లను భాగస్వాములను చేస్తూ ఈ తరహా కాంక్లేవ్ నిర్వహించడం మంచి పరిణామం. 25 ఏళ్ల క్రితం భారతీయులకు సరైన గుర్తింపు లేని సమయంలో తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి భారతదేశం అభివృద్ధి అన్‌స్టాపబుల్‌గా మారింది. 2038 నాటికి భారత దేశం నెంబర్1 అవుతుంది. ఇందులో తెలుగు వారి పాత్ర ప్రధానంగా ఉండాలని భావిస్తున్నాను. ఈ ఏడాది..గతేడాది డబుల్ డిజిట్ గ్రోత్ సాధించగలిగాం. 2028-29 నాటికి రూ. 29,29,402 కోట్ల మేర జీఎస్డీపీ సాధించగలం. 2029- 2034నాటికి రూ. 57,21,610 కోట్ల జీఎస్డీపీ సాధించేలా ప్రణాళికలు రూపొందించాం. దీన్ని సాధించే బాధ్యత ఎన్డీఏ కూటమి తీసుకుంటుంది. 202829 నాటికి తలసరి ఆదాయాన్ని రూ.5,42,985 సాధిస్తాం. 20292034 నాటికి తలసరి ఆదాయం రూ.10.55 లక్షల కోట్లు సాధించగలం. ఇదేమీ అసాధ్యం కాదు...నిర్ధిష్టమైన ఆలోచనతోనే ప్రణాళికలు వేశాం. దీనికి సంకల్పంతో పాటు మెగా డ్రీమ్స్ ఉండాలి. విజన్ 2020 సాకారం అయ్యాక కూడా విజన్ డాక్యుమెంట్లపై ఇంకా అనుమానాలు సరికాదు. మెడికల్ కళాశాలకు భూమి మాత్రమే ఇచ్చి నిర్మాణం పూర్తి అయినట్టుగా కొందరు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించిన సీఎం..పీపీపీ విధానంలో వీటిని నిర్మించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. కాలేజీలను ఎక్కడా ప్రైవేటుకు అప్పగించటం లేదని స్పష్టం చేశారు. ఇంజనీరింగ్ కాలేజీల విషయంలో నాడు నేను తీసుకున్న నిర్ణయాల వల్లే రైతు కూలీల పిల్లలు సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు అయ్యారని అన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్కరికీ అన్యాయం జరగదని..వైద్య విద్యార్థులకు, వైద్య సేవలకు ఇబ్బంది రాకుండా చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఒకటికి వందసార్లు ఆలోచన చేసే ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. సంజీవని ద్వారా సాంకేతికతతో అందరికీ ఆరోగ్యాన్ని అందించేలా ప్రాజెక్టును అమలు చేస్తున్నామని అన్నారు. త్వరలోనే రాష్ట్రమంతటా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. వైద్య చికిత్సలు ఇంటెన్సివ్ కేర్ లో కాకుండా ఇంటిదగ్గరే అందేలా సాంకేతికత తీసుకువస్తున్నామన్నారు. పోలవరం బనకచర్ల లింకుపై అడిగిన సీఎం ప్రశ్నకు సమాధానమిస్తూ .. గతంలో ట్యాంకర్లల్లో నీళ్లు తీసుకెళ్లాల్సిన పరిస్థితి రాయలసీమలో ఉండేదని.. ఇప్పుడు హంద్రీనీవాతో నీళ్లు ఇచ్చాక పరిస్థితి మారిందని అన్నారు. నీళ్లు ఇచ్చిన తర్వాత గోదావరి జిల్లాలతో పోలిస్తే అనంతపురం జిల్లానే జీఎస్డీపీలో అగ్రస్థానంలో ఉందన్నారు. ఉద్యాన పంటల వల్లే ఇది సాధ్యమైందన్నారు. కేవలం సముద్రంలో వృధాగా పోయే జలాలను మాత్రమే బనకచర్లకు వినియోగించుకుంటామని స్పష్టం చేశారు. అలాగే పీ4 ద్వారా పేదరికం లేని సమాజంతో పాటు ఆర్థిక అసమానతలు రూపుమాపేందుకే నిరంతరం శ్రమిస్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## రూ.8కోట్ల ఎర్రచందనం స్వాధీనం

>> రవాణాలో కీలకంగా ఉన్న ఇద్దరు అంతర్రాష్ట్ర స్మగ్లర్లను అరెస్టుచేసి వారినుండి 10టన్నుల ఎర్రచందనం తిరుపతికి తరలించారు. శనివారం కపిలతీర్థంలోని ఎర్రచందనం అక్రమరవాణ నిరోధక టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో చీఫ్ లంకెల సుబ్బరాయుడు, ఎస్పీ పి.శ్రీనివాస్ మీడియాకు వెల్లడించారు. తిరుపతి శేషాచలం అడవులనుండి ఎర్రచందనం దుంగలను పదిటన్నుల బరువున్న వాటిని విదేశాలకు తరలించేందుకు దేశరాజధాని ఢిల్లీకి చేర్చారు. అక్కడ భారీగా ఎర్రచందనం పట్టుబడటంతో ఢిల్లీ పోలీసుల సమాచారంతో తిరుపతి నుండి టాస్క్‌ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్, డీఎస్పీలు వి.శ్రీనివాసరెడ్డి, ఎండి షరీఫ్, సిఐ షేక్‌ఖాదర్‌బాషా, ఎస్‌ఐ రఫీ సిబ్బందితో ఢిల్లీకెళ్లారు. అక్కడ హైదరాబాద్ హాకీంపేటకు చెందిన మహమ్మద్‌ఇర్ఫాన్(36), మహారాష్ట్రకు చెందిన సంపత్‌పవార్(38)ని అరెస్టుచేశారు. వీరికి సహకరిస్తున్న వారిపై కూడా నిఘా ఉంచామన్నారు. ఢిల్లీలోని గోదాంలో అక్రమంగా నిల్వచేసిన 356 ఎర్రచందనం దుంగలు పదిటన్నుల బరువువాటిని తిరుపతికి తరలించామన్నారు. ఎర్ర చందనం స్మగ్లర్లను వదిలిపెట్టే ప్రసక్తే లేదని, కఠినంగా వ్యవహరిస్తామని టాస్క్‌ఫోర్స్ చీఫ్ సుబ్బరాయుడు తెలిపారు. ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని అభినందించారు.

## పేర్ని నాని, మరో 29 మందిపై కేసు

>> దౌర్జన్యం చేశారని చిలకలపూడి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. వైసీపీ నేత సుబ్బన్నను శుక్రవారం విచారణ కోసం మచిలీపట్నం టౌన్ పిఎస్‌కు పిలిచారు. ఈ క్రమంలో అక్కడికి వెళ్లిన పేర్ని నాని సిఐ విధులకు ఆటంకం కల్పిడంతో పాటు వాగ్వాదానికి దిగారు. ఈ ఘటనను ఎస్పీ తీవ్రంగా పరిగణించారు. పేర్ని నాని అత్యుత్సాహంతో వైకాపా నేతలు మెడికల్ కళాశాల వద్ద ఇటీవల నిరసన చేపట్టారు. కళాశాలలో పరిక్షలు జరుగుతున్నాయని, నిరసన తెలిపేందుకు అనుమతి లేదని పోలీసులు చెప్పినా వినలేదు. వాగ్వాదానికి దిగి దాటీలు లాక్కున్నారు. ఈ ఘటనలో 400 మందిపై పోలీసులు కేసు నమోదు చేసి 41ఎ నోటీసులు ఇచ్చారు. దాంతో విచారణకు రావాలని పోలీసులు వారికి నోటీసులు జారీ చేశారు. తాము చెప్పే వరకు పోలీసుల వద్దకు ఎవరూ వెళ్లొద్దంటూ వైకాపా నగర అధ్యక్షుడు మేకల సుబ్బన్న సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు. దీంతో సుబ్బన్నను శుక్రవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయం తెలిసి పేర్ని నాని పెద్ద సంఖ్యలో వైకాపా కార్యకర్తలతో కలిసి మచిలీపట్నం టౌన్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. నేరుగా సిఐ గదిలోకి వెళ్లి బెదిరింపులకు దిగారు. పలువురు వైకాపా నేతలు కూడా పోలీసులను అవహేళన చేస్తూ మాట్లాడారు. అలా మాట్లాడటం సరికాదంటూ సిఐ ఏసుబాబు అనడంతో పేర్ని నాని రెచ్చిపోయారు. ఆయనకు వేలు చూపిస్తూ..మా వాళ్లనే తీసుకొస్తావా అంటూ ఆవేశపడ్డారని అభియోగం దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఎపిపిఎస్‌సి ఇన్‌ఛార్జి చైర్మన్‌గా సి.శశిధర్



విజయవాడ,అక్టోబరు 11,ప్రభాత వార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపిపిఎస్‌సి) ఇన్‌ఛార్జి ఛైర్మన్‌గా సి శశిధర్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఛైర్మన్‌గా ఉన్న మాజీ ఐపిఎస్ అధికారి ఎఆర్ అనురాధ పదవీకాలం ఇటీవల ముగిసింది. ఈ స్థానంలో ఎపిపిఎస్‌సి సభ్యులుగా ఉన్న శశిధర్‌కు ఇన్‌ఛార్జి ఛైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారు.విజయవాడలోని ఎపిపిఎస్‌సి కార్యాలయంలో శశిధర్ లాంఛనంగా జరిగిన కార్యక్రమంలో బాధ్యతలు స్వీకరించారు. అలాగే ఎపిపిఎస్‌సి కార్యదర్శిగా ప్రభుత్వం పఠాన్‌శెట్టి రవి సుభాష్‌ను నియమించింది. ఆయన వెంటనే కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు.

## బెంగాల్ సిఇఒను బెదిరించిన సిఎం మమతా బెనర్జీ

### మమతా వీడియో క్లిప్ కావాలని ఆదేశించిన ఇసి

కోల్‌కతా, అక్టోబరు 11: పశ్చిమబెంగాల్ చీఫ్ ఎలక్టోరల్ అధికారిని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బెదిరిస్తూ వ్యాఖ్యలు చేశారంటూ వార్తలు రావడాన్ని కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది. ముఖ్యమంత్రి వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో కావాలని ఈసీ ఆదేశించినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. బెంగాల్ సీఈఓ మనోజ్ అగర్వాల్ హద్దులు దాటితే ఆయనపై ఉన్న అవినీతి ఆరోపణలు బయటపెడతామని ఒక సమావేశంలో మమతా బెనర్జీ పేర్కొన్నట్టు సమాచారం. ఈ సమావేశంలో రాష్ట్ర చీఫ్ సెక్రటరీ మనోజ్‌పంత్, మంత్రి అరూప్ బిశ్వాస్ కూడా హాజరైనట్టు తెలుస్తోంది. రాష్ట్ర అధికారులను కూడా సీఈఓ బెదిరించినట్టు ముఖ్యమంత్రి ఈ సమావేశంలో ఆరోపించారని చెబుతున్నారు.

## కాలుష్య నివారణకు ప్రత్యేక కమిటీ

>> చేసారు. సమీక్షలో ప్రధానంగా పిఠాపురం నియోజక వర్గం పరిధిలో తీర ప్రాంత కాలుష్యం గురించి సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. సమీక్షలో భాగంగా పవన్ కళ్యాణ్ కాకినాడలో చేపట్టిన మత్స్యకారులతో మాట..మంతిలో మత్స్యకారులు ప్రస్తావించిన అంశాలు, వారు వెలిబుచ్చిన సందేహాలపై పీసీబీ నుంచి వివరాలు తీసుకొంటున్నట్లు వివరించారు. మత్స్యకారుల జీవితాలకు భరోసా కల్పించేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషిస్తుంది. ఊక దంపుడు చర్యలు కాకుండా మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తాం. 100 రోజుల్లో మత్స్యకారులు చెప్పిన ప్రతి సమస్యకు ప్రాథమిక పరిష్కార మార్గాలు చూపే విధంగా రోడ్ మ్యాప్ రూపొందిస్తామని స్పష్టం చేశారు. తీరంలో కాలుష్య సమస్యకు పరిష్కారం చూపే దిశగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పని చేస్తామని చెప్పారు. అందు కోసం తన అధ్యక్షతన ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి రాష్ట్ర స్థాయిలో నూతన పొల్యూషన్ పాలసీ తీసుకురానున్నట్లు తెలిపారు. అంతకు ముందే సమస్య ఉన్న పరిశ్రమల్లో పొల్యూషన్ ఆడిట్ నిర్వహించనున్నట్లు చెప్పారు. గురువారం కాకినాడ కలెక్టరేట్ లో మత్స్యకార సోదరులతో మాట... మంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. యు.కొత్తపల్లి మండల పరిధిలోని తీర ప్రాంత గ్రామాల నుంచి వచ్చిన మత్స్యకార ప్రతినిధులతో సమావేశమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.మత్స్యకార సోదరులతో మాట్లాడే సమయంలో రెండు పరిష్కార మార్గాలు ప్రస్తావించారు. వ్యర్థాలను శుద్ధి చేసి వదలాలి. లేదా చేపలు గుడ్లు పెట్టే రెండు నెలలు వ్యర్థాలు సముద్రంలోకి వదలకుండా ఆపాలి అని అడిగారు. ఈ అంశాలపై అధ్యయనం చేసేందుకు ఒక కమిటీ వేస్తాం. గత ప్రభుత్వం మాదిరి మేము పారిశ్రామికవేత్తలను భయపెట్టి, బ్లాక్ మెయిల్ చేసి తర్వాత డబ్బు తీసుకుని సమస్యను గాలికి వదిలేయం. సమస్యకు కచ్చితమైన పరిష్కారం వెతుకుతాం. పరిశ్రమలు ఎంత మేర వ్యర్థాలను విడుదల చేస్తున్నాయి. శుద్ధి చేయకుండా వదులుతుంటే వాటికున్న సమస్య ఏంటి? తదితర అంశాలపై పొల్యూషన్ ఆడిట్, ఎన్విరాన్మెంట్ ఆడిట్ నిర్వహిస్తాం. ఆడిట్ అనగానే పారిశ్రామికవేత్తలు భయపడతారు. ఇది భయపెట్టడానికి కాదు. ఎక్కడ పరిశ్రమలు స్థాపించినా కాలుష్యం ఎంత వస్తుంది? ఎంత శుద్ధి చేసి వదులుతున్నారు? అనే అంశాలు తెలుసుకోవాలి. ప్రస్తుతం ఉప్పాడ తీరంలో సమస్య ఉన్న పరిశ్రమలపై వారం రోజుల్లో పొల్యూషన్ ఆడిట్ నిర్వహించి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.పరిశ్రమల కాలుష్యం సముద్ర జలాల్లో కలవబడుతుందని మత్స్యకార సోదరులు చెప్పారు. మూడు రోజుల్లోపు బోటులో సముద్రంలోకి వెళ్తాను. పరిశ్రమల కాలుష్య ప్రవాహాన్ని ప్రత్యక్షంగా పరిశీలిస్తాను. కాలుష్యం ఎక్కడ ఉందో చూపండి. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు క్లీన్ అండ్ గ్రీన్ ఏపీ... హ్యాపీ ఏపీ అని చెప్పారు. . అందుకు తగిన విధంగా సమాజం ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. చిన్న చిన్న పరిశ్రమల వ్యర్థాలు పంట కాలువల్లో కలిసిపోతున్నాయి. ఈ విషపూరిత సైకిల్ ని ఎక్కడో ఒక చోట బ్రేక్ చేయాలి. ముఖ్యమంత్రితో మాట్లాడి నా నాయకత్వంలో కాలుష్యం మీద ఒక కమిటీ ఏర్పాటు చేస్తాం. రాష్ట్రానికి కొత్త పొల్యూషన్ పాలసీ తీసుకువస్తాం. ఇతర ప్రాంతాల్లో వేస్ట్ ఫిష్ ల్యాండింగ్ సమస్యల మీద మచిలీపట్నం, అంతర్వేది మత్స్యకారులతో మాట్లాడుతున్నాం. ఈ సమస్యకు సామరస్యపూర్వక పరిష్కారం చూపుతాం. అన్ని సమస్యలకు ప్రాథమిక పరిష్కార మార్గాలు వెతికేందుకు 100 రోజుల సమయం ఇవ్వండి" అన్నారు.

## 'పిఎం ధన్‌ధాన్య కృషి యోజన'తో ఎంతో లబ్ధి

>> సమావేశ మందిరం నుండి వర్చువల్ విధానంలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించే కార్యక్రమంలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం శాసనసభ్యులు, పిఎసి ఛైర్మన్ పులపర్తి రామాంజనేయులు పాల్గొన్నారు. నేషనల్ అగ్రికల్చరల్ సైన్స్ కాంప్లెక్స్ నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక రైతులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, రైతుల ప్రయోజనాల కోసం అనేక పథకాలు తీసుకొచ్చామన్నారు. పాల ఉత్పత్తుల్లో ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో ఉన్నామని, వ్యవసాయ రంగంలో నేడు ధనధాన్య కృషి యోజన, పప్పుధాన్యాల ఆత్మ నిర్భరత అనే రెండు పథకాలు ప్రారంభిస్తున్నామని సంతోషం వ్యక్తంచేశారు. ఏ పథకం ప్రారంభించిన పేదలను దృష్టిలో పెట్టుకునే చేస్తున్నామని, రైతుల కోసం ఖర్చు చేయడంలో వెనుకాడేది లేదని, రైతులు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వాలు రైతులను ఏనాడు పట్టించుకోలేదని, రైతుల ముఖాల్లో ఆనందం చూడాలనేదే మా మొదటిప్రాధాన్యత అని, రైతులకు ఎదురవుతున్న సవాళ్ల పరిష్కారంలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశమని, గత ప్రభుత్వాలు రైతాంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయన్నారు. గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు ఆర్థిక భద్రత కల్పించడం, వారికీ రెట్టింపు ఆదాయాన్ని పెంచడం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే నేడు ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నమన్నారు. ఈ కార్యక్రమాన్ని రైతాంగం సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా పురోగతి సాధించాలన్నారు. రైతాంగం వరితోపాటు ప్రత్యామ్నాయ పంటలైన పప్పు ధాన్యాల సాగుపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. భారతదేశం నేడు ప్రపంచంలో నాలుగవ ఆర్థిక శక్తిగా ఎదిగిందని, శాస్త్ర సాంకేతిక రంగాల పురోభివృద్ధిలో ముందున్నమన్నారు. మన దేశం ప్రతి సంవత్సరం పప్పు ధాన్యాల దిగుమతికి 60 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందన్నారు. కావున రైతాంగం పప్పు ధాన్యాల సాగుపై దృష్టి కేంద్రీకరిస్తే దిగుమతులు తగ్గించుకోవచ్చు అన్నారు. కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు, అధికారులు రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించి వాటిని వినియోగించుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఈ పథకం అమలుకు ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు కేటాయించిందని ఈ పథకాన్ని వినియోగించుకొని అదనంగా ఆదాయాన్ని పెంచుకోవాలని ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మార్టేరు వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు సిహెచ్ శ్రీనివాస్, డాక్టర్ భువనేశ్వరి, డాక్టర్ ఆనంద్ కుమార్, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జెడ్.వెంకటేశ్వర రావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎన్.మల్లికార్జునరావు, జిల్లాలోని మండల వ్యవసాయ శాఖ అధికారులు, ఎన్ ఆర్ పి అగ్రహారం సర్పంచ్ కనకదుర్గ, విద్యార్థులు, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐఓడి అవార్డుకు నారా భువనేశ్వరి ఎంపిక

### ప్రజాసేవరంగంలో అంతర్జాతీయ గుర్తింపు

### నవంబరు 4న లండన్‌లో అవార్డు ప్రదానం

విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి: ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ప్రజాసేవ రంగంలో తన కృషికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. లండన్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (ఐఓడి) సంస్థ ఆమెను డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డు 2025 కు ఎంపిక చేసింది. ఈ అవార్డు ప్రతిష్టాత్మకమైన గ్లోబల్ రికగ్నిషన్‌గా పరిగణిస్తారు.నవంబర్ 4వ తేదీన లండన్‌లో జరిగే గ్లోబల్ కన్వెన్షన్ 2025 కార్యక్రమంలో నారా భువనేశ్వరి ఈ అవార్డును స్వీకరించనున్నారు. ప్రజా సేవ, సామాజిక ప్రభావం, నాయకత్వం వంటి అంశాల్లో విశేష కృషి చేసిన వ్యక్తులకు ప్రతి సంవత్సరం ఇది అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యాపార, సామాజిక, పరిపాలనా రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొంటారు. భువనేశ్వరి ఈ అవార్డుతో దేశానికి, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. నారా భువనేశ్వరికి అవార్డు లభించడంతో ఎన్టీఆర్ ట్రస్ట్ ఉద్యోగులు, స్వచ్ఛంద సేవకులు, అభిమానులు సంతోషం వ్యక్తం చేశారు. ఆమెను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. "ట్రస్ట్ చేసిన సేవలు మాకు స్ఫూర్తి. ఆమె కృషికి ప్రపంచ గుర్తింపు రావడం మాకు గర్వకారణం" అని వారు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.. ఈ అవార్డు ద్వారా నారా భువనేశ్వరి పేరు కేవలం ఒక సంస్థ నాయకురాలి పేరుగా కాకుండా, ప్రజాసేవకు అంకితమైన మహిళా నాయకురాలిగా ప్రపంచ వేదికపై ప్రతిధ్వనించింది. ఆంధ్రప్రదేశ్ లోని సేవా విలువలు, మహిళా సాధికారతకు ఇది ఒక ప్రతీకగా నిలుస్తుంది. నారాభువనేశ్వరికి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ అందించిన ఈ అవార్డు, ఆమె నిరంతర కృషి, సామాజిక సేవా దృక్పథానికి అంతర్జాతీయ గుర్తింపు. ఇది కేవలం వ్యక్తిగతమైనది కాదు, అది భారత మహిళా నాయకత్వానికి, సేవా భావానికి, సమాజ బాధ్యతకు చిహ్నం.

**అబ్దుల్ కలాం, రాజశ్రీ బిర్లా సరసన భువనేశ్వరి:** ఇంతకు ముందు ఈ ప్రతిష్టాత్మక అవార్డును భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం, హిందూజా గ్రూప్ కో-ఛైర్మన్ గోపీచంద్ హిందూజా, ఆదిత్య బిర్లా గ్రూప్ కమ్యూనిటీ ఇనిషియేటివ్స్ ఛైర్‌పర్సన్ రాజశ్రీ బిర్లా వంటి ప్రపంచ ప్రఖ్యాత వ్యక్తులు అందుకున్నారు. ఆ జాబితాలో ఇప్పుడు నారా భువనేశ్వరి పేరు చేరడం రాష్ట్రానికి గౌరవం, దేశానికి గర్వకారణంగా పలు అభివర్ణిస్తున్నారు. నారా భువనేశ్వరి నేతృత్వం వహిస్తున్న ఎన్టీఆర్ ట్రస్ట్ విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత, విపత్తు సహాయం వంటి రంగాల్లో ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న రక్తదాన శిబిరాలు, ఎన్టీఆర్ విద్యార్థి సహాయ పథకాలు, విపత్తు నిర్వహణ సేవలు, మహిళా ఆర్థిక స్వావలంబన కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మన్ననలు పొందాయి. భువనేశ్వరి ఈ కార్యక్రమాల ద్వారా సమాజానికి చేరువైన ప్రజాసేవా నాయకురాలిగా పేరు తెచ్చుకున్నారు.



కల్తీ మద్యం కేసులో ఎ-1 నిందితుడు జనార్దన్‌రావును రిమాండ్‌కు తరలిస్తున్న దృశ్యం

## కల్తీ మద్యం కేసులో బిగుస్తున్న ఉచ్చు

>> విక్రయించినట్లు అధికారులు అంచనాకు వచ్చారు.జయచంద్రారెడ్డి ఇంట్లో పనిచేస్తున్న అన్బురాసు(బాబు) బ్యాంకు ఖాతా నుంచి లావాదేవీలు జరిగాయని గుర్తించారు. ఏ-2గా ఉన్న కట్టా రాజు వాంగ్మూలం ఆధారంగా బాబుపై పోలీసులు నిఘా ఉంచారు. నిందితులు బాబు,అష్రఫ్‌లను ఎక్సైజ్ సిబ్బంది అదుపులోకి తీసుకొని విచారిస్తే మరికొందరు పాత్రధారుల పేర్లు వెల్లడయ్యే అవకాశముంది.ఈ కేసు నిందితుల్లో ఒకరైన చైతన్యబాబు పీటీఎం లోని ఆంధ్రా వైన్స్ దుకాణం మేనేజర్‌గా పనిచేశారు. ఆంధ్రా వైన్స్‌ను కట్టా సురేంద్రనాయుడి నుంచి స్వాధీనం చేసుకున్న గిరిధర్‌రెడ్డి చైతన్య బాబును మేనేజరుగా నియమించుకొని వ్యవహారాలు నడిపారు.బెంగుళూరుకు చెందిన బాలాజీ, హైదరాబాద్ వాసి నకిరేకంటి రవిల పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చిన ఆబ్కారీ పోలీసులు వారి ఆచూకీ కోసం గాలిస్తున్నారు. నిందితుల జాబితాలో కొత్తగా పేర్లు చేర్చుతూ పోలీసులు తంబళ్లపల్లె కోర్టులో మెమో దాఖలు చేసినట్లు కీలక సమాచారం.

## 16న ప్రధాని రాక

>> 10.20 గంటలకు కర్నూల్ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్నారు.ఉదయం 11.10 గంటలకు రోడ్డు మార్గం ద్వారా శ్రీశైలం భ్రమరాంబ గెస్ట్ హౌస్‌కు మోదీ చేరుకుంటారు. ఉదయం 11.45కి భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకుంటారు. మధ్యాహ్నం 1.40 గంటలకు సుండిపెంట హెలిప్యాడ్ నుంచి నన్నూరు హెలిప్యాడ్‌కు ప్రధాని మోదీ చేరుకుంటారు. మధ్యాహ్నం 2.30కు రాగమయూరి గ్రీన్ హిల్స్ వెంచర్‌కు ప్రధాని మోదీ శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 4 గంటల వరకు బహిరంగ సభలో పాల్గొంటారు. సాయంత్రం 4.15 కు రోడ్డుమార్గంలో నన్నూరు హెలిప్యాడ్‌కు చేరుకొని సాయంత్రం 4.40కు కర్నూలు ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి ఢిల్లీకి వెళ్తారు.

## మరిన్ని గ్లోబల్ సిటీలకు విమాన సర్వీసులు

>> అవసరాలను పరిగణనలోకి తీసుకుని ఈ విమాన సర్వీసును అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇది కేవలం విజయవాడకే కాకుండా, తూర్పు ఆంధ్ర ప్రజలకు కూడా వరంగా మారనుంది. సింగపూర్ వంటి అంతర్జాతీయ నగరానికి ప్రత్యక్ష కనెక్షన్ లభించడంతో విజయవాడ -గుంటూరు ప్రాంతాల విద్యార్థులకు, పరిశ్రమలకు, పారిశ్రామికవేత్తలకు, పర్యాటకులకు నూతన అవకాశాలు ఏర్పడతాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.సన్ రైజ్ స్టేట్ ఆంధ్రప్రదేశ్ లో అంతర్జాతీయ నగరం అమరావతి రూపుదిద్దుకుంటున్న నేపథ్యంలో ఈ ఇంటర్నేషనల్ కనెక్టివిటీ మరింత లాభిస్తుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నూతనవిమాన సర్వీస్ అందుబాటులోకి తెచ్చినందుకు స్థానికులు కేంద్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా రామ్మోహన్ నాయుడుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. విజయవాడ నుండి మల్టీపుల్ టైమింగ్స్‌తో ప్రయోజనం పొందేలా ఇండిగో సంస్థ ప్రత్యేక చర్యలు తీసుకుంది. ప్రజా విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకుని ఫ్లైట్ టైమింగ్స్‌ను రూపొందించడంపై అభినందనలు వ్యక్తమవుతున్నాయి.అంతర్జాతీయస్థాయిలో విజయవాడ అభివృద్ధి ప్రస్తావించేందుకు ఈ విమాన సర్వీసు దోహదపడుతుందని, రాబోయే రోజుల్లో మరిన్ని అంతర్జాతీయ రూట్లు తెరవాలని స్థానికులు కోరుతున్నారు.



అమితాబ్ బచ్చన్ 83వ పుట్టిన రోజు సందర్భంగా కోల్‌కతాలోని ఆయన విగ్రహం వద్ద వేడుక జరుపుతున్న అభిమానులు

## బిజినెస్‌మాన్ హత్యకేసులో హిందూ మహాసభ ప్రతినిధి అరెస్టు

లక్నో, అక్టోబరు 11: టూవీలర్ షాపు యజమాని హత్యకేసులో అఖిల్‌భారత్ హిందూ మహాసభ కార్యదర్శప్రతినిధి పూజా షకున్ పాండేను అలీఘర్‌పోలీసులు అరెస్టుచేశారు.అలీఘర్‌లోని రోరావార్ ప్రాంతంలో 25 ఏళ్ల అభిషేక్ గుప్తా అనే టూవీలర్ షోరూమ్ ఓనర్‌ను పూజాషకున్ ఆమె భర్త ఇద్దరు కిరాయి వ్యక్తులతో హత్యచేయించారని అభియోగాలున్నాయి. అశోక్ పాండే ఇద్దరు షార్ప్‌షూటర్లను ఏర్పాటుచేశాడు. మహ్మద్ ఫాజల్, ఆసిఫ్ అనే ఇద్దరు షూటర్లు కిరాయికి తీసుకొని అభిషేక్ గుప్తాను హత్యచేయించారని పోలీసులు రోరావార్ పోలీస్‌స్టేషన్ లో కేసునమోదుచేశారు. గతనెల 26వ తేదీ గుప్తా రోరావార్‌నుంచి హత్రాస్ వెళ్లేందుకు బస్సు ఎక్కుతుండగా ఈ షార్ప్‌షూటర్లు తుపాకులతో కాల్పులుజరిపి హత్యచేశారని పోలీసులు అభియోగాలుమోపారు. పోలీసులు పూజా, అశోక్ ఇదనరిద్దరిపైనా కేసునమోదుచేసారు. ఎస్ఎస్‌పి నీరజ్‌కుమార్ జదౌన్ కథనం ప్రకారం పూజాను రాజస్థాన్‌లోని భరత్‌పూర్‌నుంచి శుక్రవారం రాత్రి అరెస్టుచేసామన్నారు. అభిషేక్ కుటుంబం ఆమెపై లైంగిక వేధింపుల ఆరోపణలుచేస్తున్నట్లు తెలిపారు. అభిషేక్ ఉద్యోగాన్ని వదులుకోవడంతో ఆమె కక్ష పెంచుకుని తమ బిడ్డను హతమార్చిందని ఫిర్యాదులో పేర్కొన్నట్లు వివరించారు. అయితే పోలీసుల దర్యాప్తులో వీరిద్దరిమధ్య ఒక బిజినెస్ డీల్ చెడిందని అందువల్లనే కక్షలు పెరిగి హత్యకు దారితీసిందని అనుమానిస్తున్నారు. అశోక్‌పాండే ఇద్దరు షూటర్లు ఇప్పటికే జైలులో ఉన్నట్లు తెలిపారు. షార్ప్‌షూటర్లలో ఆసిఫ్‌పై 24 వేల రివార్డుకూడా ఉంది. పూజాషాకున్ పాండేను అన్నపూర్ణ మాగా కూడా పిలుస్తారు. మహాసభ దళిత్వార్ టైటిల్ కలిగి ఉన్న ఆమె హత్యజరిగిన రోజు గుర్తింపులేని అజ్ఞాత ప్రదేశంలో ఉన్నారు. ఆమెపైనా 50 వేల రివార్డు ఉన్నట్లు ఎస్ఎస్‌పి తెలిపారు. మహాత్మాగాంధీని హత్య చేసిన నాథూరామ్ గాడ్సేను ప్రశంసించడం ద్వారా పూజాషాకున్ వెలుగులోకి వచ్చింది. పూజా ఆమె భర్తకు ఈ షార్ప్‌షూటర్లు ఏదినిమిదేళ్లుగా వెల్లింగ్‌పనులుచేయడంతో తెలిసారు.

## వారం - వర్జ్యం

12-10-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, ఆశ్వయుజ మాసం, దక్షిణాయనం, శరదృతువు, కృష్ణపక్షం
షష్ఠి మ.2.22
మృగశిర మ.1.40
వర్జ్యం : రా.9.40-11.11
దు.సా.4.11-4.58
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

మేషం : కుటుంబ సభ్యులతో కలిసి విహార యాత్రలు చేస్తారు. బంధువుల కలయిక.

వృషభం: నూతన కాంట్రాక్టులకు సంబంధించిన, ఒప్పందాలు చేసుకుంటారు.

మిథునం: నూతన పెట్టుబడులకు అనుకూలకాలం. వాహనాలు కొనుగోలు చేస్తారు.

కర్కాటకం : ఉద్యోగులకు పదోన్నతులు, ఉద్యోగుల్లో అవకాశాలు లాభిస్తాయి.

సింహం:కొన్ని వ్యవహారాలలో ఊహించని విజయం సాధిస్తారు.

కన్య : నూతన కార్యక్రమాలు కొంతకాలం వాయిదా వేయడం మంచిది.

తుల : సోదరులతో విభేదిన వివాదాలు తీరతాయి. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

వృశ్చికం: సన్నిహితుల నుండి సహాయసహకారాలు అందుతాయి.

ధనుస్సు: పదవుల్లో, హోదాలు లభించడానికి సమయం పడుతుంది.

మకరం:మానవ సేవే మాధవసేవని నమ్ముతారు. విహారయాత్రలు ఫలిస్తాయి.

కుంభం:పెద్దలు శ్రేయోభిలాషులు ఇచ్చిన సలహాలు పాటించడానికి కాలం కలిసి రాదు.

మీనం : విదేశాలలోని మీ సన్నిహితుల క్షేమ సమాచారం ప్రశాంతతకు కారణం అవుతుంది.

-శ్రీమతి ముంజలు శివాత్మిక, కోఠి, హైదరాబాద్

# ఇంటర్ పరీక్షల ఫీజు గడువు పెంపు

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల ఫీజు గడువును ఇంటర్మీడియట్ బోర్డు పొడిగించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ఇంటర్మీడియట్ బోర్డు ఇన్‌ఛార్జి కార్యదర్శి భరత్ గుప్తా విడుదల చేశారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా చెల్లించే గడువు అక్టోబరు 10తో ముగియగా, దీనిని ఈ నెల 22 వరకు పొడిగించారు. ఈ నెల 22 వరకు రూ.1000 అపరాధ రుసుంతో చెల్లించే గడువును ఈ నెల 30 వరకు పొడిగించారు. మరోసారి ఫీజు చెల్లించే గడువు పొడిగించే అవకాశం ఉండదని వెల్లడించారు.

## వైద్య కళాశాలలపై జగన్ చెప్పేవన్నీ అబద్ధాలే

**బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి యామినీ శర్మ**

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం అభివృద్ధి చెందినా ప్రజలు సుఖంగా ఉన్నా జగన్ తట్టుకోలేరని, అందుకే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మరునాటి నుంచే విషప్రచారం చేస్తున్నారని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి : సాదినేని యామినీశర్మ విమర్శించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైద్య కళాశాలల నిర్మాణం విషయంలో జగన్,వైకాపా నాయకులు చెప్పేవన్నీ అబద్ధాలని... అధికారంలో ఉన్నపుడు ఏమీ చేయలేక... ఇప్పుడు దొంగ ఏడుపులు ఎందుకని ప్రశ్నించారు. 'మొండి గోడలు..ఖాళీ స్థలాలు చూడ్డానికా నర్సీపట్నం వెళ్ళారు?రాష్ట్రంలో 17 వైద్య కళాశాలల కోసం కేంద్రం ఇచ్చిన రూ.1950 కోట్లను ఎందుకు ఖర్చు చేయలేక పోయారు. వైకాపా ప్రభుత్వం రూ.8,480 కోట్లు కేటాయించిందని చెబుతున్న జగన్..కళాశాలల భవనాలు ఎందుకు కట్టలేదు? కొన్నింటికి కనీసం భూ సేకరణ కూడా ఎందుకు చేపట్ట లేదు' అని ఆమె ప్రశ్నించారు. జగన్ పాలనలో కల్తీ మద్యంతో వేల మంది ప్రాణాలు కోల్పోయారని, రూ.వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. ప్రభుత్వాధినేతగా 24 ఏళ్ళు పూర్తి చేసుకున్న ప్రధాని నరేంద్ర మోడీకి యామినీశర్మ శుభాకాంక్షలు తెలిపారు. మోడీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందన్నారు.

## ఛాత్ పండుగ సందర్భంగా గుంతకల్లు మీదుగా బీహార్ కు ప్రత్యేక రైళ్లు..

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 11, ప్రభాత వార్త:** బీహార్ రాష్ట్ర ప్రజలు భక్తి శ్రద్ధలతో ఈనెల 25 28 మధ్య నాలుగు రోజులపాటు ఆడంబరంగా జరుపుకునే ఛత్ పూజా పండుగను పురస్కరించుకుని దక్షి ణ మధ్య రైల్వే గుంతకల్లు, సికింద్రాబాద్ డివిజన్ ల మీదుగా దానాపూర్‌బెంగళూరు మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. దానాపూర్ నుంచి బెంగళూరుకు వెళ్ళే నెంబర్ 03251 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు ఈనెల 12,13 తేదీల్లో ఆది, సోమవారాల్లో దానాపూర్ నుంచి బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణం లో బెంగళూరు నుంచి దానాపూర్ వెళ్ళే నెంబర్ 03252 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ ఈనెల 14,15 మంగళ, బుధవారాల్లో బెంగళూరు నుంచి బయలుదేరుతుంది. అలాగే ఈనెల 14 మంగళవారం దానాపూర్ నుంచి బెంగళూరుకు నెంబర్ 03259 ప్రత్యేక ఎక్స్ ప్రెస్, ఈనెల 16న గురువారం బెంగళూరు నుంచి దానాపూర్ కు నెంబర్ 03260 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైళ్ల బయలు దేరుతాయని రైల్వే




'ఆమె సూర్యుడిని కబళించింది' పుస్తకాన్ని ప్రదర్శిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

# పుస్తక పఠనంతో మానసిక దృఢత్వం

- మహిళల శక్తిని చాటి చెప్పిన పుస్తకం నన్ను కదిలించింది
- నేను లెఫ్టిస్టు కాదు.. రైటిస్టు కాదు
- 'ఆమె సూర్యుడిని కబళించింది' పుస్తకాన్ని ఆవిష్కరించిన డి సిఎం పవన్

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** స్త్రీ శక్తి అసమాన్యమైనదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు.ఆమె అనుకుంటే సూర్యుడిని సైతం మింగేయగలిగేంత అమోఘమైన శక్తి అని అన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయం, ధర్మం మహిళలకు ఇచ్చే స్థానఅత్యున్నతమైనది. నాకు పుస్తకాలు చదవడం చిన్నప్పటి నుంచి అలవాటు అన్నారు. మొదటిగా నాకు మా అమ్మ బుచ్చిబాబు రాసిన "చివరకు మిగిలేది" అనే పుస్తకం ఇచ్చారు. ఆమె సూర్యుడిని కబళించింది అనే పుస్తకం రాసిన లక్ష్మీ మ్ ముర్డేశ్వర్ పురి అత్యున్నత పదవులు నిర్వహించి, మరో వైపు పుస్తక రచన చేయడం గొప్ప విషయం అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రశంసించారు. లక్ష్మీ మ్ ముర్డేశ్వర్ పురి లాంటి ఎందరో ఉన్నతమైన నారీమణుల ఆలోచన మహిళా సాధికారతకు అద్దం పడుతుందన్నారు. శనివారం విజయవాడలోని తుమ్మలపల్లివారి కళాక్షేత్రంలో జరిగిన ఆమె సూర్యుడిని కబళించింద్ది పుస్తక ఆవిష్కరణలో పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. లక్ష్మీ మ్ ముర్డేశ్వర్ పురి రచించిన నవల తెలు గులో సీని యర్ జర్నలిస్ట్ ఎ. కృష్ణా రావు అను వదించారు.ఈ పుస్తకా విష్కరణ అనం తరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "పుస్తక పఠనం మానసిక బలాన్ని పెంచుతుంది. విశాలమైన, విస్తృతమైన ఆలో చనలను పెంపొందిస్తుంది. మానసిక పరిపక్వత మనలో పెరగడానికి సామాజిక అంశాలపై మనదైన అవగాహన పెంచుకోవడానికి పుస్తకాలు చదవడం తప్పనిసరి. నేను తరచూ విభిన్నమైన పుస్తకాలను చదువుతాను. ఒక్కో పుస్తకంలో ఒక్కో రకమైన అంశం జీవితం దాగి ఉంటాయి. లక్ష్మీ మ్పురి రాసిన పుస్తకం లో స్త్రీని అత్యంత శక్తిమంతమైన మనిషిగా చూపడం ఆమె ఉన్నతికి నిదర్శనం. నన్ను చాలా మంది లెఫ్ట్ భావాలు వదిలేసిన వ్యక్తిగా ప్రస్తావిస్తారు. నేనెప్పుడూ లెఫ్టిస్టు కాదు... రైటిస్టు కాదు.. నేను ఎప్పుడూ ఒకేలా ఉన్నాను. ఆలోచిస్తాను. ప్రతి పుస్తకం విలువైనదే. దేశభక్తి మనకు పుట్టుకతోనే రావాలని కోరుకుంటాను. ఆధునిక భారత మహిళా శక్తికి ప్రతిరూపం ఈ పుస్తకం లక్ష్మీ మ్పురి ఆమె సూర్యుడిని కబళించింది పుస్తకం భారతీయ మహిళల శక్తిని చాటి చెబుతుంది. అందరిలో ఉత్సుకతను రేపేలా పుస్తకానికి పేరు పెట్టడం విశేషం. ఈ కార్యక్రమంలో వైద్య మంత్రి సత్యకుమార్ యాదవ్ పుస్తక రచయిత్రి లక్ష్మీ మ్ ముర్డేశ్వర్‌పురి, మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలశౌరి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పుస్తక అనువాద కర్త శ్రీ ఎ. కృష్ణారావు గారు,

# తిరుమల సమాచారం

## 20న దీపావళి ఆస్థానం ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,అక్టోబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో దీపావళి ఆస్థానం ఈనెల 20వతేదీ సోమవారం నిర్వహిస్తున్నారు. దీపావళిపండుగ సందర్భంగా ఈ వైదిక కార్యక్రమం చేపడతారు. దీపావళిరోజు 20వతేదీ సోమవారం ఉదయం బంగారువాకిలిలో ఘంటామండపంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఆస్థానంలో భాగంగా మలయప్పస్వామి శ్రీదేవిభూదేవులతో కలసి ఘంటా మండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాల వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపుచేస్తారు. సేనాధిపతి విశ్వక్సేనులు స్వామివారి ఎడమపక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపుచేస్తారు. ఆ తరూవాత స్వామికి ప్రత్యేక పూజ,హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. దీంతో దీపావళి ఆస్థానం పూర్తవుతుంది. సాయంత్రం ఉత్సవర్లు సహస్రదీపాలంకారసేవలోపాల్గొని ఆలయ మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. కాగా సోమవారం దీపావళి ఆస్థానం సందర్భంగా ఆలయంలో జరిగే కల్యాణోత్సవం,ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలు రద్దయ్యాయి. సుప్రభాతం, అర్చన,తోమాల సేవలు ఏకాంతంగా జరుగుతాయి.

## తిరుమలేశుని దర్శన వివరాలు ఇక వాట్సాప్‌లోనే

**తిరుమల,అక్టోబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి భక్తులు ఇకపై నాలుగురకాల సేవలను,దర్శనాల వివరాలను సులభంగా తెలుసుకునేందుకు ప్రభుత్వం వాట్సాప్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. తిరుమలలో సర్వదర్శనం రద్దీ, ఉచిత టైమ్ స్లాట్ టోకెన్ల జారీ ,ఎన్ని టోకెన్లు ఉన్నాయి, దర్శనానికి ఎంత సమయం పడుతోంది అనే సమాచారంతో బాటు ఆఫ్‌లైన్‌లో శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు వివరాలు ,గదుల డిపాజిట్ రీఫండ్ వివరాలు సులభంగా తెలుసుకునే వాట్సాప్ సేవలు అందుకోవచ్చు. ఇందుకోసం 9552300009 వాట్సాప్ నంబర్‌ను చరవాణిలో సేవ్‌చేసుకుని అవసరమైన సేవల వివరాలు పొందేలా టిటిడి సదుపాయం కల్పించింది. అందుబాటులో ఉన్న ఆప్షన్ల నుండి ఆలయ బుకింగ్ సేవలు ఎంచుకుంటే సమాచారం తెలుసుకోవచ్చు.

దర్శన టిక్కెట్లు, సేవా రిజర్వేషన్లు, వసతి, ఇతరసేవలు బుక్ చేసుకునేందుకు చాట్‌బాట్ సూచనలు తెలియజేస్తుంది. వాట్సాప్‌లో బుకింగ్ వివరాలు తెలుస్తాయి. భక్తులకు సులభంగా సేవ లందించేలా టిటిడి అధికారులు సాంకేతికతను వినియోగించు కుంటున్నారు.

# దళితులను అడ్డుపెట్టుకుని రాజకీయాలా?

- అంబేద్కర్ విగ్రహంతో రాజకీయమా! - విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు : హోంమంత్రి అనిత



సమావేశంలో మాట్లాడుతున్న హోంమంత్రి అనిత

**వెదురుకుప్పం, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** దళితులను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేసి కుల, మత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సహించదని, ఎంతటి వారైన కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలం దేవళంపేట గ్రామంలో శనివారం ఆమె పర్యటించారు. ఇటీవల దేవళంపేట కూడలిలోగల ప్రపంచ మేథవి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహంను నిప్పు పెట్టడంపై సంఘీభావం తెలిపడంకు ఆమె హాజరైనారు. ముందుగా నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహంకు గజమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆమె పాల్గొని మాట్లాడుతూ కేవలం రాజకీయ ప్రయోజనం పొందవం కొరకు వైసీపీ నాయకులు అంబేద్కర్ విగ్రహంకు నిప్పు పెట్టి తెలుగు దేశం నాయకుల పై నెట్టే ప్రయత్నం చేశారని స్పష్టమవుతున్నదని చెప్పారు. కుల, మత విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయ చలికాచుకోవడంకు ప్రయత్నాలు చేస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి సహించరని, అలాంటి వారిపై వెంటనే కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. రాజ్యాంగంలో అంబేద్కర్‌గారు కల్పించిన హక్కుతో రాజకీయంగా ఎదిగి డిప్యూటీ సీఎం స్థాయి పదవి చేపట్టిన వ్యక్తి అనుచరులతో ఆయన విగ్రహంకు నిప్పు పెట్టించి రాజకీయాలు చేయాలని చూడటం సిగ్గు చేటని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే అసలు దోషలు ఎవరు అని తెలుసుకునే ప్రయత్నం చేయాలని లేకుంటే ఇంటికి పరిమితం కావలని సూచించారు. దోషులను వెనకేసుకుని రాజకీయ లబ్ధి కొరకు నిరసనలకు దిగడం విచిత్రమని స్వామి తల్లిదండ్రులు కూడా ఆయనను క్షమించరన్నారు. సంఘటనకు సంఘీభావం తెలపడం కొరకు తాను మీ ఆడపడుచుగా మీ వద్దకు వచ్చానని... ప్రజలు వైకాపా విధానాలు గుర్తించి కూటమి ప్రభుత్వం చేపట్టుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి అండగా నిలబడి సహకరించాలని కోరారు. సోషియల్ మీడియాను సక్రమైన దారిలో పెట్టడంకు చంద్రబాబు నాయుడు ఒక కమిటీ వేసి చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. చిత్తూరులో జరిగిన గ్యాంగ్ రేప్ కేసులో నింధితులను బహిరంగంగా తీసుకు వెళ్ళడం జరిగిందన్నారు. అంబేద్కర్ విగ్రహంకు నిప్పు పెట్టిన స్థానిక సర్పంచ్, వైకాపా అనుచరుడు గోవిందయ్యను అరెస్టు చేశారన్నారు.

## రాష్ట్రంలో వైద్య రంగాన్ని, ఆరోగ్యశ్రీ పథకాన్ని దెబ్బతీస్తున్నారు : వైఎస్సార్సీ నేత విడదల రజనీ



**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వైద్య రంగాన్ని, ఆరోగ్యశ్రీ పథకాన్ని దెబ్బతీస్తున్నారని వైద్య ఆరోగ్య శాఖ మాజీ మంత్రి విడదల రజనీ అన్నారు. రజనీ మీడియాతో మాట్లాడుతూ జగన్ నేతృత్వంలోని తమ ప్రభుత్వంన వైద్య, ఆరోగ్యరంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకుని వచ్చిందన్నారు. ఫలితంగా ఆధునాత ఆరోగ్యసేవలు ప్రజలకు అందేవన్నారు.ఆరోగ్యశ్రీ పరిధిలో రూ.25లక్షల వరకు వైద్య సేవలకు వీలు కల్పించామన్నారు. చంద్రబాబు ప్రభుత్వం వైద్యసేవలు నిర్వీర్యం చేసిందన్నారు. ఆస్పత్రులను పట్టించుకో పోగా వాటిని ప్రైవేటీకరిస్తున్నారన్నారు. ఆరోగ్యశ్రీ నెట్‌వర్కు ఆస్పత్రులకు ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వడం లేదని తెలిపారు. దీంతో తాము చికిత్సలు చేయలేమంటూ ప్రభుత్వానికిలేఖ రాశారని తెలిపారు. గతంలోనూ ఇలాగే చెబితే డబ్బులు ఇస్తామంటూనే ఇవ్వలేదని విమర్శించారు. దీంతో తాము వైద్యం చేయలేమంటూ చేతులెత్తేశారని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడి కక్కడ విషజ్వరాలు పెరుగుతున్నాయని, తీవ్రమైన వ్యాధులు ప్రబలుతున్నాయని, ప్రజల ప్రాణహానీ జరుగుతోందని అన్నారు. అయినా ప్రభుత్వంలో చలనం లేదని పేర్కొన్నారు.

## బాణాసంచా తయారీ, నిల్వల ప్రక్రియలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరి

**అగ్నిమాపక సేవల శాఖ డైరెక్టర్ జనరల్ పివి రమణ**

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్త ప్రతినిధి:** బాణసంచా తయారీ, నిర్వహణ, నిల్వ ప్రక్రియలలో భద్రతా ప్రమాణాలను పాటించి అగ్ని ప్రమాదాలు, పేలుళ్లను నివారించేందుకు నిర్దేశించిన ప్రామాణిక నిర్వహణ విధానాలను ఖచ్చితంగా పాటించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన,అగ్నిమాపక సేవల శాఖ డైరెక్టర్ జనరల్ పీవీ రమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పేలుడు పదార్థాల నియమాలు, 2008కి అనుగుణంగా, లైసెన్స్ పొందిన తయారీదారులు విధిగా భద్రతా చర్యలను పాటించాలని వీటిలో ముఖ్యంగా తయారీ భవనాలు బేస్మెంట్లు లేకుండా ఒకే అంతస్తు నిర్మాణాలుగా ఉండాలన్నారు. బాణసంచా తయారీ షెడ్లు ఒకదానికొకటి మరియు జనావాస ప్రాంతాల నుండి కనీసం 45 మీటర్ల సురక్షి త దూరంలో ఉండాలన్నారు. కర్మాగారాల్లో దూళి, దుమ్ము లేకుండా తగిన జాగ్రత్తలతో గృహ నిర్వాహక పద్ధతులను పాటించాలన్నారు. ఫ్యాక్టరీ లోపల ఎటువంటి ఫైర్ సంబంధిత మంటలు, ధూమపానం, అగ్గిపెట్టెలు, లైటర్లు, మొబైల్ ఫోన్లు ఖచ్చితంగా నిషేధించబడ్డాయన్నారు. తయారీ కార్యకలాపాలు ఉదయం 7:30 నుండి సాయంత్రం 5:30 వరకు మాత్రమే కార్యకలాపాలు నిర్వహించుకోవాలన్నారు. రసాయన మిక్సింగ్ వంటి ప్రమాదకర ప్రక్రియలను మానవ తప్పిదాలను తగ్గించడానికి ఆటోమేటిగా చేయాలన్నారు. పేలుడు పదార్థాలను నిర్వహించడానికి స్పార్కింగ్ కాని సాధనాలను మాత్రమే ఉపయోగించాలన్నారు. ప్రతి కార్మికుడు వ్యక్తిగత రక్షణ పరికరాలు ధరించాలన్నారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారిని, మద్యం సేవించిన వారిని ఫ్యాక్టరీలోకి అనుమతించకూడదన్నారు. ఉద్యోగులకు భద్రతా విధానాలు, అత్యవసర ప్రతిస్పందనలపై సమగ్ర శిక్షణ ఇవ్వాలన్నారు. కార్మికులకు జీవిత బీమా మరియు వైద్య బీమా పాలసిని చేయాలన్నారు. ఫ్యాక్టరీలలో ఆటోమేటిక్ అగ్ని గుర్తింపు వ్యవస్థలు,తగిన అగ్నిమాపక యంత్రాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు.

## రాజధాని రైతులకు వార్షిక కౌలు రూ.6.64 కోట్లు ఖాతాల్లో జమ

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి నిర్మాణానికి భూమిలిచ్చిన రైతులు,భూ యజమానులకు చెల్లించాల్సిన వార్షిక కౌలును ప్రభుత్వం జమ చేసింది. రైతుల బ్యాంకు ఖాతాల లింకేజీ ప్రక్రియలో తలెత్తిన సాంకేతిక కారణాలు,కొందరు రైతులు ప్లాట్లను విక్రయించడం,మరణించిన రైతుల వారసుల ఖాతాల వివరాలు సకాలంలో అధికారులకు అందలేదు. దీంతో పలువురు రైతుల ఖాతాల్లో 9వ,10వ,11వ ఏడాదికి సంబంధించి వార్షిక కౌలు సొమ్ము జమ కాలేదు. ఈ తరహా సమస్యలను పరిష్కరించిన ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికారిక సంస్థ (ఏపీ సీఆర్డీఏ) 495 మందికి అందాల్సిన పెండింగ్ వార్షిక కౌలు రూ.66,480,402 సంబంధిత రైతులు,భూ యజమానుల ఖాతాలలో చేసింది.

# అనూహ్యంగా పెరిగిన పెరటాసి రద్దీ


- కాలినడకన భారీగా గోవిందమాల భక్తులు కొండకు - సర్వదర్శనానికి 24 గంటలు



**తిరుమల,అక్టోబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల దివ్యక్షేత్రం భక్తులతో జనసంద్రంగా మారింది. వారాంతం సెలవులు,రెండవ శనివారం, ఆదివారం రావడంతోబాటు పవిత్రమైన పెరటాసిమాసం నాల్గవశనివారంతో తిరుమలలో లక్షలాదిమంది భక్తులు ఉన్నారు. ఏకంగా వీరంతా ఆ దేవదేవుని దర్శనానికి సర్వదర్శనం క్యూలైన్లలో శిలాతోరణం వద్దనుండి నిరీక్షిస్తున్నారు. సాధారణంగా దసరా సెలవులు తరువాత భక్తుల రద్దీ మోస్తరుగా ఉంటుంది. అయితే పెరటాసి మాసం కూడా కావడంతో గత పదిరోజులుగా భక్తుల రద్దీ తిరుమలలో అలాగే కొనసాగుతోంది. ముఖ్యంగా శనివారం మరింతమంది భక్తులు తమిళనాడు, కర్నాటక నుండి తరలి వచ్చారు.. కొండపై దర్శనానికి వెళ్ళలేని భక్తులు భక్తితో కాటేజీల వద్ద, ఆలయం ముందు పిండిదీపాలు పెట్టి మొక్కులు తీర్చుకుంటున్నారు. ఆలయానికి ఎదురుగా అఖి లాండం వద్ద కొబ్బరికాయకొట్టి ఏడు కొండలస్వామీ గోవిందా గోవింద నామస్మరణతో పునీతులవుతున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు తిరుమలకు కాలినడకన 25వేలమంది భక్తులు చేరుకున్నట్లు టిటిడి సమాచారం. దీంతోబాటు తిరుమలలో యాత్రికుల వసతి సముదాయం వెంకటాద్రి నిలయం అందుబాటులోకి రావడంతో నాలుగు వేలమంది సామాన్యభక్తులకు వసతి కల్పించేందుకు సులభమైంది. పెరటాసిమాసం నాల్గవశనివారం కావడంతో తిరుమలకొండపై భక్తుల రద్దీ భారీగా పెరిగింది. సామాన్యభక్తులు తిరుమలలో స్వామివారి దర్శనానికి 24గంటలుపాటు నిరీక్షించాల్సిన అవసరం కనిపిస్తోంది. భక్తులకు క్యూలైన్లలోనే దేవుడు కనిపిస్తున్నాడని గోవింద నామంతో ఉన్నారు. ఉదయం నుండి వైకుంఠం క్యూకాంప్లెక్స్-2లోకి ప్రవేశించే భక్తుల సంఖ్య అంతకంతకూ పెరిగింది. తమిళభక్తులకు అత్యంత పవిత్రమెన మాసం కావడంతో అనూహ్యంగా రద్దీ పెరిగింది. భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ శ్రీవారి సేవకులతో నిరంతరాయంగా అన్నప్రసాదాలు,తాగునీరు,కాఫీ, పాలు అందించేలా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి, సివిఎస్ఒ మురళీకృష్ణ,, విఎస్ఒలు ఎస్టీవిరామ్ కుమార్, సురేంద్ర, డిప్యూటీ ఇఒలు రాజేంద్ర, సెల్వం, పోమాన్నా రాయణ పర్య వేక్షిస్తున్నారు. సాయంత్రంవరకు 43వేలమంది భక్తులు మహాలఘులో గోవిందుని దర్శనం చేసుకున్నారు. ఈ రద్దీ వారంరోజులు కూడా ఇలాగే వుండవచ్చని టిటిడి అధికారులు భావిస్తున్నారు. దర్శనం సమయం వివరాలను, వసతిసౌకర్యంపై టిటిడి అధికారులు ఎప్పటికప్పుడు ప్రసార సాధనాల ద్వారా భక్తులకు తెలియజేస్తున్నారు.

# ప్రతి కుటుంబానికీ ఆదాయం.. మెరుగైన జీవనోపాధి లక్ష్యం

## ప్రతి ఇంటా చిన్న పరిశ్రమ స్థాపించేలా ప్రణాళిక - నెల్లూరులో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌ను విజయవాడ నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం చంద్రబాబు



నెల్లూరులో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌ను అమరావతి నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతీ కుటుంబానికి మెరుగైన ఆదాయం, జీవనోపాధి కల్పించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ విధానంలో భాగంగా ప్రతీ ఇంటా చిరు వ్యాపారమో చిరు పరిశ్రమనో స్థాపించేలా పని చేస్తున్నామని సీఎం వెల్లడించారు. శనివారం నెల్లూరులోని మైపాడు గేట్ వద్ద ఏర్పాటు చేసిన స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌ను సీఎం అమరావతి నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. రూ.7 కోట్ల వ్యయంతో అత్యాధునికంగా ఈ దుకాణాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 30 మాడ్యులర్ కంటైనర్లతో 120 దుకాణాలను ఏర్పాటు చేసి వీధి వ్యాపారులకు స్థిర వ్యాపారం చేసుకునే అవకాశం కల్పించింది. వీటిని వర్చువల్‌గా ప్రారంభించిన అనంతరం సీఎం చంద్రబాబు నేరుగా లబ్దిదారులైన దుకాణదారులతో మాట్లాడారు. అనంతరం సీఎం మాట్లాడుతూ..."నెల్లూరులో స్మార్ట్ స్ట్రీట్‌లో దుకాణాలు పొందిన 120 మంది ఇప్పుడు ఎంట్రప్రెన్యూర్‌లు అయ్యారు. 18 ఏళ్లకు పైగా వీధి వ్యాపారాలు చేసి ఇప్పుడు అత్యాధునిక దుకాణాలు పొంది వ్యాపారాలు చేస్తున్న మీ అందరికీ అభినందనలు తెలియ చేస్తున్నాను. మహిళలు, దివ్యాంగులు, వెనకబడిన వర్గాలకు ఈ దుకాణాలను అత్యంత పారదర్శకంగా కేటాయించాం. గతంలో అపరిశుభ్రమైన పరిస్థితుల్లో వ్యాపారాలు చేసుకునే స్థితి నుంచి ఇప్పుడు అత్యాధునిక దుకాణాల ద్వారా వ్యాపారం చేసుకునే సౌలభ్యం మీకు కలిగింది. కొనుగోలుదారులకు అన్ని వస్తువులూ ఒకే చోట లభించేలా ఈ స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ ప్రాంతం ఏర్పాటు అయ్యింది. ఎవరైనా ఒక వస్తువు కొనుగోలు చేయాలంటే ఎక్కడికీ వెళ్లకుండా ఒకే చోట ఉండేలా ఏర్పాటు చేయటం అభినందనీయం. రూఫ్ టాప్ సీటింగ్, వైఫై లాంటి ఏర్పాట్లు చేయటం సంతోషంగా ఉంది. ఈ వినూత్న ప్రయత్నం చేసిన మంత్రి నారాయణ, పురపాలక శాఖ, మెప్మా అధికారులను అభినందిస్తున్నాను. ఈ తరహా వినూత్న ఆలోచనలు, ప్రయత్నాలు మరిన్ని జరగాలి. అని ముఖ్యమంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వం పేదలు, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా కార్యక్రమాలను అమలు చేస్తోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ ద్వారా నెల్లూరుకు ముందుగానే దీపావళి వచ్చిందని.. ఈ వెలుగులు శాశ్వతం చేస్తామని సీఎం అన్నారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇదే తరహాలో ఆధునిక దుకాణాలను ఏర్పాటు చేస్తామని సీఎం స్పష్టం చేశారు. నెల్లూరు మైపాడు గేట్ వద్ద స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ ఏర్పాటు చేసి తొలిసారి ఓ మంచి ప్రయోగం చేశామని, ఇది చరిత్రలో నిలిచిపోతుందని ముఖ్యమంత్రి అన్నారు. 120 మంది చిన్నపారిశ్రామిక వేత్తలుగా మొదటి అడుగు వేశారని.. మీరు మరింతగా ముందుకెళ్లాలని ముఖ్యమంత్రి అభిలాషించారు. రాష్ట్రంలో డ్వాక్రా, మెప్మా సంఘాలకు చెందిన 1 లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేస్తామని అన్నారు. నెల్లూరు మైపాడు గేట్‌లో ఏర్పాటు చేసిన స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌లో దుకాణాలు దక్కించుకున్న మహిళలు అమితానందాన్ని వ్యక్తం చేశారు. మహిళా వ్యాపారులతో ముఖ్యమంత్రి అమరావతి నుంచి వర్చువల్‌గా మాట్లాడి అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఈ స్మార్ట్ దుకాణాలు వారి జీవితాల్లో ఎలాంటి మార్పులు తెస్తాయన్న అంశాలను వారి నుంచే అడిగి తెలుసుకున్నారు.

దుకాణాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని.. వినియోగదారులకు అత్యుత్తమ సేవలు అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. వీధి వ్యాపారాలకు సైతం కిరాయి చెల్లించుకోలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం తమకు ఈ దుకాణలు ఇచ్చి ఆదుకుని తమ జీవితాల్లో వెలుగులు నింపిందని లబ్దిదారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన సీఎం పేదలు, మధ్యతరగతి వారి జీవన ప్రమాణాలు పెంచేందుకే ప్రభుత్వం కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.

## ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో 'మన అమరావతి రంగుల చిత్ర కళా ప్రదర్శన'

**- పరిషత్ అధ్యక్షుడు డా.గజల్ శ్రీనివాస్ - చిత్ర కళా కృతులకు ఆహ్వానం**

**విజయవాడ,అక్టోబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మూడవ ప్రపంచ తెలుగు మహాసభలలో 2026 జనవరి 3, 4, 5 తేదీలలో గుంటూరులో శ్రీ సత్య సాయి స్పిరిచువల్ సిటీ ప్రాంగణం, జరుగుతున్నాయి.ఈ సందర్భంగా "మన అమరావతి" అనే పేరుతో ఒక అద్భుతమైన చిత్ర కళా ప్రదర్శన నిర్వహిస్తున్నారు.ఈ ప్రదర్శనలో తెలుగు సంస్కృతి, తెలుగు భాషా వైభవం, ఆంధ్ర ప్రదేశ్ కీర్తి, పర్యావరణం మరియు ప్రకృతి సౌందర్యం వంటి అంశాలను ప్రతిబింబించే "చిత్రకళా కృతులను" ప్రదర్శించేందుకు వర్ధమాన, ప్రముఖ చిత్రకారులను ఆహ్వానిస్తున్నట్లు ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు.కృతిమ మేధ (ఏఐ)తో రూపొందించిన చిత్రాలు అంగీకరింపబడవు. ఈ ప్రదర్శనలో పాల్గొనే ప్రతీ కళాకారునికి ప్రశంసా పత్రము, మరియు మహాసభల అభినందన పతకం అందజేయబడుతుంది. చిత్రకారులు తమ చిత్రాలను క్రింది చిరునామాకు 15 డిసెంబర్ 2025 కల్లా పంపాలని డా.గజల్ శ్రీనివాస్ కోరారు. చిత్ర ప్రవేశికలను ఎస్. విజయ్ కుమార్ సమన్వయకర్త - చిత్ర కళా ప్రదర్శన మన అమరావతి" 202, సత్యవతి హోమ్స్, కనకమేడల కన్వెన్షన్ ఎదురుగా, ముఖ్య రోడ్, ఎస్‌విఎన్ కాలనీ, గుంటూరు - 522006 చిరునామాకు పంపాలి.


## రైల్వే పదోన్నతుల కోటాలో స్టేషన్ మాష్టర్, గూడ్స్ ట్రైన్ మేనేజర్ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 11, ప్రభాత వార్త:** దక్షి ణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న స్టేషన్ మాష్టర్, గూడ్స్ ట్రైన్ మేనేజర్ ఖాళీల భర్తీకి రైల్వే శాఖ చర్యలు చేపట్టింది. స్టేషన్ మాష్టర్ పోష్టుల భర్తీకి 25 శాతం జనరల్ సెలక్షన్ పదోన్నతుల కోటాలో భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న 21 స్టేషన్ మాష్టర్ పోస్టులను దరఖాస్తు చేసుకునేందుకు అర్హులైన అభ్యర్థులు నిర్ణీత దరఖాస్తులను తమ తమ దృవీకరణ పత్రాలతో ఈనెల 15 లోగా తాము పనిచేసే కార్యాలయాలలో అందజేయాల్సి ఉంటుంది.

# భూభారతిలోనూ 'ధరణి' సమస్యలే!

అమరవాది సంపత్‌కుమార్

కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ధరణిని మార్చి కొత్తగా భూభారతి తీసుకువచ్చినా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, గత ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి మార్గదర్శకాలే దిక్కు అయిందనే విమర్శలువస్తున్నాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఉన్న అధికారులు, సలహాదారులను కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగించడంతో ఇటువంటి సమస్య ఉత్పన్నమవుతోందన్న ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. నాడు ధరణిలో పొందుపరిచిన అంశాలనే భూభారతిలో యధాతథంగా ఎత్తిపోసింది. 33 మాడ్యూల్స్‌ను 6కు తగ్గించామంటూ గొప్పగా ప్రకటించింది. ఇందులోనూ మాయ చేసింది. ప్రస్తుతం ఉన్న 33మాడ్యూల్స్‌లోని వివిధ అంశాలన్నింటిని కలిపేసి ఆరు మాడ్యూల్స్‌లో పొందుపరిచింది. అన్నీ కలిపేసి మాడ్యూల్స్ తగ్గించామంటూ ప్రకటించేసింది. ఇందులో ఒకటి రెండు మినహా కాంగ్రెస్‌సర్కారు కొత్తగా చేసిందేమీ లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో భూభారతి అమలుకు సంబంధించి మాజీ రెవెన్యూ అధికారులు ధరణికి, భూభారతికి పెద్ద తేడాలేదని కేవలం పేరు మాత్రమే మారిందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం భూముల వ్యవహారాల కోసం ధరణి స్థానంలో భూ భారతి పేరుతో కొత్తపోర్టల్ అందుబాటులోకి వచ్చింది. అయితే ఈ పోర్టల్ మీద చాలా మందికి చాలా సందేహాలు వస్తున్నాయి. అవి ఎవరిని అడగాలో తెలియక ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం టోల్ ఫ్రీనెంబర్ కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈటోల్ ఫ్రీ నెంబర్ ద్వారా భూమి సమస్యల పరిష్కారంతోపాటు, చాలా సందేహాలను సులభంగా నివృత్తి చేసుకోవచ్చు. అయితే ఇదే అంశంపై దేవాదాయశాఖకు చెందిన భూములు ప్రస్తుత భూ భారతిలోకి చేరాయాని ఒక అధికారిని ప్రశ్నించగా గత ధరణిలో ఉన్న భూములను కాపి పేస్టులా భూ భారతిలో కూడాఎక్కించినట్లు సదరు ఉన్నతాధికారి సమాధానం ఇచ్చారు. ధరణి పోర్టల్‌లో భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తు చేసుకోవడానికి 33 మాడ్యూళ్లు ఉండేవి. ఒక్కో సమస్యకు ఒక్కో మాడ్యూల్‌ను ఏర్పాటుచేశారు. అయితే అవగాహన లేకపోవటం వల్ల చాలా మంది రైతులు ఒకదానికి బదులు మరో మాడ్యూల్లో అప్లికేషన్ పెట్టుకునేవారు. అధికా రులు వాటిని రిజక్ట్ చేసేవారు. దీంతో ప్రతిసారీ రూ.1,200 వెచ్చించి పదేపదే దరఖాస్తు చేయాల్సి వచ్చేది. ఇప్పుడు ఈ మాడ్యూళ్ల సంఖ్యను 6కు తగ్గించారు. భూ భారతి పోర్టల్లో దరఖాస్తు చేస్తే ఇకపై భూ యజమాని ఫోన్ నంబరుకు ఎస్ ఎంఎస్‌లు వస్తాయి. రైతుల అప్లికేషన్ స్టేటస్ చూసుకునేలా ట్రాకింగ్ వ్యవస్థ ఉంటుంది.




ధరణి పోర్టల్లో భూదస్త్రాలు కని పించేవి కావు. భూ భారతిలో ఎవరివైనా, ఎక్కడి నుంచైనా భూముల వివరాలు చూసేలా ఏర్పాట్లుఉంటాయి. 2020కి ముందు 32కాలమ్‌లతో పహాణీ ఉండేది. అందులో భూయజమాని పేరు, భూ ఖాతా, సర్వే నంబరు ఇలా 32 కాలమ్‌లు ఉండేవి. ధరణి పోర్టల్ ద్వారా రైతు పేరు మాత్ర మే ఉండేలా పహాణీని అమలు చేసింది. ఈక్రమంలో భూముల వివరాల లభ్యతలేక రైతులు ఇబ్బందులు పడేవారు. ప్రస్తుత అవసరాలకు తగినట్లుగా భూభారతిలో 11 కాలమ్‌లతో కొత్త పహాణీని ఏర్పాటు చేశారు. ఎమ్మార్వో స్థాయిలో భూ సమస్య పరిష్కారం కాకపోతే ఆపైన ఆర్డీవోకు, అక్కణ్నుంచి కలెక్టర్‌కు అప్పీల్ చేసుకోవచ్చు. కలెక్టర్ ఇచ్చే ఉత్తర్వులతో విభేదిస్తే 30 రోజుల్లో భూపరిపాలనా ట్రైబ్యునల్‌లో సవాల్ చేసుకునే వెసులుబాటు ఉంటుంది. లీగల్‌ఇష్యూస్ పరిష్కా రానికి ల్యాండ్ ట్రైబ్యునళ్లు సైతం ఏర్పాటు చేస్తారు. భూ పరిపాలన ట్రైబ్యునల్ కమిషన్‌ను ప్రభుత్వం నియమిస్తుంది. భూ సమ స్యల విషయాల్లో రైతులకు న్యాయ సలహాలు, సూచనలు ఇచ్చేందుకు సర్కార్ మండల స్థాయిలో వాలంటీర్లను ఏర్పాటు చేయనుంది. పేదలకు పైసాఖర్చు లేకుండా ఉచితంగా న్యాయసలహాలు అందిస్తారు. 2017 -18లో నాటి ప్రభుత్వం చేపట్టిన భూదస్త్రాల ప్రక్షాళన సందర్భంగా చిన్నచిన్న సమస్యలతో పక్కనపెట్టిన 18లక్షల ఎకరాల భూములకు స్పష్టత తీసుకురానున్నారు. భూభారతి చట్టంలోని 4(1) సెక్షన్‌ను అనుసరించి రాష్ట్రంలోని గ్రామాల్లో ఉన్న అన్ని రకాల భూములహక్కుల రికార్డులను రూపొందిస్తారు. కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి పోర్టల్‌లో వివిధ రకాల భూ సంబంధిత సేవలను రెండు ప్రధానవిభాగాలుగా వర్గీకరించారు. ఇందులో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ (ఖాతా మార్పిడి), రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్ఓఆర్) కరెక్షన్, నాలా (వ్యవసాయేతర భూమి మార్పిడి), అప్పీల్ (సమీక్ష), భూములకు సంబంధించిన సమగ్ర వివరాలు, భూ ముల మార్కెట్ విలువ, నిషేధిత భూముల జాబితా, ఈచలాన్ అప్లికేషన్ స్టేటస్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ వంటి ముఖ్యమైన సమాచారాన్ని తెలుసుకునేందుకు ప్రత్యేక మాడ్యూల్స్‌ను రూ పొందించారు. ఈ సేవలు భూవివరాలను మరింత సులభంగా పొందేందుకు ఉపకరిస్తాయి. అంతేకాకుండా భవిష్యత్తుల భూమిత్ర అనే ఒకప్రత్యేకమైన ఆప్షన్‌నుకూడా వెబ్‌సైట్‌లో అం దుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రస్తుతం భూ భారతి పోర్టల్ పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతంగా కొనసాగుతోంది. ఇందుకోసం ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మండలం, కామారెడ్డి జిల్లాలోని లింగంపేట మండలం, ములుగుజిల్లాలోని వెంకటాపురం మండలం, నారాయణపేట జిల్లాలోని మద్దూరు మండలాలను ప్రభుత్వం ఎంపికచేసింది. ఈనాలుగు మండలాల్లో ప్రస్తుతం భూముల క్రయవిక్రయాలు పూర్తిగా భూభారతి పోర్టల్ ద్వారానే నిర్వహిస్తున్నారు. భూ భారతి చట్టం పేరుతో ప్రభుత్వం రైతులపై భారం మోపు తుందనే విమర్శలు వస్తున్నాయి. మ్యుటేషన్ కోసం ఎకరాకు రూ.2,500 వసూలు చేయనున్నది. కొత్త పాస్‌పుస్తకం కోసం రూ.300 చెల్లించాల్సి ఉందే. ప్రస్తుత ప్రభుత్వం కొత్తగా తెచ్చిన రికార్డు మార్పులు, ఇతర అప్పీళ్ల కోసం రూ.1,000 ఫీజు సమర్పించుకోవాల్సి ఉందే. జూన్ 2వ తేదీ నుంచి పూర్తిస్థాయిలో అమలు చేస్తామని సర్కారు ప్రకటించింది. అయితే అప్పటి నుంచైనా పూర్తిస్థాయిలో అమలు చేస్తారా, లేదా? అనే సందేహాలు రెవెన్యూ వర్గాల్లో వ్యక్తమ వుతున్నాయి. తాజాగా పోర్టల్‌ను ప్రారంభించడంతోపాటు మార్గదర్శకాలు విడుదల చేసింది. భూభారతి అంతా సవ్యంగా ఉంటే పూర్తిస్థాయిలో అమలు చేయకుండా, ఎందుకు ఆసల్యం చేస్తున్నారని రైతులు ప్రశ్నిస్తున్నారు. తొలుత నాలుగుమండలాల్లో మాత్రమే అమలు చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. జూన్2వ తేదీ నుంచి పూర్తిస్థాయిలో అమలు చేస్తామని సర్కారు ప్రకటించింది. గత ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ విధానాన్ని భూభారతిలోనూ అమలు చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంటనే మ్యుటేషన్ కూడా పూర్తవుతుంది. ధరణిలోనూ ఇదేవిధానం అమల్లో ఉండేది. ఫౌతీ (వారసత్వ) భూముల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి మ్యుటేషన్‌కు 30 రోజుల విచారణ గడువు విధించారు. అయితే ధరణిలో గడువుకు బదులుగా రిజిస్ట్రేషన్ సమయంలోనే కుటుంబ సభ్యుల ఆమోద పత్రం తీసుకునేవారు. భూభారతి చట్టం వ్యవసాయ, వ్యవసాయేతర, ఆబాదీ భూములకు వర్తిస్తుంది. ధరణిలో కూడా ఇదే విధంగా ఉండేది. కానీ, హైకోర్టు ఆదే శాలతో వ్యవసాయేతర భూముల సేవల్ని నిలిపేశారు. ఇప్పుడు భూభారతిలోనూ వ్యవసాయ భూముల సేవలే అందుతున్నా యి. వ్యవసాయేతర భూములపై స్పష్టత లేదు. భూములకు భూధార్ పేరుతో నెంబర్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ, ఇది ఎప్పటి నుంచి అమలు చేస్తారనే విషయాన్ని వెల్లడించలేదు. భూభారతి ప్రకారం యాజమాన్య హక్కుల నిర్ధారణ కోసం సివిల్ కోర్టును ఆశ్రయించాలి. భూ సమస్యలపై అప్పీలేట్ అథారిటీని ఏర్పాటు చేశారు. ఎంఆర్‌వో, ఆర్డీవో, కలెక్టర్లకు పరిష్కార బాధ్యతలను అప్పగించారు. గతంలో ధరణిలో కలెక్టర్‌కు మాత్రమే ఈ అధికారం ఉండేది. ఇక పాత భూసమస్యల పరిష్కారానికి ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేస్తామని సర్కారు ప్రకటించింది. కానీ, ఎప్పటి నుంచి వీటిని ప్రారంభిస్తారనేది వెల్లడించలేదు. ప్రతి రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ తప్పనిసరి చేశారు. అయితే నెల రోజుల క్రితం సర్వేయర్లను నియమించి సర్వే మ్యాప్‌కు సంబంధించి శిక్షణ ఇవ్వడం కొసమెరుపు. ●

గతంలో ప్రభుత్వంతో పాటు ప్రస్తుత ప్రభుత్వంలో కూడా ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్‌లను కఠినంగా అమలు చేయాలని లేకపోవడంతో జనాలు కోర్టులు చుట్టూ తిరుగుతూ అప్పుల పాలవుతుంటే కబ్జాదారుడు మాత్రం కోట్లు సందిస్తున్నారు. ల్యాండ్ గ్రాబింగ్ చేసే అవకాశం అధికంగా ప్రభుత్వ పెద్దల సహకారంతో జరగుతుండటంతో దీని జోలికి రెండు ప్రభుత్వాలు వెళ్లడం లేదని ఆరోపణలుకూడా వినిపిస్తున్నాయి. సాధారణంగా ఏ కేసులో అయినా దొంగ అనే ముద్రపడితే ముద్రపడ్డవారు తమ నిజాయితీని రుజువుచేసుకోవాల్సి ఉంటుంది. కాని భూకబ్జాలో మాత్రం యజమానే తన భూమి తనదేఅని రుజువు చేసుకోవాల్సి వస్తోంది. అన్ని వ్యాధులను తగ్గించే సంజీవిని మందు మాదిరిగా భూభారతి అన్ని రెవెన్యూ సమస్యలకు పరిష్కారంకాదని నిపుణులు అభిప్రాయం. డబ్బు, నగలు, విలువలైన పత్రాలను లాకర్లలో దాచుకోవచ్చుకాని భూమిని మాత్రం దాచుకోలేమంటున్నారు. ఉదాహరణకు ఒకవ్యక్తి 10ఎకరాలు ల్యాండ్ కోనుగోలు చేశారు. కొన్ని సమస్యల కారణంగా తాను ఇతర దేశానికి వెళ్ళాల్సి వచ్చింది. తీరా అక్కడ నుంచి వచ్చిన తర్వాత తన భూమినికొందరు కబ్జా చేయగా ఏమీ చేయాలో తోచక సదరు వ్యక్తి పోలీసులను ఆశ్రయించారు. ఇది సివిల్ వివాదం కనుక సివిల్ కోర్టుకు వెళ్ళండనిఉచిత సలహా ఇచ్చారంటున్నారు. ఇలాంటి సమయంలో కోర్టులకు వెళ్ళాల్సినఅవసరం లేకుండా భూ సమస్యలను ఒక్క భూ భారతిచట్టం ఏవిధంగా పరిష్కరిస్తుంది అనే దానిపైస్పష్టత లేదనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కౌలు రైతులకు కూడా హక్కులు కల్పిస్తామని చెప్పే ప్రభుత్వం దానిపై ఇప్పటివరకు స్పష్టత ఇవ్వలేదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. కౌలు రైతులను ఎలా గుర్తిస్తారు. రోజురోజు భూమి విలువ పెరుగుతున్న నేపథ్యంలో ఎటువంటి పత్రాలు లేకుండానే కబ్జాల పెరుగుతున్నాయి. ఇటువంటి సమయంలో భూయజమానికి భూమిని రైతులకు ఏ విధంగా కౌలుకు ఇస్తారు.

# ఆఖరి పోరాటం!

కథనం

బీహార్

ఎ.వి.వి ప్రసాద్

ఎన్నికలకు ఇసి తాంబూలాలు ఇచ్చేసింది కానీ.. పార్టీలు మాత్రం ఇంకా తన్నుకుంటూనే ఉన్నాయి. కులాల కుంపట్లు రగులుతున్న బీహార్‌లో అభ్యర్థుల ఎంపిక పార్టీలకు కత్తిమీద సాము వంటిదే అయినా, ఈసారి ఏవిధంగానైనా అధికారంలోకి రావాలనే కాంక్షతో 'మహాఘటబంధన్' గెలుపు గుర్రాలను బరిలోకి దింపుతోంది. అధికార ఎన్డీయే కూటమి కూడా తిరిగి తామే అధికార పగ్గాలు చేపట్టగలమనే ధీమాతో పాత నాయకులకే ఎక్కువ శాతం టిక్కెట్లు ఇస్తూ కొత్తవ్యూహాలతో సాగుతోంది. ఇప్పుడు రాజకీయాల్లో నడుస్తున్న 'ట్రెండ్'కు తగ్గట్టుగా అసాధారణమైన హామీలు సైతం అలవోకగా ఇచ్చేస్తూ మహాఘటబంధన్ (ఎంజిబి) నాయకులు ముందుకు దూసుకువెళ్తుంటే, ప్రధాని మోడీ ప్రకటిస్తున్న వరాలు, డబులింజన్ సర్కార్‌నినాదాలతో ఎన్డీయే పరుగులు తీస్తోంది. ఎంజిబి శిబిరాలవైపు చూస్తే ఎక్కువ కనిపించేది తేజస్వియాదవే. ఆ కూటమిలోని ప్రధాన పక్షమైన ఆర్జేడీ అధినేత లాలూ యాదవ్ 'పుత్రరత్నం'గా తేజస్వి ఇప్పటికే ముందంజలో ఉండగా, ఎన్డీయే కూటమి నుంచి సాక్షాత్తు ప్రధానే ఎన్నికల ప్రచారానికి సారథ్యం వహిస్తూ పార్టీ నేతలకు స్ఫూర్తినిస్తున్నారు. ఈ రెండిటి మధ్యలో 'జన్ సురాజ్' పార్టీ కూడా ఈసారి చక్రం తిప్పగలదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అధికారంలోకి రావాలనే కాంక్ష ఆ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్‌కు కూడా ఉన్నా, కనీసం 'కింగ్ మేకర్' అయినా కాకపోతానా! అనే ధీమాతో కనిపిస్తున్నారు. ఎన్నికల వ్యూహకర్తగా యాత్ర మొదలుపెట్టి, గత సంవత్సరం పార్టీని స్థాపించిన కిశోర్ ఈఎన్నికల ఫలితాలను ఎంతో కొంత ప్రభావితం చేయగలరనే అనుకుంటున్నారు. అయితే అధికార కూటమిలోని జెడియు అధినేత, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ భవిష్యత్తే ప్రస్తుతం ప్రశ్నార్థకమవుతోంది. ఎన్డీయే కూటమికి ముఖ్యమంత్రి అభ్యర్థి ఆయనే అని బిజెపి అంటున్నా, నితీశ్‌కే నమ్మకం కలిగినట్లు కనిపించడం లేదు. దానికి కారణం. ఇటీవల పలుమార్లు వృద్ధాప్య సమస్యలతో ఆయన నవ్వులపాలు కావడమే. సుదీర్ఘ కాలం అధికారంలో కొనసాగుతున్న నేతగా ఉన్న పేరుకు ఇక ఫుల్‌స్టాప్ పడే సూచనలు కనిపిస్తున్నాయి. బీహార్‌కు తొమ్మిది సార్లు ముఖ్యమంత్రి అయిన నితీశ్ రికార్డు నిజానికి అసాధారణమే కానీ ఈ ఎన్నికల తర్వాత ఆయన మళ్లీ సిఎంకాగలరా! అనే అనుమానాలు అందరిలో కలుగుతున్నాయి. కొన్నిసార్లు ఆర్జేడీతో, మరికొన్ని సార్లు బిజెపితో చేతులుకలిపి నిలకడ లేని నేతగా ఆయన పేరుతెచ్చుకున్నారు. అయినా రాజకీయాల్లో ఆయన గట్టిగానే నిలబడ్డారు. 1998లో ఎన్డీయే కూటమి ఏర్పడిన తర్వాత బీహార్‌లో నాలుగు సార్లు ఎన్నికలు జరిగాయి.



సిఎం నితీశ్ కుమార్

ఆయన ఏ కూటమిలో ఉన్నా, ముఖ్యమంత్రి అభ్యర్థి ఆయనే అనే ప్రచారంతో కూటములు ముందుకు వెళ్లాయి. కానీ ఈసారి అటువంటి పరిస్థితి లేదనే అంటున్నారు. సభలు, సమావేశాలలో తొందరగా అలసటకుగురి కావడం, పరాకుగా మాట్లాడడం, అనుచరులపై చీకాకు పడడం ఆయన అనారోగ్య లక్షణాలుగా చెబుతున్నారు. మాట్లాడుతున్నప్పుడు గందరగోళానికి గురవుతూ బహిరంగ కార్యక్రమాల్లో అభాసుపాలవుతున్నారు. ఆయన ఈ విచిత్ర ధోరణిని తేజస్వి, ప్రశాంత్ కిశోర్‌లు తరచుగా ప్రస్తావిస్తూ తమకు అనుకూలంగా వాడుకొంటున్నారు. ముఖ్యమంత్రి సామర్థ్యాన్ని వారిద్దరూ పదేపదే ప్రశ్నిస్తున్నారు. తరచుగా కూటములు మారడంవల్ల నితీశ్ ప్రజల విశ్వసనీయతను కోల్పోయారని తేజస్వి ఘాటుగానే విమర్శిస్తున్నారు. 2020 ఎన్నికల తర్వాత నితీశ్ సిఎం కావడం వెనుక బిజెపి చూపిన ఔదార్యమే కనిపిస్తుంది. ఆ ఎన్నికల్లో ఎంజిబి కంటే ఓ పదిహేను సీట్లు మాత్రమే అదనంగా సాధించి ఎన్డీయే అధికారంలోకి వచ్చింది. 68 శాతం స్ట్రైక్ రేట్ తో 74 సీట్లలో గెలిచిన బిజెపి 37 శాతం స్ట్రైక్ రేట్ తో 43 సీట్లు మాత్రమే సాధించిన నితీశ్‌ను ముఖ్యమంత్రి పీఠంపైకూర్చోబెట్టింది. అంటే అప్పటికే జెడియు ప్రభావంబాగా తగ్గిందనే విషయం అర్థమవుతుంది. 2005లో జరిగిన ఎన్నికల్లో 88 సీట్లతో 20.46 శాతం ఓట్లు సాధించగా, తర్వాత సీట్లు, ఓట్లు కూడా గణనీయంగా పడిపోయాయి. నితీశ్ సిఎంఅయితే కావొచ్చు కానీ జెడియు పరిధిమాత్రం రాష్ట్రంలో కుదించుకుపోతూనే ఉంది. 2015 నాటికి జెడియు సీట్లు 71కి, ఓట్లశాతం 16.8కి పడిపోయింది. ఆ ఎన్నికల్లోనే జెడియు, ఆర్జేడీ, కాంగ్రెస్ కలిసి మహాఘట్ బంధన్‌గా ఏర్పడి బిజెపికి గట్టి పోటీనిచ్చాయి. 2020లో పరిస్థితి మరింత దిగజారినా 'కూటమి ధర్మం'లోభాగంగా బిజెపితిరిగి నితీశ్‌నే సిఎంను చేసింది. అంతవరకు కథబాగానే నడిచినా, గతరెండేళ్లుగా పరిస్థితిలో చాలామార్పు వచ్చినట్లుగా కనిపిస్తోంది. పలు వురు జెడియు నేతలు గత నాలుగైదు రోజుల్లో పార్టీని వదిలి వెళ్లిపోవడం ఓ పెద్ద కుదుపు అనేచెప్పాలి. సన్నిహితులే నితీశ్ కాలికింద గొయ్యి తవ్వుతున్నారనే అభిప్రాయం వినిపిస్తోంది. దీనిని బట్టి చూస్తే జెడియుకు గత ఎన్నికల కంటే సీట్లు ఇంకా తగ్గవచ్చు. అప్పుడు కూడా బిజెపి ఔదార్యం చూపగలదా! అన్నది సందేహమే. నితీశ్‌నుటార్గెట్‌చేస్తూ తేజస్వి చేసే 'వ్యతిరేక' ప్రచారం కూడా గణనీయమైన ప్రభావమే చూపవచ్చు. మరోవంక కాంగ్రెస్ అగ్రనేతరాహుల్ కూడా నితీశ్‌నే టార్గెట్ చేసి విమర్శిస్తున్నారు. ఇలా అనేకానేక కారణాల వల్ల నితీశ్ కుమార్‌కు ఇవే ఆఖరి ఎన్నికలు అవుతాయనీ మరోమారు ఆయన సిఎం కాలేకపోవచ్చనీ పరిశీలకులు భావిస్తున్నారు. 74 యేళ్లు దాటుతున్న నితీశ్ ఇటీవల తరచుగా అనారోగ్యానికి గురవుతూ రాజకీయాలపై తక్కువ ఆసక్తి చూపుతున్నారనే చెప్పాలి. ఏదిఏమైనా ఎన్నికల తర్వాతబీహార్ రాజకీయదృశ్యంలో చాలామార్పులొచ్చే సూచనలే కనిపిస్తున్నాయి. ఇప్పటికే వెలువడుతున్న సర్వేల్లో ఎన్డీయే ముందంజలో కనిపించినా, ఆ కూటమిలో నితీశ్ గ్రాఫ్ బాగా పడిపోయినట్లు చెబుతున్నారు. ఎన్నికల ఫలితాలు ఏం చెబుతాయో చూడాలి. ●

# 'ముత్తాకీ' పర్యటనపైనే నజర్!

కథనం

అఫ్ఘానిస్థాన్

గన్ని మోహన్

భారత్‌లో ఈవారం పర్యటించిన విదేశీ ప్రముఖుల్లో బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ఒకరు కాగా రెండో వ్యక్తి అఫ్ఘానిస్థాన్ తాలిబన్ ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా భారత్ పర్యటనకు వచ్చిన ఆదేశ విదేశాంగమంత్రి అమీర్‌ఖాన్ ముత్తాకీ. ఆయన పర్యటనపైనే ఇప్పుడు అటు అఫ్ఘానిస్థాన్‌తోపాటు పొరుగుననే ఉన్న పాక్, అమెరికా వంటి దేశాలు కూడా ఆసక్తి చూపించాయి. ఎందుకంటే ముత్తాకీ ఐక్యరాజ్య సమితి నిషేధిత ఉగ్రవాదుల జాబితాలో ఉన్న వ్యక్తి కావడమే. అఫ్ఘాన్ తాలిబన్లను ఉగ్రవాదులుగా ముందునుంచీ పేర్కొంటున్న భద్రతా మండలి ఇతర నేతలతోపాటు ముత్తాకీని కూడా ఆ జాబితాలో చేర్చింది. అందువల్లనే ఇప్పుడు ఆయన భారత్‌లో పర్యటించేందుకు ప్రత్యేక అనుమతులు తీసుకున్నారు. నాలుగేళ్ల క్రితం అధికారం చేపట్టిన తర్వాత ఒక అఫ్ఘాన్ మంత్రి భారత్‌లో పర్యటించడం ఇదే మొదటిసారి. భారత్ అందించిన మానవతాసాయం, కరోనా కాలంలో అందించిన ఉదారహస్తం తాలిబన్లు గుర్తుంచుకునే ఉన్నారు. మోడీతో కలుస్తారా లేదా అన్నది పక్కనపెడితే విదేశాంగ మంత్రితో ఆయన సమగ్ర చర్చలు జరిపారు. విదేశీ ఉగ్రవాదులను అఫ్ఘాన్ గడ్డపైకి అనుమతించవద్దని భారత్ కోరుతున్నట్లుగానే అఫ్ఘాన్ మంత్రి తమ గడ్డపై విదేశీ ఉగ్రవాదాన్ని ఎంతమాత్రం ఉపేక్షించమని, అటువంటి సంస్థలకు నూకలు చెల్లు అని ప్రకటించారు. పైగా ఆయన పర్యటనలో ఉన్న సమయంలోనే పాకిస్థాన్ సైనిక దళాలు అఫ్ఘాన్ రాజధాని కాబూల్‌పై దాడిచేసి తెహ్రీక్ తాలిబన్ పాకిస్థాన్ ఉగ్రవాదులను మట్టుబెట్టారు. అందులో సంస్థ చీఫ్ కూడా ఉన్నట్లు దాయాది ప్రకటించుకుంది. అయితే అఫ్ఘాన్‌లోని తాలిబన్ ప్రభుత్వాన్ని ఇంకా ప్రపంచదేశాలు గుర్తించలేదు. ఈ జాబితాలో భారత్ కూడా ఉంది. భారత్, రష్యా పర్యటనలకు ఉందే ముత్తాకి తమ అధినేత హైబతుల్లా అఖుంద్‌జాదాతో కాందహార్‌లో చర్చలు జరిపినట్లు తేలింది. అసలు పాకిస్థాన్ వైపు ముందు పర్యటన ఉన్నప్పటికీ ముందు భారత్‌తో సంబంధాలు పెంచుకునే లక్ష్యంతో రష్యా పర్యటనను సైతం పక్కనపెట్టి భారత్ పర్యటకు వచ్చారు. నిజానికి భారత్ రిపబ్లిక్ ఆఫ్ అఫ్ఘానిస్థాన్‌కు మద్దతుదారే. అయితే తాలిబన్ల పాలన వచ్చినప్పటినుంచి ఆచితూచి అడుగులువేస్తోంది. పొరుగుననే ఉన్న పాక్‌తో సమస్యలు, భద్రతా చిక్కులు, పాక్, తాలిబన్ల మధ్య ఉన్నశతృత్వం వంటి వాటివల్ల భారత్ కొంత వరకూ తాలిబన్లవైపు ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలుస్తోంది. అయితే మద్దతు ఇవ్వడంపై మన దేశ పరంగా స్పష్టతలేదు. భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ కూడా అఫ్ఘాన్‌లో పర్యటించారు. విదేశాంగ మంత్రికూడా ముత్తాకీతో చర్చలు జరిపారు. ఆదేశ ఆహారవైద్య మంత్రి గత నెలలో నిర్వహించినహెల్త్ ఎగ్జిబిషన్ సందర్శనకు కూడా వచ్చారు. అఫ్ఘాన్ భూకంప సమయంలో భారత్ ఉదారంగాసాయం అందించింది. ఇరాన్ చాబహార్‌పోర్టు ద్వారా మరింతగా సాయం అందించింది. ముత్తాకి పర్యటనలో కీలక అంశం తమ ప్రభుత్వాన్ని భారత్ గుర్తించే విధంగా చర్చలు జరుపుకోవడమేనన్నది తెలిసిందే. అఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్‌ల మధ్య సంబంధాలు క్షీణించడాన్ని భారత్ తనకు అనుకూలంగా మార్చుకుంటుందనే చెప్పాలి. తాలిబన్ల ప్రభుత్వాన్ని కేవలం రష్యా మాత్రమే గుర్తించిం ది. పాక్ సహా మరే ఇతర దేశం కూడా అఫ్ఘాన్ తాలిబన్ ప్రభుత్వాన్ని గుర్తించలేదు. చర్చల్లో ప్రధానంగా కాబూల్‌లో భారత రాయబార కార్యాలయం ప్రారంభిస్తామని కూడా ప్రకటించారు. దీనితో రెండు దేశాల మధ్య ప్రత్యక్ష సంబంధాలు, దౌత్యపరమైన సంబంధాలు పెరుగుతాయని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు. భారత్ కనుక తాలిబన్ సర్కారును గుర్తిస్తే అదే దారిలో మరి కొన్ని దేశాలు ముందుకు రాగలవని అందుకే ముత్తాకి భారత్‌లోపర్యటనకు వచ్చినట్లు పరిశీలకులు చేస్తున్న విశ్లేషణల్లో కూడా నిజం లేకపోలేదు. దీనికితోడు అఫ్ఘాన్‌లోని బగ్రామ్ ఎయిర్‌బేస్ తిరిగి ఇచ్చేయాలని లేదంటే స్వాధీనం చేసుకుంటామన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరికలను కూడా తాలిబన్ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. అందుకే మాస్కోఫార్మా ట్ చర్చలకు కూడా అఫ్ఘాన్ విదేశాంగ మంత్రి వెళ్లారు. ఈ కూటమి సదస్సు బగ్రామ్ ఎయిర్ బేస్ స్వాధీనాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. అఫ్ఘాన్ పొరుగు దేశాల్లో సైనికదళాల మొహరింపు ఆమోదనీయం కాదని రష్యా ఫార్మాట్ సదస్సు లో తీర్మానం చేసారు. దీనికితోడు అఫ్ఘాన్‌పై అమెరికాకు ముందు నుంచీ చిన్నచూపే ఉంది. ఇప్పుడున్న సుంకాల బెడద మరోటి వచ్చిపడింది. ముందు తమ విదేశాంగ విధానం ద్వారా ప్రపంచ దేశాలకు చేరువ కావడం ద్వారా అమెరికా, పాక్ వంటి దేశాల హెచ్చరికలను సునాయాసంగా ఎదుర్కొనవచ్చని అఫ్ఘాన్ ప్రభుత్వం భావిస్తోంది. అందుకే ముత్తాకి మొట్టమొదటిసారి భారత్ పర్యటనకు వచ్చారు. చర్చల సారాంశం తెలియకపోయినా అఫ్ఘాన్‌తాలిబన్ ప్రభుత్వానికి భారత్ మద్దతు అనేదికీలక అజెండా అని స్పష్టం అవుతోంది. అయితే భారత్ వైఖరి ఇక్కడ కీలకం అవుతోంది. అఫ్ఘాన్‌కు మద్దతివ్వడం ద్వారా మిత్ర దేశాలతో పాటు ప్రపంచ వాణిజ్య, దౌత్యబంధం ఎక్కడా దెబ్బతినకుండా చూసుకోవాలన్నది భారత్ లక్ష్యం ఆదిశగా చూస్తే మరికొంత కాలం వేచిచూసేధోరణి భారత్ అవలంబించక తప్పదు. భారత్ గడ్డపైనుంచే తమదేశంలో విదేశీ ఉగ్రవాదుల స్థావరాలు ఎంతమాత్రం అంగీకరించబోమని, అటువంటి సంస్థలు, నిషేధిత వ్యక్తులకు ఇక నూకలు చెల్లినట్లేనని చెప్పడం ద్వారా ముత్తాకి భారత్‌కు మరింత దగ్గరయ్యే ప్రయత్నం చేసారని భావించాల్సి వస్తోంది. ఏది ఎలా ఉన్నా ఇపుడు అఫ్ఘాన్‌తో భారత్ వైఖరి అనేది ఇపుడు ఆదేశంతోపాటు భారత్‌తో దృఢమైన బంధాలున్న దేశాలకు కూడా కీలకంకాగలదని చెప్పడంలో ఎలాంటి సందేహంలేదు. ●



అమీర్‌ఖాన్ ముత్తాకి

# నిర్వీర్యం అవుతున్న సమాచార హక్కు చట్టం

బండారు రామ్మోహనరావు

రెండువేల ఇరవైనాలుగు సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు పార్టీలతో సహా మిగతా పార్టీలన్నీ కూటమి కట్టి కలిపిన యుపిఏ కూటమి కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత 2005లోనే వరసగా కొన్ని అభ్యుదయకరమైన చట్టాలు రూపొందాయి. అందులో మొదట సమాచార హక్కు చట్టంతో పాటు గృహహింస వ్యతిరేకచట్టం, మహాత్మా గాంధీ ఉపాధిహామీ గ్యారెంటీ చట్టం వచ్చాయి. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి 2025 అక్టోబర్ 12నాటికి సరిగ్గా 20 సంవత్సరాలు పూర్తవుతుంది. ఆ చట్టం ఉద్దేశం, పరిధి పరిమితులు ఎంతో ఉన్నతంగా ఉన్నా అమలులో 20ఏళ్ల ప్రస్థానంలో ఏం జరిగింది ఏం జరగాలి అనే విషయాలను మనం చర్చించుకుందాం. సమాచార హక్కు చట్టం దేశంలో మిగతా చట్టాల కమిటీ చాలా ప్రత్యేకమైన చట్టంగా చెప్పుకోవచ్చు. ఈ చట్టం మిగతా చట్టాల కంటే విస్తృతమైనది విలువైనది. స్వాతంత్ర్యాంతరం ఇప్పటివరకు పార్లమెంట్ ద్వారా ఏ చట్టం చేసినా నిబంధనలు, విధివిధానాలు రూపొందించినప్పటి నుండే అది అమలవుతుందనే ఒక క్లాజు తప్పనిసరి ఉండేది. ఏదైనా బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టి మెజార్టీ సభ్యులు ఆమోదిస్తే అది చట్టంగా మారడానికి దేశంలో రాష్ట్రపతి, రాష్ట్రాలలో గవర్నర్లు సంతకం చేయాలి. ఆ చట్టానికి సంబంధించి విధివిధానాలు తయారైనతర్వాత ఆచట్టం వాస్తవంగా అమలులోకి వచ్చేది. ఇలా చాలాచట్టాలు రాష్ట్రపతి గవర్నర్ల సంతకమైన తర్వాత కూడా విధివిధానాలు రూపొందించకుండా శిశుమరణాల లాగానే పురుట్లోనే సంధి కొట్టి మరణించేవి. ఒక మాటలో చెప్పాలంటే ఆ చట్టాలు అమలు కాకపోయేవి. అలా 2002లో సమాచార స్వేచ్ఛ హక్కు చట్టం కూడా వచ్చింది. దాని విధివిధానాలు ఖరారు కాకపోవడం వల్ల అది అక్కరకు రాని చట్టంగా మారిపోయింది. ఆ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని 2005 జూన్ 15న భారత పార్లమెంటులో సమాచార హక్కు చట్టం బిల్లు పాసై చట్టంగా మారింది. ఆ చట్టంలోనే రాష్ట్రపతి సంతకం అయిన రోజు నుండి 120 రోజుల తర్వాత వెంటనే చట్టం అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ ఒక్క చట్టంలో మాత్రమే ఇలాంటి ఏర్పాటుచేశారు. ఆ చట్టంలో ఉన్న విధంగానే సరిగ్గా జూన్ 15 2005రోజు నుండి అక్టోబర్ 12, 2005 వరకు 120రోజులు నిండి ఆరోజు నుండి దేశవ్యాప్తంగా ఈ చట్టం అమల్లోకి వచ్చింది. సమాచార హక్కు చట్టానికిఉన్న ప్రాధాన్యత అది. ఆ తర్వాత ఏం జరిగిందంటే ఈ చట్టం ప్రకారం దేశంలో జాతీయ సమాచార హక్కుచట్టం కమిషన్ ఏర్పడింది. అదేవిధంగా రాష్ట్రాలలో ప్రతిరాష్ట్రానికి ఒక సమాచార హక్కుచట్టం కమిషన్ ఏర్పాటు చేశారు. ఈ సమాచార హక్కు చట్టంలో మొత్తం ఆరు అధ్యాయాలు 31 సెక్షన్లు ఉన్నాయి. ఏ చట్టమైన ప్రజలకు అవగాహన లేకపోతే ఆ చట్టం నిరుపయోగంగా మారిపోతుంది. కనుక సమాచార హక్కు వివిధవర్గాలకు అవగాహన కల్పించడానికి ప్రభుత్వం అప్పట్లో మంచి ప్రయత్నంచేసింది. చట్టం పట్ల ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాకు, ప్రభుత్వ అధికారులకు, పౌర సమాజానికి వేరువేరుగా అవగాహన కల్పించడానికి అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఒక మంచి ప్రయత్నం జరిగింది. హైదరాబాదులోని సెంటర్‌ఫర్ గుడ్ గవర్నెన్స్ వారితోకలసి అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పౌర సమాజానికి శిక్షణ ఇవ్వడానికి లోక్‌సత్తా ఉద్యమ సంస్థ ఒక ఒప్పందం కుదురుచుకుంది. ఆ ప్రకారం పౌర సమాజానికి లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా 200కు పైగా నియోజకవర్గాలలో ఒక సంవత్సరానికి పైగా సమాచార హక్కు చట్టం గురించి అవగాహన శిబిరాలను ఏర్పాటు చేసింది. ఆ తర్వాత ప్రెస్ మీడియా మిత్రులకు అవగాహన కల్పించడానికి ప్రెస్ అకాడమితో పాటు ఆంధ్రప్రదేశ్‌వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ కూడా ఒక ఒప్పందం కుదుర్చుకుని వారు మీడియా మిత్రులకు సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పించారు. ప్రభుత్వ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులకు, అసిస్టెంట్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లకు శిక్షణ ఇచ్చింది. మాజీ ఐఎస్ మాజీ ఆర్డీవోలు వాళ్లందరి ద్వారా




ప్రభుత్వ అధికారులకు శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వ అధికారులకు ఇచ్చిన శిక్షణ తూతూమంత్రంగా ముగిసింది. కొంతమంది బాధ్యత కలిగిన కమిట్మెంట్ ఉన్న అధికారులు ఈ శిక్షణ బాగా ఇచ్చినా కూడా ఆ శిక్షణను స్వీకరించే అధికారులలో కొందరిలో నిర్లిప్తత ఎక్కువమందిలో ఈ సమాచార హక్కు చట్టం పట్ల వ్యతిరేకత ఉండడం వల్ల సమాచార హక్కు ప్రజలకు అందకూడదు. అందితే తమకే నష్టం అని భావించిన అధికారులు ఈశిక్షణను సీరియస్‌గా తీసుకోలేదు. తీసుకున్నా చట్టంలోని లొసుగులను ఉపయోగించుకొని ప్రజలకు సమాచారం ఇవ్వకుండా ఎలా తప్పించుకోవచ్చో ఆ చట్టంలోని క్లాజులను బాగా ఆకలింపు చేసుకున్నారు. అందుకే ఇప్పుడు మీరు ఏదైనా సమాచారం కోరితే ముక్తసరిగా ఇది సమాచార హక్కు పరిధిలోకి రాదని మా వద్ద మీరడిగిన సమాచారం లేదని సమాధానం ఇచ్చి ఊరుకుంటున్నారు. అందుకే అధికారుల సహకారం లేనిదే ఈ సమాచారహక్కు చట్టం అమలు సాధ్యం కాదని తేలిపోయింది. ఇక సమాచార హక్కు చట్టం కమిషన్ల నియామకంలో కూడా మొదట కొంచెం చిత్తశుద్ధితో పనిచేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సమాచార హక్కుచట్టం వల్లతమ అవినీతిపరులు బయటపడుతున్నాయని తమ చాపకిందికి నీళ్లు వస్తున్నాయని తెలుసుకొని ఉద్దేశపూర్వకంగానే మెల్లమెల్లగా సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించే విషయంలోనిర్లక్ష్యం చేయడం మొదలుపెట్టాయి. చాలా రాష్ట్రాలలో సమాచార హక్కు కమిషన్లు ఉనికిలో లేకుండా పోయాయి. ఆఫీసుస్టాఫ్ ఉంటారు కానీ సమాచారహక్కు కమిషనర్లు ప్రధాన ఎన్నికప్రధాన కమిషనర్‌ల నియామకం లేకపోవడంవల్ల ఏళ్లతరబడి సమాచార హక్కు కమీషన్లు పనిచేయడం లేదు. ఒకవేళ సమాచార హక్కు కమిషనర్లను నియమించినాకూడా వారి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు నాయకులకు అడుగులకు మడుగులొత్తే అధికారులను మాత్రమే కమిషనర్లుగా నియమిస్తున్నారు. పౌర సమాజంలో సమాచార హక్కుచట్టం గురించి పోరాడిన అనేకమంది ఉద్యమకారులను కాదని తమ తాబేదారులుగా ఉన్న తమపార్టీ సానుభూతిపరులను అనధికారులను కూడా సమాచార హక్కు కమిషనర్లుగా నియమించుకుంటున్నారు. దాని ద్వారా సమాచార కమిషన్ కమిషన్లు చాలా పెద్ద తప్పులు చేసిన అధికారులను కూడా కేవలం మందలించి ఊరుకుంటున్నారే తప్పఎవరికైతే న్యాయం చేయాలో వారికి సరైన న్యాయం చేయడంలేదు. కిందిస్థాయి అధికారులు సమాచారం ఇవ్వని సందర్భంగా పై సమాచార హక్కు కమిషనర్లను ఆశ్రయిస్తే ఫిర్యాదుదారులను అప్పీలుదారులనేమో విచారణ సందర్భంగా దోషిగా నిలబెట్టిన విధంగా నిలుచుండబెట్టే మాట్లాడిస్తున్నారు. అదే సమాచార ఇవ్వకుండా అలసత్వం చేసి తప్పిదాలకు పాల్పడ్డ అధికారులను కూర్చుండబెట్టి విచారణ జరుపుతున్నారు. సమాచార హక్కు కోసం తపించే ఫిర్యాదుదారులకు కమిషన్లు ఇచ్చే మర్యాద ఈ విధంగా ఉంది. అలాగే సమాచార హక్కు కమిషన్లకు విచారణ నిమిత్తం వచ్చిన అధికారులు తాము ఆ కమిషన్ల ముందు హాజరైనందుకు టీఏ, డీఏలు కూడా క్లైమ్ చేసుకుం టున్నారు. కానీ ఫిర్యాదుదారు తన సొంత ఖర్చుతో ఈ కమిషన్ల ముందు హాజరు కావలసి వస్తుంది. సమాచారం ఇవ్వని అధికారులు నేరస్తులుగా ఉండికూడా వారు అధికార దర్పంతో విచారణ ఎదుర్కొంటే సమాచారం పొందని దర ఖాస్తుదారులు బేలగా కమిషన్ ముందు నిలబడే పరిస్థితి తయారయింది. ఇప్పటికి కూడా పౌర సమాజం ఈ సమాచార హక్కును ఉపయోగించుకోవడానికి ఎంతో ఉత్సాహం చూపుతుంది. కానీ అధికారుల సహాయ నిరాకరణ పెద్ద అవరోధంగా మారింది. అలాగే సమాచార హక్కు అమలు చేసే అధికారులు కమిషన్లు ప్రవర్తిస్తున్న తీరువల్ల సమా చారహక్కు చట్టం రెండు దశాబ్దాల తర్వాత తుప్పు పట్టిన చట్టంగా మిగిలిపోయింది. తిలాపాపం తలా పిడికెడు అన్నట్లు సమాచార హక్కు నిర్వీర్యం కావడానికి మొదట ప్రభుత్వం తర్వాత ప్రభుత్వంలో పని చేసే అధికారులు కమీషనర్ల పనితీరు చివరికి ప్రజలలో సమాచార హక్కు పేరు మీద బ్లాక్ మెయిల్ చేసే కార్యకర్తలు వెరసి సమా చార హక్కు చట్టం ప్రజలకు అందని ద్రాక్షగా మిగిలిపోతుం ది. ఇది మారాలంటే ప్రభుత్వం చిత్తశుద్ధితో స్వచ్ఛందంగా వెల్లడించే క్లాజు 4.1బి ప్రకారం 17 అంశాలతో కూడుకున్న సమాచారాన్ని ఆయా ఆఫీసులలో మొదట వెల్లడించాలి. అప్పుడు సమాచారం అడిగే అవసరం చాలావరకు ప్రజలకు తప్పుతుంది. ●

# పప్పు దినుసుల సాగు మరింత పెరగాలి



**పిఎం ధన్‌ధాన్య కృషి యోజనను ప్రారంభించిన ప్రధాని మోదీ**

**రైతుల ఆదాయం పెంచేదిశగా చర్యలు**

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** భారత్ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడకుండా ఉండాలంటే వరి, గోధుమ పంటలతోపాటు ప్రొటీన్ అధికంగా లభించే పప్పుల సాగును మరింత పెంచాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సూచించారు. ఆయన పీఎం ధన్ ధాన్య కృషి యోజన, మిషన్ ఫర్ ఆత్మనిర్భరత కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, దేశం వికసిత్ భారత్ దిశగా అడుగులు వేస్తున్నందున రైతులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను మన దేశంలో పండించాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో పంటల ఉత్పత్తికి అయ్యే ఖర్చును తగ్గించి రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో పదేళ్ల కాలంలో వ్యవసాయ రంగానికి రూ. 5 లక్షల కోట్ల సబ్సిడీలు ఇస్తే, తమ ప్రభుత్వ పదేళ్ల కాలంలో రూ. 13 లక్షల కోట్లకు పైగా సబ్సిడీలు ఇచ్చిందని ఆయన తెలిపారు. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే అన్ని రంగాల్లో నిరంతరం కొత్త మార్పులు చోటుచేసుకోవాలని మోదీ అన్నారు. ఈ ఆలోచనలో భాగంగానే ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని తీసుకువచ్చామని వెల్లడించారు. గత ప్రభుత్వం దేశంలోని 100కు పైగా జిల్లాలను వెనుకబడినవిగా ప్రకటించి వదిలేసిందని, తాము అధికారంలోకి వచ్చాక ఆ జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. ఆయా ప్రాంతాల్లో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాజెక్టులను అమలు చేస్తోందని తెలిపారు. వీటన్నింటినీ ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన కిందకు తీసుకువస్తున్నట్లు పేర్కొన్నారు. వెనుకబడిన జిల్లాలలోని అనేక ప్రాంతాల్లో గత పాలకులు రోడ్లు వేయించలేదని, అలాంటి ప్రాంతాలను తమ ప్రభుత్వం డిజిటల్ ఇండియా దిశగా నడిపిస్తోందని అన్నారు. గత పదకొండేళ్లలో రైతులు పలు విజయాలు సాధించారని, పదివేలకు పైగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పడ్డాయని తెలిపారు.



## వయనాడ్ పంటపొలంలో మోడీ ఆకృతిలో సాగుచేసిన రైతు!

**తిరువనంతపురం, అక్టోబరు 11:** ప్రధాని నరేంద్ర మోదీపై తనకున్న అభిమానాన్ని కేరళకు చెందిన ఓ రైతు తయ్యిల్ ప్రసీద్ తన పొలంలో వివిధ రకాల, రంగుల వరి వంగడాలతో మోదీ చిత్రం ఆకృతిలో సాగు చేశారు. 40మీటర్ల పొడవు, 30 మీటర్ల వెడల్పుతో ఉన్న ఈ పొలాన్ని పై నుంచి చూసినప్పుడు అందులో మోదీ చిత్రం ఓ అందమైన పెయింటింగ్‌లా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. దశాబ్దానికి పైగా ఆయన వివిధ ఆకృతుల్లో పంటలు సాగు చేస్తున్నారు. గతంలోనూ బుద్ధుడు, స్వామి వివేకానంద, ఆదియోగి వంటి పలు ఆకృతుల్లో పంటలు పండించినట్లు ప్రసీద్ పేర్కొన్నారు. మొదటిసారి భారతదేశ పటం ఆకృతిలో సాగు చేసినట్లు తెలిపారు. వాస్తవానికి సెప్టెంబర్ 17న ప్రధాని మోదీ 75వ పుట్టిన రోజును పురస్కరించుకుని ప్రధాని చిత్రం ఆకృతిని రూపొందించడానికి ప్రయత్నించినప్పటికీ పంట పెరుగుదల ఆలస్యం కావడంతో మోదీ చిత్రం ఆకృతిలోని సాగు ఇప్పుడు వెలికి వచ్చిందన్నారు. వివిధ రకాల వరిని పెంచడంతో పాటు తయ్యిల్ ప్రసీద్ దేశంలో దొరికే 350కి పైగా రకాల వరి వంగడాలను సేకరించి బతేరీలో ఓ మ్యూజియం ఏర్పాటు చేశారు. సంప్రదాయ వరి వంగడాలను సంరక్షించడం కోసమే దీనిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2023లో తయ్యిల్ ప్రసీద్ ఉత్తమ రైతుగా నేషనల్ ప్లాంట్ జీనోమ్ అవార్డును పొందారు.



## డబ్లిన్‌లో భారతీయ మహిళపై జాత్యహంకార దూషణలు

**డబ్లిన్, అక్టోబరు 11:** ఐర్లాండ్ రాజధాని డబ్లిన్‌లో నివసిస్తున్న స్వాతి వర్మ అనే భారత యువతికి ఒక భయానక అనుభవం ఎదురైంది. జిమ్ నుంచి ఇంటికి నడిచి వెళ్తున్న ఆమెపై గుర్తు తెలియని మహిళ జాత్యహంకార దూషణలకు పాల్పడింది. ఈనెల 8న జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర దుమారం రేగుతోంది. స్వాతి వర్మ తన ఇంటికి సమీపంలో ఉండగా, డబ్లిన్ సిటీ యూనివర్సిటీ (డీసీయూ) బ్యాడ్జ్ ధరించిన ఒక మహిళ ఆమెను సమీపించింది. దారి అడుగుతుందేమోనని స్వాతి భావించగా ఆమె అనూహ్యంగా నువ్వు ఐర్లాండ్‌కు ఎందుకొచ్చావు, ఇక్కడ ఏం చేస్తున్నావు మీ దేశానికి తిరిగి వెళ్ళిపో అంటూ దురుసుగా ప్రశ్నించడం ప్రారంభించింది. ఈ అనూహ్య పరిణామంతో స్వాతి ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఆ మహిళ అక్కడితో ఆగకుండా నీకు వర్క్ వీసా ఉందా అని ప్రశ్నించింది. దానికి స్వాతి బదులిస్తూ అవును, నేను ఇక్కడ ఉచితంగా ఉండటం లేదు. పన్నులు చెల్లిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థకు నా వంతు సహకారం అందిస్తున్నానని స్పష్టం చేశారు. అయితే, ఆ మహిళ నువ్వు చేసిన అతిపెద్ద తప్పు అదే వెంటనే ఇండియాకు తిరిగి వెళ్లు అని బదులిచ్చింది. ఈ సంభాషణలో కొంత భాగాన్ని స్వాతి తన ఫోన్‌లో రికార్డ్ చేశారు. ఆ వీడియోలో, నువ్వు ఇక్కడ ఇల్లు అద్దెకు తీసుకుని యజమానులకు డబ్బులిస్తున్నావు. వాళ్లకు అధికారం ఇస్తున్నావు. కానీ, నేనే అధికారం, నేనే శక్తిని అంటూ ఆ మహిళ వింతగా మాట్లాడటం వినిపిస్తోంది. ఈ క్రమంలో ఒక బాటసారి కల్పించుకోగా, అతడిపై కూడా ఆమె అదే విధంగా దూషణలకు దిగింది. ఈ దాడితో తాను తీవ్రంగా భయపడ్డానని, షాక్‌కు గురయ్యానని స్వాతి తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో పేర్కొన్నారు. తాను సురక్షితంగా ఉండాలన్నదే తన మొదటి ఆలోచన అని తెలిపారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, స్వాతికి భారీగా మద్దతు లభిస్తోంది. ఆమె ధైర్యాన్ని, సంయమనాన్ని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.

## ట్రంప్ వయసు 79.. ఆయన గుండెకు 65!




**వైట్‌హౌస్ డాక్టర్లు వెల్లడి**

**వాషింగ్టన్, అక్టోబరు 11:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (79) అసాధారణ ఆరోగ్యంతో ఉన్నారని వైట్‌హౌస్ విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపింది. అమెరికా అధ్యక్ష పదవిని చేపట్టిన అత్యధిక వయసు కలిగిన వ్యక్తిగా ట్రంప్ గుర్తింపు పొందారు. అయితే ఆయన గుండె వయస్సు మాత్రం అతని వయస్సు కన్నా 14 యేళ్లు చిన్నదిగా ఉన్నది వైట్‌హౌస్ వైద్యవర్గాలు పేర్కొన్నాయి. గత జనవరిలో వైట్‌హౌస్‌లో తిరిగి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన 79 యేళ్ల ట్రంప్ తన పరిపాలనలో వినూత్న మార్పులు తీసుకువచ్చారు. 'ట్రంప్ అసాధారణ ఆరోగ్యంతో ఉన్నారు. అతని గుండె ఎంతో చక్కగా పనిచేస్తున్నదని ట్రంప్ వ్యక్తిగత వైద్యుడు సీన్ బార్బబెల్లా తెలిపారు. ఈ విషయాన్ని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ మీడియాకు వెల్లడించారు. ట్రంప్ తన అంతర్జాతీయ ప్రయాణానికి ముందుగా కోవిడ్-19 బూస్టర్ టీకాలు తీసుకోవడంతో పాటు పలు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. మంచి రోగనిరోధక శక్తి పొందారని కరోలిన్ లీవిట్ తెలిపారు. ట్రంప్ గుండె పని తీరు అతనికన్నా 14 యేళ్ల చిన్న వయసులో అంటే 65 యేళ్ల వయసులో ఉన్న గుండె మాదిరిగా చురుకుగా పని చేస్తున్నదన్నారు. ట్రంప్ ఆరోగ్యంపై యేడాదిగా పలు వార్తలు వెలువడుతున్నాయి. 2024 ఎన్నికల సమయంలో నాటి అధ్యక్షుడు జో బైడెన్ వయసు, ఆరోగ్యంపై అప్పటి ప్రత్యర్థి ట్రంప్ పలు ప్రశ్నలు లేవనెత్తారు. ఈ నేపథ్యంలో బైడెన్ అధ్యక్ష పోటీ నుంచి తప్పుకున్నారు. ఆ సమయంలో ట్రంప్ తాను ఆరోగ్యంపరంగా ఫిట్‌గా ఉన్నానని ప్రకటించుకున్నారు. తాజాగా ట్రంప్ మేరీల్యాండ్‌లోని బెథెస్డాలోని వాల్టర్ రీడ్ నేషనల్ మిలిటరీ మెడికల్ సెంటర్‌లో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆరు నెలల తర్వాత ట్రంప్ చేయించుకున్న వైద్య పరీక్షల్లో కొలెస్ట్రాల్‌నియంత్రణలో ఉందని వెల్లడయ్యింది. గత జూలైలో అధ్యక్షుడు ట్రంప్ తన కాళ్ల దిగువ భాగంలో వాపు, కుడి చేతిలో గాయాల సమస్యలను ఎదుర్కొంటున్నట్లు వైట్‌హౌస్ వెల్లడించింది. దీనికి సంబంధించిన ఫోటోలు కూడా అప్పట్లో దర్శనమిచ్చాయి. ఈ సమయంలో వ్యక్తిగత వైద్యుడు సీన్‌బార్బబెల్లా మాట్లాడుతూ 70 యేళ్లు పైబడిన వారిలో కాళ్లలో వాపు కనిపించడం సాధారణమైన స్థితి అని తెలిపారు. అలాగే తరచూ కరచాలనం చేయడం, ఆస్పిరిన్ వాడకం కారణంగా ట్రంప్ చేతికి గాయాలు కనిపిస్తున్నాయని తెలిపారు. 2020లో ట్రంప్ తన మొదటి పదవీ కాలంలో కోవిడ్-19 బారిన పడి కోలుకున్నారు.

## కరూర్ బాధిత కుటుంబాలకు 17న విజయ్ పరామర్శ

### ప్రత్యేక వేదిక వద్ద వారితో సమావేశం



**చెన్నై, అక్టోబరు 11:** టివికె పార్టీ అధ్యక్షుడు విజయ్ కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీ తీవ్ర విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో విజయ్ భారీ భద్రత నడుమ బాధిత కుటుంబాలను కలవనున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. బాధిత కుటుంబాలను వారి ఇళ్ల వద్ద కాకుండా ఓ ప్రత్యేక వేదికలో ఈ నెల 17న పరామర్శించనున్నట్లు అధికారులు వెల్లడించారు. అయితే వేదికకు సంబంధించిన వివరాలు ఇంకా వెల్లడించలేదు. విజయ్ బాధితులను కలిసే సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ భద్రతను ఏర్పాటు చేయాలని టివికె పార్టీ విజ్ఞప్తి చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు ధృవీకరించారు. ఈ కార్యక్రమానికి పరిమిత సంఖ్యలో మాత్రమే మీడియాను అనుమతిస్తామని తెలిపారు. తిరుచ్చి విమానాశ్రయం నుంచి కరూర్‌లోని సమావేశ వేదిక వద్దకు విజయ్ చేరుకునే వరకు దారిలో ఎక్కడా జనం గుమిగూడకుండా విమానాశ్రయ, ట్రాఫిక్ అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు వెల్లడించారు. కరూర్‌లోని వేదిక నుంచి ఒక కిలోమీటరు మేర ప్రజలెవరూ రాకుండా చర్యలు తీసుకోవాలని పార్టీ వర్గాలు కోరినట్లు తెలిపారు. కేవలం బాధిత కుటుంబ సభ్యులకు మాత్రమే వేదిక వద్దకు ప్రవేశం ఉంటుందని పేర్కొన్నారు. కరూర్‌లో విజయ్ నిర్వహించిన ర్యాలీలో జరిగిన తొక్కిసలాట దేశవ్యాప్తంగా దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనకు సంబంధించి టివికెకు సంబంధించిన కొందరిని పోలీసులు అరెస్టు చేశారు. దీనిపై స్వతంత్ర దర్యాప్తు కోరుతూ విజయ్ పార్టీ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. దీన్ని తొలుత వ్యతిరేకించిన న్యాయస్థానం ఆ తర్వాత సిట్ దర్యాప్తుకు ఆదేశించింది. మరోవైపు ప్రామాణిక నిర్వహణ విధాన నిబంధనలు రూపొందించేవరకు హైవేలపై ఏ రాజకీయ పార్టీ సభలకు పోలీసులు అనుమతివ్వరని తమిళనాడు ప్రభుత్వం ప్రకటించింది.

## తేజస్వి యాదవ్‌కే ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రజల ఓటు!



**పాట్నా, అక్టోబరు 11:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల వాతావరణం వేడెక్కుతున్న కొద్దీ రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. తాజాగా వెలువడిన సీ ఓటర్ ఒపీనియన్ పోల్ ఫలితాలు ఈ ఉత్కంఠను మరింత పెంచాయి. ఈ సర్వే ప్రకారం, అధికార బీజేపీజేడీయూ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు 40 శాతం అవకాశాలు ఉన్నాయని తేలింది. అయితే, ముఖ్యమంత్రి అభ్యర్థిగా మాత్రం ఆర్జేడీ యువనేత తేజస్వి యాదవ్‌కే ప్రజలు పట్టం కట్టారు. సీ ఓటర్ సర్వే అంచనాల ప్రకారం ఆర్జేడీ నేతృత్వంలోని మహాఘట్‌బంధన్ కూటమి 38.3 శాతం ఓట్లతో ఎన్డీఏకు గట్టి పోటీ ఇస్తోంది. మరోవైపు, కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన ప్రశాంత్ కిశోర్ జన్‌సురాజ్ పార్టీ కూడా 13.3 శాతం మద్దతుతో మూడో స్థానంలో నిలిచి కీలక పాత్ర పోషించనుంది. కూటముల వారీగా ఫలితాలు ఇలా ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రిగా ఎవరిని చూడాలనుకుంటున్నారనే ప్రశ్నకు భిన్నమైన సమాధానాలు వచ్చాయి. ఏకంగా 36.5 శాతం మంది ప్రజలు తేజస్వి యాదవ్‌కు మద్దతు తెలిపారు. ఆ తర్వాత 23.2 శాతంతో ప్రశాంత్ కిశోర్ రెండో స్థానంలో నిలవగా, ప్రస్తుత ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కేవలం 15.9 శాతం మద్దతుతో మూడో స్థానానికి పరిమితం కావడం గమనార్హం. ఎన్నికల తేదీలు సమీపిస్తున్నా, రెండు ప్రధాన కూటముల్లోనూ సీట్ల పంపకాలపై ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. ఎన్డీఏలో జేడీయూ 102, బీజేపీ 101 స్థానాల్లో పోటీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) 45 సీట్లు డిమాండ్ చేస్తుండటంతో చర్చలు కొలిక్కి రావడం లేదు. ఈ సమస్యను పరిష్కరించేం దుకు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పాట్నా చేరుకుని నేతలతో సమావేశమయ్యారు. ఇక విపక్ష మహాఘట్ బంధన్‌లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఆర్జేడీ 135 నుంచి 140 స్థానాల్లో పోటీ చేయాలని భావిస్తుండగా, మిత్రపక్షమైన కాంగ్రెస్‌కు 50నుంచి 52 సీట్లు ఆఫర్ చేసింది. అయితే, కాంగ్రెస్ 70 సీట్లు కావాలని పట్టుబడుతోంది. గత ఎన్నికల్లో 70 స్థానాల్లో పోటీ చేసి కేవలం 19 సీట్లే గెలుచుకున్న నేపథ్యంలో, ఈసారి కాంగ్రెస్ డిమాండ్‌కు ఆర్జేడీ తలొగ్గడం లేదు. సీపీఐ (ఎంఎల్) కూడా తమకు కేటాయించిన సీట్లపై అసంతృప్తితో ఉన్నట్టు సమాచారం. బీహార్‌లోని మొత్తం 243 అసెం బ్లీ స్థానాలకు రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్టు ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించింది. నవంబర్ 6న తొలి విడత, నవంబర్ 11న రెండో విడత పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడిస్తారు. ఈ నేపథ్యంలో, య్వరలో సీట్ల సర్దుబాట్లు పూర్తి చేసుకుని అభ్యర్థులను ప్రకటించేందుకు పార్టీలు కసరత్తు ముమ్మరం చేశాయి.

## దగ్గుమందు మరణాలకు అధికారుల నిర్లక్ష్యమే కారణం: వెల్లడించిన కేంద్రం



**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** దగ్గుమందు మరణాలకు తమిళనాడు అధికారుల నిర్లక్ష్యమే కారణమని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ కంపెనీని ఇప్పటివరకు వారు ఒక్కసారి కూడా తనిఖీ చేయ లేదన్నాయి. దర్యాప్తులో భాగంగా కేంద్ర ఔషధ నియంత్రణ సంస్థ పలు వైఫల్యాలను గుర్తించినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. కోల్డ్‌రిఫ్ దగ్గుమందు వద్ద మధ్యప్రదేశ్‌లో 20 మందికిపైగా చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ దగ్గుమందును తమిళనాడులోని కాంచీ పురానికి చెందిన శ్రేసన్ ఫార్మా యూనిట్ తయారుచేసింది. మరణాల నేపథ్యంలో ఈ కంపెనీలో తనిఖీ చేయగా సిరప్‌లో 48.6శాతం డైఇథైలిన్ గ్లైకాల్ ఉందని తేలింది. ఇది అత్యంత విషపూ రితమైనదిగా అధికారులు పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కేంద్ర ఔషధ నియంత్రణ సంస్థ తన దర్యాప్తులో పలు లోపాలను గుర్తించినట్లు సమాచారం.

## సంక్షిప్తంగా..

### పోలీసు శిక్షణా కేంద్రంపై ఆత్మాహుతి దాడి: ఏడుగురు మృతి



**ఇస్లామాబాద్, అక్టోబరు 11:** దాయాది పాకిస్థాన్‌లో ఉగ్రమూక మరోసారి రెచ్చిపోయింది. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని ఓ పోలీసు శిక్షణా కేంద్రంపై ఆత్మాహుతి దాడికి పాల్పడింది. ఈ దాడిలో ఏడుగురు పోలీసులు మరణించారు. దాడి తర్వాత అక్కడ కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో ఆరుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. డేరా ఇస్మాయిల్ ఖాన్ జిల్లాలోని రట్టా కులాచి పోలీసు శిక్షణా పాఠశాలపై ఉగ్రవాదులు శుక్రవారం రాత్రి ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారు. పేలుడు పదార్థాలు నిండిన ట్రక్కు శిక్షణ పాఠశాల ప్రధాన ద్వారాన్ని ఢీకొట్టింది. ఈ దాడిలో ఏడుగురు భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. దాడికి ప్రతీకారంగా పోలీసులు ఆప్రాంతంలో కాల్పులు జరిపారు. ఈ ప్రతీకార కాల్పుల్లో తొలుత ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. అయితే, ఆ ప్రాంతంలో మరింత మంది ఉగ్రవాదులు నక్కి ఉన్నారన్న అనుమానంతో దాదాపు 5 గంటల పాటు భద్రతా సిబ్బంది ఆపరేషన్ చేపట్టింది. ఈ ఆపరేషన్‌లో మరో ముగ్గురు ఉగ్రవాదులు మరణించారు. ఇక ఈ ఘటనలో 13 మంది పోలీసులు కూడా గాయపడ్డారు.

## ముత్తాకి ప్రెస్‌మీట్‌కు అనుమతిలేని మహిళలు!

### తీవ్రస్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేసిన మహిళా జర్నలిస్టులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ మంత్రి ఆమిర్ ఖాన్ ముత్తఖీ ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశం తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఈ సమావేశానికి మహిళా జర్నలిస్టులను అనుమతించకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. ఈ ఘటనపై పెద్ద ఎత్తున దుమారం రేగడంతో భారత ప్రభుత్వం తాజాగా స్పందించింది. ఈ ప్రెస్ మీట్ నిర్వహణలో తమకు ఎలాంటి పాత్ర లేదని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఢిల్లీలోని ఆఫ్ఘన్ రాయబార కార్యాలయంలో ఈ మీడియా సమావేశం జరిగింది. అయితే, దీనికి మహిళా జర్నలిస్టులెవరినీ అనుమతించలేదు. కొంతమంది మహిళా రిపోర్టర్లను లోపలికి రాకుండా అడ్డుకున్నారని కూడా వార్తలు వచ్చాయి. దీంతో పలువురు జర్నలిస్టులు సోషల్ మీడియా వేదికగా తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. తామంతా నిబంధనల ప్రకారం డ్రెస్ కోడ్ పాటించినా అనుమతించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వివాదంపై భారత విదేశాంగ శాఖ వివరణనిచ్చింది. ముంబైలోని ఆఫ్ఘన్ కాన్సుల్ జనరల్ కార్యాలయం నుంచి ఢిల్లీలోని కొందరు జర్నలిస్టులను ఎంపిక చేసి ఆహ్వానాలు పంపారని తెలిపింది. ఆఫ్ఘన్ రాయబార కార్యాలయ ప్రాంగణం భారత ప్రభుత్వ పరిధిలోకి రాదని స్పష్టం చేసింది. మరోవైపు ఈ ఘటన రాజకీయ రంగు పులుముకుంది. మహిళా జర్నలిస్టులను అవమానించడంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రతిపక్షాలు ప్రశ్నించాయి. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీవాద్రా ఈ విషయంపై స్పందిస్తూ, ప్రధాని నరేంద్ర మోదీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశానికి గర్వకారణమైన మహిళలకు ఇలాంటి అవమానం జరగడం దారుణమని ఆమె అన్నారు. పర్యటనలో భాగంగా ఆఫ్ఘన్ మంత్రి ముత్తఖీ భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశమయ్యారు. వాణిజ్యం, అభివృద్ధి సహకారం వంటి అంశాలపై చర్చించారు. అయితే, ఆ తర్వాత జరిగిన మీడియా సమావేశానికి మాత్రం చాలా మంది జర్నలిస్టులకు సమాచారం ఇవ్వలేదు. కేవలం 1516 మందిని మాత్రమే ముంబై కాన్సులేట్‌కు చెందిన తాలిబన్ అధికారి ఇక్రముద్దీన్ కామిల్ స్వయంగా ఫోన్ చేసి పిలిచినట్లు తెలిసింది. ఇలా కొందరినే ఎంపిక చేసి పిలవడం, మహిళలను పూర్తిగా దూరం పెట్టడం పత్రికా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆఫ్ఘనిస్థాన్‌లో మహిళలపై తాలిబన్ల కఠిన ఆంక్షల నేపథ్యంలో ఢిల్లీలో జరిగిన ఈ ఘటన ప్రాధాన్యత సంతరించుకుంది.

## కాల్పుల విరమణ అమలుకు వచ్చిందన్న ఇజ్రాయెల్ మిలటరీ

**టెల్అవీవ్, అక్టోబరు 10 :** ఇజ్రాయెల్‌హమాస్‌ల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం శుక్రవారం నుంచి అమలులోకి వచ్చినట్టు ఇజ్రాయెల్ మిలిటరీ ప్రకటించింది. చర్చల్లో పేర్కొన్న విధంగా మోహరించిన తమ దళాలు వెనుదిరుగుతున్నట్టు ఐడీఈ ఎక్స్‌లో తెలిపింది. కాగా, సదరన్ కమాండ్‌లో మోహరించిన ఐడీఈ దళాలు మాత్రం కొనసాగుతూ ఏదైనా ముప్పు వస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంటాయని పేర్కొంది. ఇజ్రాయెల్ దాడులతో స్వస్థలాలను వీడిన పాలస్తీనీయులు తిరిగి వెనక్కి వస్తున్నారు. ఒప్పందంలో భాగంగా హమాస్‌కు 72 గంటల కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఆ డెడ్‌లైన్ లోగా హమాస్ తన వద్ద ఉన్న బందీలందరినీ ఇజ్రాయెల్‌కు అప్పగించాల్సి ఉంది. ప్రస్తుతం ఐడీఈ దళాల ఆధీనంలో 53 శాతం గాజా ప్రాంతం ఉంది. కాగా, హమాస్ చేతిలో ఉన్న బందీలందరూ సజీవంగానే ఉన్నారని భావిస్తున్నామని, వారిని సోమవారం మధ్యాహ్నం 12 గంటలలోగా అప్పగించాల్సి ఉందని ఇజ్రాయెల్ అధికారి పేర్కొన్నారు. ఇంతకు ముందు జరిగిన అప్పగింత రెడ్‌క్రాస్ చేతుల మీదుగా జరిగింది. ఒప్పందంలో భాగంగా 28 మంది బందీల మృతదేహాలను కూడా అప్పగించాల్సి ఉంది. అయితే దీనిని ఎప్పుడు చేస్తారన్న దానిపై స్పష్టత లేదు. అలాగే ఇజ్రాయెల్ జైళ్లలో జీవిత ఖైదును అనుభవిస్తున్న 250 మంది పాలస్తీనావాసులు, గాజా నుంచి 1700 మంది ఖైదీలను కూడా విడుదల చేయాల్సి ఉంది.

## అమేథిలో రాహుల్‌కు ఎదురైనట్లే రఘోపూర్‌లో తేజస్వికి తప్పదు

### జన్‌సురాజ్ పార్టీ అధినేత జోస్యం

**పాట్నా, అక్టోబరు 11:** కాంగ్రెస్ కంచుకోట అమేథీలో 2019లో రాహుల్ గాంధీకి ఎదురైన పరాభవం లాంటిదే, రాబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌కు కూడా తప్పదని జన్‌సురాజ్ పార్టీ అధినేత, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తేజస్వీ ప్రాతినిధ్యం వహిస్తున్న రఘోపూర్ నియోజకవర్గంలోనే ఈ ఎన్నికల్లో ఆయన అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని జోస్యం చెప్పారు. పాట్నాలోని రఘోపూర్‌లో తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన సందర్భంగా ప్రశాంత్ కిశోర్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్‌కు 15 ఏళ్లుగా కంచుకోటగా ఉన్న అమేథీలో రాహుల్ గాంధీ, బీజేపీ నేత స్మృతి ఇరానీ చేతిలో అవమానకర రీతిలో ఓడిపోయారు. ఇప్పుడు ఆర్జేడీకి, తేజస్వీ యాదవ్‌కు కూడా అదే గతి పడుతుందని స్పష్టం చేశారు. రఘోపూర్ నియోజకవర్గం దశాబ్దాలుగా లాలూ కుటుంబం ఆధిపత్యంలోఉందని ప్రశాంత్ కిశోర్ ఆరోపించారు. 1995, 2000లలో లాలూ ప్రసాద్ యాదవ్, 2005లో రబ్రీ దేవి, ఆ తర్వాత 2015, 2020లలో తేజస్వీ యాదవ్ ఇక్కడి నుంచే గెలిచారని గుర్తు చేశారు.

## అడవిపందులను చంపి తినేందుకు కేంద్రం అనుమతించాలి

### కేరళ మంత్రి ప్రసాద్ సంచలన వ్యాఖ్యలు



**తిరువనంతపురం, అక్టోబరు 11:** అడవి పందులు పంట పొలాలను నాశనం చేస్తున్నాయని, వాటి నుంచి పంటలను కాపాడాలని తన వద్దకు వచ్చిన గ్రామస్తులకు ఒక మంత్రి ఇచ్చిన సమాధానం వారిని ఆశ్చర్యానికి గురి చేసింది. ఆ అడవి పందులను చంపి తినడమే మార్గమని, మరో మార్గంలేదని ఆయన సూచించడంతో గ్రామస్తులు కంగుతిన్నారు. కేరళలోని పాలమేల్ గ్రామ పంచాయతీ నిర్వహించిన ఒక కార్యక్రమంలో కేరళ వ్యవసాయ మంత్రి పి.ప్రసాద్ పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో పంట పొలాలలో అడవి పందుల సమస్యను నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అక్కడి ప్రజలు కోరారు. స్పందించినమంత్రి, వాటిని చంపడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతించదన్నారు. కానీ, పంట నష్టాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే అడవి పందులను చంపడమే మార్గమని అన్నారు. అడవిపందులను చంపి తినేందుకు కేంద్రం ప్రజలకు అనుమతులు ఇవ్వాలని సూచించారు. ఇలా చేయడం ద్వారా అడవి పందుల సమస్యను వేగంగా పరిష్కరించి పంటలను కాపాడుకోగలమని అన్నారు.

## వికలాంగురాలిపై అత్యాచారం..నిందితుడి అరెస్టు



**కోల్‌కత్తా, అక్టోబరు 11:** పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో తాజాగా మరో వైద్య విద్యార్థినిపై అత్యాచారం జరిగిన ఘటన నుంచి తేరుకోకముందే ఇంకో ఘోరం చోటుచేసుకుంది. బెంగాల్ రాజధాని కోల్‌కతాలో వికలాంగు రాలిపై ఓ యువకుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. పోర్ట్ డివిజన్లోని నైదాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. బాధితురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా బృందాలుగా ఏర్పడి నిందితుడి కోసం గాలించారు. శనివారం ఉదయం నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు. అయితే నిందితుడి వివరాలను వెల్లడించేందుకు పోలీసులు నిరాకరించారు. అతడిని కోర్టులో హాజరుపర్చనున్నట్లు తెలిపారు. కాగా, గతంలో ఆర్జీకర్ మెడికల్ కాలేజీ, హాస్పిటల్‌లో వైద్యవిద్యార్థినిపై అత్యా చారం, హత్యఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఆ ఘటన తాలూకూ చేదు జ్ఞాపకాలను మరువకముందే తాజాగా ఒకే రోజు రెండు జరిగాయి. ఒకటి వికలాంగురాలిపై అత్యాచారం కాగా, మరొకటి ఒడిశా నుంచి వచ్చిన వైద్యవిద్యార్థినిపై అత్యాచారం. రెండో ఘటనపై కూడా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## లాహోర్‌లో అల్లర్లు:11 మంది మృతి



**ఇస్లామాబాద్, అక్టోబరు 11:** గాజాలో మరణాలు, ట్రంప్ శాంతి ప్రణాళికను నిరసిస్తూ తెహ్రీక్-ఇ-లబైక్ పాకిస్థాన్ (టిఎల్‌పి) కార్యకర్తలు గురువారంనుంచి పాకిస్థాలోని పలు ప్రాంతాల్లో ఆందోళనలు కొన సాగిస్తున్నారు. ఈ అల్లర్లలో పంజాబ్ పోలీసులు తమ 11 మంది కార్యకర్తలను హత్య చేసినట్లు ఆపార్టీ చీఫ్ సాద్‌రిజ్వి ఆరోపించారు. ఘర్షణల సమయంలో 24 మందికిపైగా కార్యకర్తలు గాయపడినట్లు పేర్కొన్నారు. వారిని ఆస్పత్రులకు తీసుకువెళ్తే వైద్యం చేయడానికి కూడా అక్కడి వైద్యులు నిరాకరిం చారన్నారు. తమ పార్టీ కార్యకర్తలపై పోలీసులు ఉద్దేశపూర్వకంగానే దాడులు చేస్తున్నారని సాద్ రిజ్వి ఆరోపించారు. శాంతియుతంగా చేపట్టిన నిరసనలను హింసాత్మకంగా అణచివేయాలని చూస్తున్నారన్నారు. ఎవరి ఆదేశాలతో తమపై కాల్పులు జరుపుతున్నారని పోలీసులను ప్రశ్నించారు. తన నివాసంపై దాడిచేసి తన తల్లిని, భార్యా పిల్లలను అదుపులోకి తీసుకున్నారని మండిపడ్డారు. గాజాలో మరణాలు, ట్రంప్ శాంతి ప్రణాళికను నిరసిస్తూ తెహ్రీక్-ఇ-లబైక్ పాకిస్థాన్ కార్యకర్తలు గురువారం పాక్‌లోని పలు ప్రాంతాల్లో నిరసనలు చేపట్టారు.

## అమెరికాలోని టెన్నెస్సీలో భారీ పేలుడు: 19 మంది గల్లంతు



**వాషింగ్టన్, అక్టోబరు 11:** అమెరికాలోని టెన్నస్సీ రాష్ట్రంలో భారీ పేలుడు సంభవించింది. స్థానిక మిలిటరీ యుద్ధ సామగ్రి ప్లాంట్‌లో ఒక్కసారిగా భారీపేలుడు జరగగా 19మందివరకు గల్లంతైనట్లు సమాచారం. పేలుడు దాటికి సమీపంలోని కార్లు చెల్లాచెదురయ్యాయి. చాలా కార్లు మంటల్లో దగ్ధమయ్యాయి. దీంతో ఆఅటవీప్రాంతమంతా దట్టంగా పొగ వ్యాపించింది. స్థానిక అక్యురేట్ ఎనర్జెటిక్‌సిస్టమ్స్ (ఎఇఎస్)అనే కంపెనీ ప్రాంగణంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. భారీపేలుడు జరిగినసమయంలో ఫ్యాక్టరీలో 19మంది కార్మికులు పనిచేస్తున్నట్లు సమాచారం. ప్రమాదతీవ్రతకు వారంతా గల్లంతయ్యారు. వీరిలో చాలా మంది చనిపోయి ఉంటారని భావిస్తున్నారు.

## నా తలరాత నాకు తెలుసు: డికె శివకుమార్



**బెంగళూరు, అక్టోబరు 11:** కర్ణాటకలో కొంతకాలంగా సిఎం మార్పుపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ ఏడాది చివర్లో ముఖ్యమంత్రి మార్పు ఉండవచ్చన్న కథనాలపై శనివారం డిప్యూటీ సిఎం డికె శివకుమార్ స్పందించారు. తనకేంతొందరలేదని, తన తలరాత ఏంటో తనకు తెలుసునని వ్యాఖ్యానించారు. కొన్ని మీడియా సంస్థలు వాస్తవాలను వక్రీకరిస్తున్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ముఖ్యమంత్రి పదవి చేపట్టాలనే ఆశ తన కు ఉందనేలా పరోక్షంగాబదులిచ్చారు. కర్ణాటక ప్రభుత్వంలో ప్రస్తుతం రెండున్నరేళ్లు పూర్తి చేసుకున్న 50శాతంమంది మంత్రులను తొలగించి, కొత్తవారికి అవకాశం ఇస్తారన్న కథనాలు వినిపిస్తున్నాయి.

## ఉత్తరకొరియాలో 'హ్వాస్వాంగ్ 20' క్షిపణి ప్రదర్శన

**ప్యాంగ్యాంగ్, అక్టోబరు 11:** అంతర్జాతీయంగా తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్నప్పటికీ తన సైనిక శక్తిని ప్రదర్శించడంలో ఉత్తర కొరియా వెనక్కి తగ్గడం లేదు. రష్యా, చైనా వంటి అగ్రరాజ్యాల మద్దతుతో మరింత ధీమాగా కనిపిస్తున్న ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్, తాజాగా అత్యంత శక్తిమంతమైన ఆయుధాన్ని ప్రపంచానికి పరిచయం చేశారు. అధికార వర్కర్స్ పార్టీ 80వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్యాంగ్యాంగ్‌లో భారీ స్థాయిలో నిర్వహించిన సైనిక కవాతులో ఈ ఆయుధ ప్రదర్శన చోటుచేసుకుంది. ఈ కార్యక్రమానికి రష్యా, చైనాలకు చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధులు హాజరుకావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భారీ సైనిక కవాతులో 'హ్వాసోంగ్20' అనే సరికొత్త ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని (ఐసీబీఎం) ఉత్తర కొరియా ప్రదర్శించింది.

# అన్నపర్రు బిసి హాస్టల్ విద్యార్థుల ఆరోగ్య స్థితిని తెలుసుకున్న సిఎం చంద్రబాబు

## ల్యాబ్ రిపోర్టుల ఆధారంగా చర్యలు తీసుకోవాలని ఆదేశం

**విజయవాడ, అక్టోబర్ 11,ప్రభాతవార్తప్రతినిధి:** గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం అన్నపర్రు బీసీ బాలుర హాస్టల్ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై మంత్రి సవిత, అధికారులతో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడారు. విద్యార్థుల అనారోగ్య కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం గుంటూరు జనరల్ ఆస్పత్రిలో 24 మంది విద్యార్థులు ఉన్నారని.. వీరిలో ఒక విద్యార్థికి ఇతర అనారోగ్య సమస్యలు కూడా ఉండడంతో ఐసీయూలో ఉంచి ప్రత్యేక వైద్యం అందిస్తున్నట్టు సీఎంకు అధికారులు వివరించారు. పెదనందిపాడు వైద్య శిబిరంలో చికిత్స పొందిన వారిలో ఇద్దరు మినహా అందరిని డిశ్చార్జ్ చేశామని తెలిపారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని సీఎం అడిగారు. విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని మంత్రి తెలిపారు. ఐసీయూలో ఉన్న ఓ విద్యార్థికి మెరుగైన చికిత్స అందిస్తున్నామని... అయితే నిపుణుల సూచనలతో ఆ విద్యార్థిని మంగళగిరి ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించినట్టు అధికారులు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పూర్తిగా మెరుగైన తర్వాతే ఆస్పత్రి నుంచి డిశ్చార్చ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అన్నపర్రు హాస్టల్లోని సౌకర్యాలు, ఆహారంలో నాణ్యత, మంచి నీటి సరఫరా వంటి అంశాలపై సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం అన్నపర్రు గ్రామంతో సహా హాస్టల్లో శానిటేషన్ కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి సవిత తెలిపారు. ఫుడ్ పాయిజన్ వల్ల ఈ ఘటన జరిగిందని వైద్యులు ప్రాథమికంగా చెప్పారని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. నీటి, ఆహార నమూనాలను పరీక్షల నిమిత్తం ల్యాబుకు పంపామని మంత్రి సవిత సీఎం దృష్టికి తెచ్చారు. ఆస్పత్రిలో ఉన్న విద్యార్థుల పరిస్థితిని తనకు ఎప్పటికప్పుడు వివరాలు తెలియజేయాలని మంత్రి, అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

ల్యాబ్ రిపోర్టుల ఆధారంగా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆస్పత్రిలో ఉన్న విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడేలా తాము చర్యలు తీసుకుంటున్నామని సీఎం భరోసా ఇచ్చారు.

# తిరుపతిలో ప్రమాదకరంగా గరుడవారధి

## - కనీస రక్షణచర్యలు తీసుకోని అధికారులు



**తిరుపతి,అక్టోబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** యాత్రా స్థలంగా ఖ్యాతిగడించిన తిరుపతినగరంలోని గరుఢవారధిపై ప్రమాదాలు చోటుచేసు కుంటున్నాయి. వరుసగా జరుగుతున్న ప్రమాదాలకు కారణాలను కనిపెట్టడంలో స్మార్ట్‌సిటీ అధికారులుగానీ, పోలీసు అధికారులుగానీ అక్కడ రక్షణ చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారు. తిరుచానూరుమార్గంలోని మార్కెట్‌యార్డు సమీపంలోనుండి తిరుమలకు వెళ్ళే మార్గంలో కపిలతీర్థం కూడలి సమీపం వరకు ఉన్న గరుఢ వారధి ఫ్లయిఓవర్‌పై తరచూ లక్ష్మీపురం కూడలిలో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు అదే ప్రాంతంలో 50వరకు ప్రమాదాలు జరగ్గా ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. శుక్రవారం నాటి ఘటనను పరిశీలిస్తే చంద్రగిరి మండలం కందులవారిపల్లికి చెందిన కనిష్క్(22),కొట్టాలకు చెందిన వాస్తవ్‌స ామినేని(19) ఇంజనీరింగ్ విద్యార్థులు బుల్లెట్ ను నడుపుతూ అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొన్నాడు. వారధిపై నుండి 30అడుగుల క్రిందపడటంతో సంఘటనాస్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. ఈ హృదయవిచారఘటనతో పోలీసులు కలచివేసింది. తిరుమలకు దేశం నలువైపుల నుండి వస్తున్న యాత్రికులకు నగరంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా, ఇబ్బందులు లేకుండా గరుఢవారధిపై యాత్రి కులు సాఫీగా సాగిపోయే వీలుంది. అయితే ఈ వారధిపై అమితమైన వేగంతో వాహనాలు వచ్చి ప్రమాదాలకు గురవుతూన్నాయి. వారధిపై వాహనాలు నడిపే సమయంలో అవగాహన లేకపోవడం, అతివేగం చివరకు ప్రాణాలు గాల్లో కలసిపోతున్నాయి. అలాగే తిరుపతి ఆర్టీసి బస్టాండ్ సమీపంలోని శ్రీనివాసం నుండి కపిలతీర్థం మార్గంవరకు ఉన్న ఈ వారధిపై కూడా తరచూ వాహనాలు వేగంతో దూసుకెళ్ళి అదుపుతప్పి బోల్తాపడటం, ద్విచక్రవాహన దారులు క్షతగాత్రులవడం, కార్లు ఢీకొనడం వంటివి జరుగుతున్నాయి. అయినా గరుడ వారధిపై ప్రమాదాల నియంత్రణకు పోలీసులు సిసి కెమెరాలు అమర్చడం, పోలీసులను నియమించడం చేయాల్సి ఉన్నా ఆ దిశగా ఆలోచన కూడా లేకపోతున్నారు .తోంది. దీంతో తరచూ తిరుమలకు ప్రముఖులు ఎవరైనా వచ్చిన సమయాల్లో వారధిపై రాకపోకలు నిలుపుదలచేస్తున్నారు. అంతేతప్ప జెట్‌వేగంతో దూసుకెళుతున్న వాహనదారులను పట్టుకుని అవగాహన కల్పించడంలో విఫలమయ్యారు. తిరుపతిలో గరుఢవారధికి ఇరువైపులా సేఫ్టీరైలింగ్స్, స్పీడ్ లిమిట్ కెమెరా గన్స్ ఏర్పాటు అవసరం ఎంతైనా ఉంది. ప్రమాదాలను నివారించడానికి ఇవీ తక్షణం ఏర్పాటు చేయాలని పలువురు నిపుణులు సూచిస్తున్నారు. గరుడవారధిపై నిబంధనలు పాటించేలా, వేగనియంత్రణ చేయాలని కాంట్రాక్టర్ నవీన్‌కుమార్‌రెడ్డి కోరారు. అంతేగాక వారధిపై సిసికెమెరాలు ఏర్పాటుఅవసరం ఉంది.

# రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో జగ్గయ్యపేట స్విమ్మర్ల ప్రభంజనం

## 38 స్వర్ణపతకాలు, 17 రజిత పతకాలు, 9 కాంస్య పతకాలు కైవసం చేసుకున్న క్రీడాకారులు




రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో అత్యంత ప్రతిభతో అత్యధిక పతకాలను కైవసం చేసుకున్న జగ్గయ్యపేట స్విమ్మర్స్

**జగ్గయ్యపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త** రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ టోర్నమెంట్స్ లో మరోకసారి ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట స్విమ్మర్లు ప్రతిభ ప్రదర్శించి అత్యధికంగా 64 పతకాలు కొల్లగొట్టారు. గుంటూరులో ఆదివారం రాత్రి పొద్దుపోయే వరకు జరిగిన 8వ మాష్టర్స్ స్విమ్మింగ్ చాంపియన్ షిప్ (ఇంటర్ డిస్ట్రిక్ట్ మాష్టర్స్ స్విమ్మింగ్ చాంపియన్‌షిప్)-2025 పోటీల్లో దివంగత జిడిఎంఎస్‌ఏ అధ్యక్షులు కెప శ్రీకాంత్‌రెడ్డి స్మృతికి అంకితం చేస్తూ ఏపిఎంఎస్‌ఏ అధ్యక్షులు ఐ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో అత్యంత ప్రతిభతో ఎన్టీఆర్ జిల్లా క్రీడాకారులు చాంపియన్‌షిప్‌ను కైవశం చేసుకున్నారు. ఆర్గనైజర్ యుగంధర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఎంపి శ్రీకృష్ణదేవరాయులు ఉదయం ఈపోటీలను ప్రారంభించగా రాత్రి జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ చీఫ్ జస్టిస్ ఎస్ హరినాథ్ విజేతలకు పతకాలు, సర్టిఫికెట్లు బహూకరించారు. ఈపోటీల్లో 11 మంది మహిళలు, 9 మంది పురుషులుపాల్గొని మొత్తం 64 పతకాలు కొల్లగొట్టి విజయదుందుభి మ్రోగించారు. 38 స్వర్ణపతకాలు, 17 రజిత పతకాలు, 9 కాంశ్య పతకాలు సాధించారు. డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు, కోచ్ పొట్టాబత్తిన పాండురంగారావు పురుషులకు, యువకోచ్ పి సందీప్ యువకులకు శిక్షణ ఇవ్వగా పాండురంగారావు సతీమణి స్టేట్ విన్నర్ లక్ష్మీ మహిళలకు శిక్షణిచ్చి వారు సైతం విజయకేతనం ఎగురవేసేందుకు విశేష పరిశ్రమచేశారు. అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్, టోర్నీ మేనేజర్ అన్నంనీడి కళ్యాణ్ విజేతల వివరాలను పత్రికలకు వెల్లడించారు. పోటీల్లో వయసుల వారి కేటగిరిలో, నాలుగు రకాల పోటీల్లో కస్తాల ఏసుమణి (+65) 4 సర్ణపతకాలు, భోగిరెడ్డి వనగాలక్ష్మీ (+60) 4 స్వర్ణపతకాలు, జంపాని శారద (+60), కోచ్ పొట్టాబత్తిన లక్ష్మీ (+55) 4 స్వర్ణపతకాలు, అలాగే యలదండి ఉమామహేశ్వరి (+55) 1 స్వర్ణం, 2 రజితాలు, ఏనుగుల సీతరావమ్మ (+50) 4 స్వర్ణపతకాలు, యన్నాకుల ఉషారాణి (+50) 2 స్వర్ణం, 3 రజితాలు, కూరపాటి సరితాదేవి (+40) 1 స్వర్ణం, 1 రజితం, 2 కాంస్యం, తుమ్మడపు నాగమణి (+45) 4 స్వర్ణపతకాలు, చిట్టిప్రోలు రాధ (+45) 1 స్వర్ణం, 2 రజితం, ఎండ్ల వెంకట్రావమ్మ (+40) 1 స్వర్ణం, 2 రజితాలు, గంజి మోహన్‌రావు (+70) 3 స్వర్ణం, 1 రజితం, యన్నాకుల రాంబాబు (+55) 1 స్వర్ణం, 1 రజితం,1 కాంస్యం, డాక్టర్ సామినేని దీపక్ (+45) 2 రజితం, కూచిపూడి శ్రీనివాస్ (+45) 2 రజితం, కొండ అశ్విని ప్రసాద్ (+35) 1 స్వర్ణం, 2 రజితం, కోజ గోపి (+30) 2 స్వర్ణం, 1 రజితం, 1 కాంస్యం, దిడ్డి కృష్ణ (+50) 1 రజితం, 2 కాంస్యం, గుంటుపల్లి సాయిభరత్ (+25) 1 స్వర్ణం, 2 రజిత పతకాలు సాధించారు. అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు స్విమ్మర్లకు ప్రయాణ సౌకర్యాలను సొంత ఖర్చుతో ఏర్పాటుచేశారు. కాగా విజేతలను జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, మాజీవిప్ సామినేని ఉదయభాను ఉన్నారు.

# దుర్గమ్మ ఆలయ చైర్మన్‌గా బొర్రా రాధాకృష్ణ

## - నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం



నూతన ధర్మకతృత్వమండలి ప్రమాణ స్వీకార దృశ్యం

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 11, ప్రభాతవార్త** అమ్మల గన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ వారి ఆలయానికి నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం శనివారం నిర్వహించారు. చైర్మన్‌గా బొర్రా రాధాకృష్ణ, సభ్యులుగా అవ్వారు శ్రీనివాసరావు, బడేటి ధర్మారావు, గూడపాటి వెంకట సరోజిని దేవి, జిబి నాగేశ్వరరావు, జి హరికృష్ణ, జింకా లక్ష్మిదేవి, మన్నె కళావతి, మోరు శ్రావణి, పనబాక మాలక్ష్మి, పెనుమత్స రాఘవరాజు, ఏలేశ్వరపు సుబ్రహ్మణ్యకుమార్, ఎస్ సరిత, టి రమాదేవి, తరిగొప్పల పార్వతిలతో పాటు ఎక్స్ అఫిషియో మెంబర్‌గా ఆలయ ప్రధాన అర్చకులు లింగంబొట్ల దుర్గాప్రసాద్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఇఓ వికె శీనా నాయక్ వారితో ప్రమాణ స్వీకారం చేయించారు.

మరో మెంబర్ పద్మావతి ఠాకూర్ వ్యక్తిగత కారణాలతో అందుబాటులో లేనందున మరో రెండు రోజుల్లో ప్రమాణ స్వీకారం చేస్తారని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. నూతన పాలకమండలికి మంత్రులు కొలుసు పార్ధసారధి, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య లు అభినందనలు తెలిపారు.

# మీ బిడ్డ ఆరోగ్య బాధ్యత మాది..

## అన్నపర్రు బిసి హాస్టల్ విద్యార్థి తల్లిదండ్రులకు మంత్రి ఎస్.సవిత భరోసా

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** మీ బిడ్డ ఆరోగ్య బాధ్యత మాది.. మీ బిడ్డ కోలుకునేలా మెరుగైన వైద్యమందిస్తాం.. అధైర్యపడొద్దు అంటూ ఎయిమ్స్ లో చికిత్స పొందుతున్న అన్నపర్రు బీసీ హాస్టల్ విద్యార్థి నరసింహారావు తల్లిదండ్రులకు రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి ఎస్.సవిత భరోసా ఇచ్చారు. జీజీహెచ్ లో చికిత్స పొందుతున్న బీసీ హాస్టల్ విద్యార్థి నరసింహకు మెరుగైన వైద్యం కోసం మంత్రి సవిత ఆదేశాలతో బీసీ సంక్షేమ శాఖాధికారులు శనివారం ఎయిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతున్న విద్యార్థిని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ కార్యదర్శి సత్యనారాయణతో కలిసి మంత్రి సవిత పరామర్శించారు. నరసింహా ఆరోగ్య పరిస్థితి, వైద్య సేవల గురించి అక్కడి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి తక్షణమే కోలుకునేలా వైద్య సేవలందించాలని మంత్రి సవిత తెలిపారు. ఎయిమ్స్ డైరెక్టర్ నటరాజన్ తోనూ మంత్రి సవిత ఫోన్లో మాట్లాడారు. మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. విద్యార్థి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడిందని ఆయన తెలిపారు. అక్కడే ఉన్నవిద్యార్థి తల్లిదండ్రులు గురవయ్య, సుజాతను మంత్రి పరామర్శిస్తూ ఓదార్చారు. మీ బిడ్డకు మెరుగైన వైద్యం అందిస్తాం... మీ బిడ్డ ఆరోగ్య బాధ్యత మాది,అధైర్యపడొద్దు అంటూ భరోసా ఇచ్చారు. విద్యార్థి ఆరోగ్యం మెరుగుపడే వరకూ ఆసుపత్రిలోనే బీసీ సంక్షేమ శాఖాధికారులు ఉండాలని మంత్రి సవిత ఆదేశించారు. మంత్రి సవిత వెంట జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి మయూరి, ఇతర అధికారులు ఉన్నారు.

# గిరిజన కుటుంబాలను ఆదుకుంటాం: ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

**కొడవలూరు,(నెల్లూరు) అక్టోబర్ 11 ప్రభాతవార్త:** మండలంలోని నార్త్ రాజుపాలెం వినాయక కాలనీలో అగ్ని ప్రమాదానికి నాలుగు పూరి గుడిసెలు దగ్గమైనాయి. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని బాధ్యతలను ఆరా తీశారు. బాధ్యత ఒక్కో కుటుంబాలనికి నిత్యవసర సరుకులు, 25 వేల రూపాయలు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలోనే ఇళ్ల స్థలం కల్పించి ఇల్లు నిర్మాణం చేసే విధంగా జిల్లా కలెక్టర్ తో మాట్లాడడం జరుగుతుందని 12 కుటుంబాలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాకు వెంకటేశ్వర నాయుడు, తహశీ ల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి, ఎంపీడీవో సుబ్బారావు, టిడిపి నాయకులు మంచి మంది పాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, కర్కట మల్లికార్జున్,

తువ్వారా ప్రవీణ్ కుమార్ , పోలంరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, గరికపాటి రాజేంద్ర,పార్టీ యువ నాయకులు బండి కిరణ్ కుమార్, విద్యుత్ శాఖ ఏఈ రాములు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ మద్యం నివారణకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్

## - కాసుల కక్కుర్తితో కల్తీకి తెరలేపిందే జగన్ రెడ్డి - కల్తీ మద్యం కేసులో ఎవరున్నా, ఎంతటి వారున్నా వదిలిపెట్టం : మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కల్తీ మద్యం గురించి వైసీపీ నేతలు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఎద్దేవా చేశారు. విజయవాడలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో పత్రికా సమావేశం నిర్వహించారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లా మొకలకలచెరువులో కల్తీ మద్యం దొరకడం వాస్తవం. ఆ కేసును క్షుణ్ణంగా విచారిస్తున్నాం. 23 మంది నిందితులుగా గుర్తించాం. 14 మందిని ఇప్పటికే అరెస్టు చేశాం. ప్రధాన సూత్రధారి జనార్ధన్ రావును కూడా గన్నవరం విమానాశ్రయంలో అరెస్టు చేశాం. భవానీపురంలో మరో కేసును గుర్తించాం. అక్కడ 12 మందిని నిందితులుగా గుర్తించి 5 గురిని అరెస్ట్ చేశాం. నలుగురికి పీటీ వారెంట్ ఇచ్చాం. జయచంద్రారెడ్డి పాత్ర కూడా ఉందని తేలింది. అందుకే అతని కోసం గాలిస్తున్నాం. ఈ స్కాం మొత్తాన్ని నాలుగు టీములుగా విడిపోయి కేసు విచారణ చేస్తున్నాం. హైదరాబాద్, బెంగళూరు సహా పలు ప్రాంతాల్లో ఆయా బృందాలు తిరిగి నిందితులను గుర్తించే పనిలో ఉన్నాయి. జయచంద్రారెడ్డి కల్తీ మద్యం కేసులో ఉన్నాడని తెలియగానే తెలుగుదేశం పార్టీ నుండి సస్పెండ్ చేశాం. తెనాలికి చెందిన వైసీపీ బూత్ కన్వీనర్ ఇదే స్కాంలో ఉంటే ఎందుకు సస్పెండ్ చేయలేదో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. కాకాణి గోవర్ధన్ రెడ్డి, మల్లాది విష్ణు లాంటి వారు తమ కల్తీ మద్యంతో ఎంతో మంది ప్రాణాలు తీశారు. వారిని సస్పెండ్ చేయకపోగా పదవులివ్వడమే జగన్ రెడ్డి నైతికతా అని ప్రశ్నించారు. కల్తీ మద్యాన్ని ప్రజలెవరైనా గుర్తించే విధంగా అప్లాట్స్యా ప్ రూపొందించాం. బాటిల్ పై ఉండే క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ బాటిల్‌కు చెందిన ప్రతి సమాచారం తెలుసుకోవచ్చు. తయారైన చోటు, బ్యాచ్, డిపో, ఏ షాపుకు చేరింది అనే ప్రతి వివరాలు తెలుసుకునే వెసులుబాటు కల్పించాం. కల్తీ వ్యాపారం చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షి ంచబోం. ఒక బాటిల్ వస్తే అది ఎక్కడ తయారైంది, ఏ షాపుకు చేరిందనే ప్రతి వివరాలు ట్రాక్ చేస్తున్నాం. గత ఐదేళ్ళ ట్రాక్ అండ్ ట్రేస్ విధానాన్ని జగన్ రెడ్డి నాశనం చేశారు. కూటమి వచ్చాక ఎక్సైజ్ వ్యవస్థ మొత్తాన్ని ప్రక్షాళన చేశాం. ఎక్సైజ్ శాఖ మెరుగైన పనితీరు కారణంగానే ఈ రెండు చోట్ల కల్తీ మద్యాన్ని గుర్తించాం సేల్స్ ఎప్పటికప్పుడు మానిటర్ చేయడం కారణంగానే ఈ రోజు ఈ స్కాం బయటపడింది. గత ఐదేళ్ళ.. సరిహద్దుల్లో అక్రమ మద్యం రవాణా చాలా ఎక్కువగా ఉండేది. పొరుగు రాష్ట్రాల కంటే ఇక్కడ ఎక్కువ ధరలు ఉండడంతో.. అక్రమంగా రవాణా చేశారు. నేడు ధరలు సమానం చేయడంతో పాటుగా, క్వాలిటీ మద్యాన్ని అందించడంతో అక్రమ రవాణా దాదాపు నిర్మూలించాం. ఇప్పటికీ చాలా రాష్ట్రాల్లో ఈఎన్‌ఏ, రెక్టిఫైడ్ స్పిరిట్ అమల్లో ఉంది. కానీ, మన రాష్ట్రంలో ఇలాంటి కల్తీ లేకుండా చూస్తున్నాం. నవోదయం 2.0 ద్వారా నాటు సారాను పూర్తిగా నిర్మూలించాం. 21 జిల్లాలను ఇప్పటికే సారా రహిత జిల్లాలుగా మార్చాం. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే ప్రతి బాటిల్‌ను 13 సార్లు పరీక్షి స్తున్నాం. డిపోల నుండి షాపులకు చేరిన తర్వాత కూడా పరీక్షి స్తున్నాం. అత్యంత పారదర్శకంగా మద్యం విధానాన్ని అమలు చేస్తూ, ప్రజల కోసం పని చేస్తుంటే.. జగన్ రెడ్డి ప్రభుత్వంపై బురద జల్లడమే పనిగా పెట్టుకున్నాడు. గత ఐదేళ్ల ప్రభుత్వ మద్యం షాపుల ద్వారా పారదర్శకంగా మద్యం అమ్మామని చెబుతున్నారు. అప్పటి వరకు ఉన్న మల్టీ నేషనల్ బ్రాండ్లు 2019 తర్వాత రాష్ట్రంలో ఎందుకు లేకుండా పోయాయి.? ప్రపంచంలో ఎక్కడా కనీ వినీ ఎరుగని బ్రాండ్లు ఎలా వచ్చాయి? ప్రభుత్వ షాపుల పేరుతో తన వారికి ప్రభుత్వ ఖజానాను దోచిపెట్టారు. రవాణా మొత్తాన్ని తమ వారి చేతుల్లో పెట్టారు. రాష్ట్రంలోని మద్యం వ్యాపారం మొత్తాన్ని సిండికేట్ చేసిన జగన్ రెడ్డి మద్యం గురించి

# కల్తీ మద్యంపై సిబిఐ విచారణకు డిమాండ్

## మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

**నెల్లూరు రూరల్,అక్టోబర్ 11 ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా వైయస్సా ర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సా ర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి స్ట్రోలింగ్ పాయింట్స్ రాష్ట్రంలో అక్రమ సంపాదన కోసం నకిలీ మద్యం తయారీ ప్రారంభించారు.అమాయక ప్రజల ప్రాణాలు హరించే హక్కు కూటమి ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారు. ఈ నకిలీ మద్యం తయారీ సీఎం చంద్రబాబు సొంత జిల్లాలో జరిగింది. కుటీర పరిశ్రమలాగా నకిలీ మద్యాన్ని తయారీ చేపట్టారు. నకిలీ మద్యం బాగోతం బయట పడ్డాక కొత్త డ్రామాలకు తెరలేపుతున్నారు.ఈ మాఫియా కేవలం మూడు నాలుగు ప్రాంతాలకే పరిమితం కాలేదు అనే అనుమానాలు వున్నాయి. అసలు మద్యం బాటిల్స్ ను పోలినట్లుగా తయారీ చేయడం వెనుక అధికార పెద్దల హస్తం వుంది.ఇలాంటి మాఫియా పనులులో టిడిపీ ప్రభుత్వం ఆరితేరిపోయింది.జయచంద్రరెడ్డి టిడిపీ ఎమ్మెల్యేఅభ్యర్థి నేటికి తంబళ్లపల్లె ఇన్చార్జ్ ఈ మాఫియాలో మరో ముగ్గురు కట్టా సురేంద్ర నాయుడు, జనార్ధన్ రావ్ చంద్రబాబు, లోకేష్ లతో సత్సంబంధాలు లేవా...మా హయాంలో ప్రభుత్వమే మద్యం షాపులు నడిచాయిక్యూఆర్ కోడ్ ద్వారా నాణ్యమైన మద్యం అమ్మకాలు జరిపాముఅలాంటిది అక్రమ మద్యం కుంభకోణం మోపో మా వారిని జైలు పాలు చేశారు నేడు పట్టుబడ్డ వారు మా పార్టీ వారు కాదని వాదిస్తున్నారు దొంగ దొరికితే వైసిపీ కోవర్టు అంటూ డ్రామాలు ఆడటం పరిపాటిగా మారిందిచంద్రబాబు నాయుడు నోటిలో రానురాను అబద్దాలు మితిమీరిపోయాయి .జయచంద్ర వైసిపీ కోవర్ట్ అంటే ఎలా టికెట్ ఇచ్చాడో సమాధానం చెప్పాలి నేడు మీ పార్టీలో ఎమ్మెల్యేలు, మంత్రిలుగా వున్న మా పార్టీ నుండి వచ్చిన వారు అందరూ కోవర్టులేనా..? తప్పు చేసి దొరికిపోతే ఏదో ఒక డైవర్షన్ పాలిటిక్స్ చేయడంఏపిలోని ఇబ్రహీంపట్నం, ఏలూరు, అనకాపల్లిలో కూడా నకిలీ మద్యం తయారీకి ఆఫ్రికాకి లింకేంటి..రాష్ట్రంలో బెల్ట్ షాపులపై ఎక్కడా చర్యలు లేవు బెల్ట్ షాపులు నడుస్తున్నది టిడిపీ నేతల కనుసన్నల్లోప్రతి నియోజకవర్గంలో నకిలీ మద్యం యూనిట్స్ వున్నాయి.. మా వారిపై అక్రమ మద్యం కేసు పెట్టి ఆధారాలు లేకుండా కోర్టుల చుట్టూ తిరుగుతున్నారునకిలీ మద్యం తయారీ పై ఎందుకు సిబిఐ ఎంక్వరీ వేయడం లేదు నెల్లూరులో నిజాలను ప్రచురించిన సాక్షి పేపర్ పై అక్రమ కేసులు మోపారు కలిగిరి సాక్షి రిపోర్టర్ ఇంటిపై ఎక్సైజ్ దాడులు చేయించారు.


# బాలికా విద్య, సాధికారతకు సమష్టిగా కృషిచేద్దాం

## డి ఆర్వో ఎం. లక్ష్మీ నరసింహం

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** వివక్ష అనే దానికి తావులేకుండా బాలికలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే సమాజం పురోగతి సాధిస్తుందని, బాలికా విద్య, హక్కుల పరిరక్షణకు సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందని డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం అన్నారు.అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా శనివారం శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ రైట్స్ అడ్వొకసీ ఫౌండేషన్ (సీఆం ఏఎఫ్) ఆధ్వర్యంలో భాగస్వామ్య పక్షాలకు ప్రత్యేక వర్క్‌షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఆర్వో లక్ష్మీ నరసింహం మాట్లాడుతూ బాలికా విద్య, ఆరోగ్యం, హక్కుల పరిరక్షణ; సామాజిక వివక్షను రూపుమాపడం, బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయడం తదితరాల్లో సమన్వయ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని కోరారు. గ్రామ స్థాయిలో బాలల సంక్షేమం, భద్రతా కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. బాలికల హక్కులతో పాటు ఆధునిక సాంకేతిక ప్రపంచంలో ఎదురవుతున్న సవాళ్లపై విద్యా సంస్థల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 18వ తేదీ వరకు వివిధ రకాల పోటీలు కూడా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో అతిథులు అంతర్జాతీయ బాలికా దినోత్సవ

# జొన్నవాడ కామాక్షితాయి ట్రస్టు బోర్డు ప్రమాణస్వీకారం

**బుచ్చి (నెల్లూరు)అక్టోబర్ 11 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్ధానం ట్రస్టు బోర్డు ప్రమాణ స్వీకారం ఎం వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సమక్షంలో అట్టహాసంగా జరిగింది. వేమిరెడ్డి దంపతులకు ఆలయ పాలక వర్గ సభ్యులు, వేదపండితులు మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. స్వామి,అమ్మ వారిని దర్శించుకున్న తరువాత ప్రమాణస్వీకారం నిర్వహించారు.మొదట ట్రస్టు బోర్డు చైర్మన్‌గా తిరుమూరు అశోక్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు.అనంతరం ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతు జొన్నవాడ శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్ధానం ట్రస్టు బోర్డు చైర్మన్ కావాలన్నా,పాలక మండలి సభ్యులు కావాలన్నా పూర్వ జన్మ సుకృతం అని అన్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,నేను ఎంపిగా శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి ఆశీస్సులతో గెలివడం జరిగిందని చెప్పారు. నూతన పాలక మండలి సభ్యులు కామాక్షితాయి దేవస్ధానం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.



అనంతరం పాలక మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు జొన్నవాడ కామాక్షితాయి ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిచానని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహాయ సహకారాలతో టెంపుల్ టూరిజం కార్యక్రమంలో భాగంగా జొన్నవాడ శ్రీకామాక్షితాయి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత ట్రస్టు బోర్డు చేతులో ఉందని ఆమె సూచించారు. నిస్వార్ధంగా సేవ చేస్తు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అనంతరం రాష్ట్ర బిజెపి నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి మాట్లాడుతు కూటమి ప్రభుత్వం హాయంలో ఆలయాలు పవిత్రతో విరాజిల్లుతున్నాయని అన్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అనుభవజ్ఞుల కన్నా నియోజక అభివృద్ధి బాగా చేస్తున్నారని అభినందించారు.

దాతృత్వానికి,దైవభక్తికి నిదర్శనం వేమిరెడ్డి దంపతులు : కమలాకర్‌రెడ్డి

# ఉపాధ్యాయుల రెగ్యులరైజ్ హామీ అమలు జరపాలి

## : రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**అమరావతి, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** అధికారంలోకి వచ్చిన వెంటనే రెగ్యులర్ ఉపాధ్యాయులుగా చేస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందనీ శనివారం ధర్నా చౌక్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చాలాసార్లు రెగ్యులర్ చేయాలని



ధర్నాలో పాల్గొన్న ఉపాధ్యాయులు

అధికారులను కలసి వినతి పత్రాలు సమర్పించటం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్ కలవడం జరిగింది. 20 సంవత్సరాలుగా కాంట్రాక్టు ఉద్యోగస్తులుగా పని చేస్తున్న మేము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని, కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు జరపాలని విజ్ఞాపన సభ ద్వారా ప్రభుత్వాన్ని అర్థిస్తున్నామని, నష్టపడిన మమ్ములను రెగ్యులర్ చేసి, ఉద్యోగ కాలపరిమితి వయస్సు 60 నుండి 62 సంవత్సరాలకి పొడిగించాలని, ఏడాదికి 11 నెలల జీతం మాత్రమే ఇస్తున్నారని ఒక నెల సెలవు జీతం కూడా కలిపి 12 నెలల జీతం ఇవ్వాలనీ, 4072 మంది ఉపాధ్యాయుల్లో రిటైర్మెంట్ అయినన వారికి కనీసం 20 వేల పెన్షన్, అందరికీ హెల్త్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## పెదపాలపర్రు గంగాసమేత మల్లేశ్వర స్వామి దేవస్థానం అర్చక నివాస గృహప్రవేశం

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** గంగాసమేత మల్లేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి రూ.17 లక్షలు గ్రామస్తుల భక్తి, శివ శంకర నామ స్మరణతో ఘనంగా అర్చక నివాస గృహం ప్రారంభం శనివారం ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలం పెదపాలపర్రు గ్రామానికి శుభదినంగా నిలిచింది. గ్రామంలోని పురాతనమైన, పవిత్రమైన శ్రీ గంగాసమేత మల్లేశ్వర స్వామి దేవస్థానం అర్చక నివాస గృహప్రవేశం కార్యక్రమం గ్రామస్తులందరి భక్తి, ఆనందాల మధ్య ఘనంగా జరిగింది. ఈ పుణ్యకార్యానికి ప్రధాన కర్తగా గన్నమనేని హరి రామ కృష్ణ ప్రసాద్, దయాళ్ ప్యారి దంపతులు నిలిచారు. వీరు తమ తల్లిదండ్రులు కీర్తిశేషులు గన్నమనేని భాస్కరరావు సీతారావమ్మ స్మారకార్థంగా ఈ భవన నిర్మాణానికి రూ.17 లక్షలు విరాళంగా అందించారు. ఈ నిర్మాణం వారి దాతృత్వానికి చిహ్నం .

## రాష్ట్రంలో జాతీయ ఆయుర్వేద ఇన్‌స్టిట్యూట్‌ను ఏర్పాటు చేయండి

### కేంద్రమంత్రికి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జాతీయ స్థాయి ఆయుర్వేద ఇనిస్టిట్యూట్(ఏఐఐఏ)ను మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ విజ్ఞప్తి చేశారు. 2030 నాటికి దేశంలో 10 ఆల్ ఇండియా ఆయుర్వేద ఇనిస్టిట్యూట్లను నెల కొల్పాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని.. అందులో ఒకటి తెలంగాణలో ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర ఆయుష్, ఆరోగ్యశాఖ మంత్రి ప్రతాప్‌రావు జాదవ్‌కి మంత్రి దామోదర్ రాజనర్సింహ లేఖ రాశారు. తెలంగాణ అడవుల్లో అద్భుతమైన ఆయుర్వేద సంపద ఉన్నదని, మెడిసినల్ వాల్యూస్ ఉన్న మూలికలు, మొక్కల జాతులు ఉన్నాయని మంత్రి లేఖలో పేర్కొన్నారు.

రాష్ట్రంలో సాంప్రదాయ ఆయుర్వేద వైద్య విధానాలను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇటీవలే సుమారు 800 మంది యోగా ఇన్‌స్ట్రక్టర్లను నియమించామని తెలిపారు. ఆయుష్ హాస్పిటళ్లను బలోపేతం చేస్తున్నామని లేఖలో స్పష్టం చేశారు. రాష్ట్రంలో వందల సంవత్సరాలుగా ఆయుష్ వైద్య విధానాలకు మంచి ప్రాచుర్యం ఉన్నదని, ఇక్కడి ప్రజలు ఆయుష్ వైద్య సేవలను కూడా వినియోగించుకుంటున్నారని మంత్రి పేర్కొన్నారు. కేంద్రం ఏర్పాటు చేయబోయే ఆయుర్వేద ఇనిస్టిట్యూట్స్‌లో ఒకటి తెలంగాణకు కేటాయించాలని, అవసరమైన భూమి, ఇతర వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి కేంద్రానికి రాసిన లేఖలో వివరించారు. తెలంగాణ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ, ఆయుష్ డైరెక్టర్ శ్రీకాంత్‌బాబు శనివారం హైదరాబాద్‌కు వచ్చిన కేంద్రమంత్రి ప్రతాప్ రావుజాదవ్‌ని కలిసి మంత్రి రాసిన లేఖను అందజేశారు.

## బిజెపి మండల అధ్యక్షుడు ఆత్మహత్యకు కారకులైన 13 మందిపై కేసు నమోదు

### ఎస్ఐ కోటేశ్వర్‌పై బదలీ వేటు

**వేమనపల్లి, అక్టోబరు 11, ప్రభాతవార్త:** మంచిర్యాల జిల్లాలోని వేమనపల్లి బిజెపి మండల అధ్యక్షుడు ఆత్మహత్య కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. అట్రాసిటీ కేసు, రాజకీయ వేధింపులు ఆరోపణలపై మనస్తాపంతో ఏట మధుకర్ శుక్ర వారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు కారకులపై చర్యలు తీసుకోవాలని కుటుంబసభ్యులు, బిజెపి, బిఆర్ఎస్ నాయకులు, కుల సంఘాల నాయకులు మృతదేహంతో నిన్నరాత్రి ధర్నా చేయగా ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. మంచిర్యాల ఎసిపి ప్రకాష్, బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ చేరుకొని ఆత్మహత్యకు గల కాలకులపై చర్యతీసుకుంటామని తెలపడంతో ఆందోళన విరమించి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం చెన్నూరు తరలించారు. మృతుడి సోదరుడు రవికుమార్ ఫిర్యాదు మేరకు శనివారం మృతికి కారకులైన 13 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

ఏ1 ఆర్ సంతోష్‌కుమార్, ఏ2 గాలి మధు, ఏ3 చింతకింది కమల, ఏ4 చెన్నూరు సమ్మయ్య, ఏ5 సయ్యద్ షాబిర్ అలీ, ఏ6 మంత్రి రమేష్, ఏ7 జడగల్ల శారద, ఏ8 అద్దరపల్లి రాజేశ్వరి, ఏ9 మానపల్లి ప్రమీల, ఏ10 జంపం మారక్క, ఏ11 కొండపల్లి లక్ష్మి, ఏ12 మానపల్లి మల్లేష్, ఏ13 నాయన శైలజ కాగా కేసు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన నీల్వాయి ఎస్సై కోటేశ్వర్‌ను ఉన్నతా ధికారులు బదలీ చేశారు. మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, సిర్పూర్ ఎమ్మె ల్యే పాల్వాయి హరీశ్‌బాబు, ఇరువురు ఏట మధుకర్ పాడె మోశారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, దుర్గం అశోక్, బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మహిళ అత్యాచారానికి గురైన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

## చెట్టుకు కట్టేసి మహిళపై అత్యాచారం

**కొల్చారం, అక్టోబరు 11, ప్రభాతవార్త:** గుర్తుతెలియని వ్యక్తులు ఒక గిరిజన మహిళపై అత్యాచారానికి పాల్పడిన ఘటన కొల్చారం మండలం ఏడు పాయల వెళ్లే రహదారి పక్కన చోటుచేసుకుంది. కొల్చారం పోలీసుల కథనం ప్రకారం.. మెదక్ మండలం రాళ్లమడుగు పంచాయతీ పరిధిలోని జానకంపల్లి సంగాయిగూడ తండా కు చెందిన గిరిజన మహిళ పోతంశెట్టిపల్లి టీ జంక్షన్ నుండి ఏడుపాయలకు వెళ్లే రహదారిలో ఉన్న గాలి అనిల్‌కుమార్ ఖాళీస్థలం వెనక భాగంలో ఉన్న చెట్లకు కట్టేసి అత్యాచారానికి పాల్పడ్డారు. విషయం తెలిసిన కొల్చారం పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకొని మహిళను మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలాన్ని మెదక్ డిఎస్పీ ప్రసన్నకుమార్, రూరల్ సీఐ జార్జ్, కొల్చారం ఎస్సై మోహినుద్దీన్ సందర్శించారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

### ఎంచగూడెంలో విషాదం..

## ఇద్దరు చిన్నారులు బావిలో పడి మృతి

**కొత్తగూడ అక్టోబరు 11, ప్రభాతవార్త :** మండలంలోని ఎంచగూడెం గ్రామంలో ఇద్దరు పిల్లలు మృతి చెందడంతో విషాదం చోటుచేసుకుంది. దసరా పండగ సందర్భంగా ఎంచగూడ గ్రామానికి చెందిన ఇటికాల నర్సయ్య స్వాతి దంపతుల కుమారుడు రిథిక్ (10) నర్సయ్య సోదరి అనిత శ్రీనివాస్ దంపతుల కుమారుడు జతిన్(9) అమ్మమ్మ ఇంటికి వచ్చాడు. కుటుంబ సభ్యులు అందరు వారి బంధువులు చనిపోవడంతో వేరే గ్రామానికి వెళ్లారు. వీరు ఇద్దరు ఇంటివద్ద ఉన్నారు. ఇంటి పక్కనేఉన్న వ్యవసాయ బావి వద్ద బహిర్భూమి కి వెళ్లిన చిన్నారులు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందారు. బావి వద్ద చెప్పులు బట్టలు ఉండ డంతో గ్రామస్తులు వెతకడంతో ఇటికాల రితిక్ అనే బాలుడి మృతదేహం లభ్య మైంది. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై రాజ్‌కుమార్ స్వయంగా రంగంలోకిదిగి గ్రామస్తుల సహాయంతో మరో బాలుడు జతిన్ మృతదేహం కూడా లభ్యమైంది. ఇద్దరు చిన్నారులు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు.

## రూ.1.3 లక్షల కోట్లు పెరిగిన స్థూల ఉత్పత్తి

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణ స్థూల ఉత్పత్తిలోఏడాదిలో రూ.1.3 లక్షల కోట్లు వద్ధి రేటు నమోదైంది. దీంతో తెలంగాణ తలసరి స్థూల ఉత్పత్తి రూ.3.79 లక్షలకు చేరుకుంది. రిజర్వ్ బ్యాంక్ గణాంకాల ప్రకారం 2023-24లో రాష్ట్ర స్థూల ఉత్పత్తి రూ.13,22,808 కోట్లు కాగా, ఏడాది కాలంలో రూ.1.3 లక్షల కోట్లు పెరిగి అది 2024-25కు రూ.14,56,837 కోట్లుగా రికార్డయింది. 2024-25లో రూ.3,79,751 గా తలసరి స్థూల ఉత్పత్తి నమోదు కాగా, ఇది 2023-24తో పోలిస్తే రూ.33 వేలు పెరిగిందని వెల్లడించింది. తెలంగాణ ఏర్పాటైన ఏడాది 2014-15లో తలసరి స్థూల ఉత్పత్తి రూ.1,24,104 కాగా, ఇప్పుడు మూడురెట్లు కంటే ఎక్కువ పెరుగుదల చోటుచేసుకుంది. పదేళ్లలో రూ. 2.55 లక్షలు పెరిగింది. ఇక రాష్ట్ర స్థూల ఉత్పత్తి గణాంకాలు కూడా ఇదే నిష్పత్తిలో పెరిగాయి. రాష్ట్రం ఏర్పాటైన ఏడాది తెలంగాణ స్థూల ఉత్పత్తి.

## 'స్థానికం' ఆగినా సంస్థాగత బలోపేతానికి కసరత్తు

> ఖమ్మం జిల్లాలో పర్యటించిన ఏఐసిసి పరిశీలకుడు మహేంద్రన్
>
> కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్లలో డిసిసి పట్టు కోసం ఔత్సాహికుల పోటీ

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌పై హైకోర్టు స్టే విధించడంతో నిలిచిపోవడంతోడిసిసి అధ్యక్షుల నియామకం దిశగా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం కసరత్తు చేస్తోంది. నాలుగు జిల్లాల పరిధిలో ఒకట్రెండు రోజుల్లో అభిప్రాయ సేకరణ ప్రారంభమవనుంది. ఏఐసిసి నియమించిన 22 మంది ప్రతి నిధులు వారికి కేటాయించిన తెలంగాణ జిల్లాల్లో పర్య టించి ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలవను న్నారు. పార్టీ సీనియర్ నాయకుల మనోభావాలను కూడా తెలుసుకోనున్నారు. ఆశావహుల సమాచారం సేకరించి వారు పార్టీకి అందించిన సేవ, గత రాజకీయ అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోనున్నారు.2023లో శాసనసభ ఎన్నికలు జరిగి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి డిసిసిలకు కొత్త అధ్యక్షులను నియమించాలనే ప్రతిపాదనలు వచ్చాయి. తెలంగాణలో ప్రస్తుతం అనేక జిల్లాల డిసిసి ల అధ్యక్షులు గత ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా గెలిచారు. వీరు అటు నియోజకవర్గ అభివృద్ధి.. ఇటు పార్టీ కార్యకలాపాలతో తీరిక లేకుండా ఉంటున్నారు. వీరి స్థానం లో వేరేవారికి పూర్తి బాధ్యతలు అప్పగిస్తే బాగుంటుందని ఎఐసిసి వ్యవహారాల రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ భావిస్తున్నారు. తెలంగాణలో పలు నియోజకవర్గంలో ఆమె పాదయాత్ర చేపట్టిన సందర్భంలో నాయకుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టగా చాలామంది కొత్తవారిని నియమించాలని విన్నవించారు.ఈ మేరకు ఇప్పటికే తమకు కేటాయించిన జిల్లాలకు చేరుకున్న అబ్జర్వర్ల కమిటీ పిసిసి కమిటీ సభ్యులతో కలిసి డిసిసిల విషయంలో ఆశావహుల నుంచి దరఖాస్తులు, జిల్లా నాయకుల అభిప్రాయాలను సేకరిస్తోంది. వారం రోజులపాటు ఈ పర్యటనలు కొనసాగ నున్నాయి.రాబోయే రోజుల్లో పార్టీలో డీసీసీలతే కీలక పాత్ర కాబోతోందని ఏఐసీసీ ఇప్పటికే ప్రకటించింది. స్థానిక ఎన్నికలు, ఎమ్మెల్యేల అభ్యర్థుల ఎంపికలో డీసీసీలు కీలకం కాబోతున్నారు. ఈ నేపథ్యంలో పార్టీని సమర్థవంతంగా నడిపించగల సత్తా కలిగిన సమర్థులైన డిసిసి కోసం హైకమాండ్ ప్రత్యేక దృష్టి సారించింది. శనివారం ఖమ్మంలో ఏఐసిసిఅబ్జర్వర్ మహేంద్రన్ పర్యటించారు. ఈ సందర్భం ఆయన మాట్లాడుతూ ఈ నెల 18 వరకు ఆసక్తి కలిగిన నేతలు దరఖాస్తులు చేసుకోవాలని వచ్చిన దరఖాస్తులను తాము క్షుణ్ణంగా పరిశీలించి వాటిని ఏఐసిసి కార్యాలయానికి పంపిస్తామ న్నారు. అక్కడ పార్టీ పెద్దలు డీసీసీలను నియమిస్తారని చెప్పారు. పార్టీ పెద్దల సమక్షంలో జరగనున్న ఈ నియామకాలు పారదర్శకంగా ఉంటాయన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నాలుగు జిల్లాలుగా విభజించబడ్డాయి. ఆ నాలుగు జిల్లాలకు చెందిన ప్రస్తుత అధ్యక్షులు ఎమ్మెల్యేలుగా గెలుపొందడంతో ఎలాగైనా డిసిసి అధ్యక్షులు కావాలని పట్టుదలతో నాయకులు ఉన్నారు. కరీంనగర్ డిసిసి అధ్యక్షుడిగా ప్రస్తుతం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వారసుడిగా జిల్లా పగ్గాలు పట్టడానికి సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, పార్టీ కరీంనగర్ ఎంపిగా పోటీ చేసిఓడిపోయిన వెలిచాల రాజేందర్‌రావు, డిసిసి కార్యనిర్వాహక అధ్యక్షుడు పద్మాకర్‌రెడ్డితోపాటు భాస్కర్‌రెడ్డి, పత్తి కృష్ణారెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, బొమ్మ శ్రీరాంచక్రవర్తి, మహిళా కోటాలో సత్య ప్రసన్నలక్ష్మి పోటీ పడుతున్నట్లు ఆ పార్టీ చర్చజరుగుతోంది. రాజన్న సిరిసిల్ల జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఉండగా ఆయన తరువాత పార్టీ నిర్వహణ బాధ్యతలు చేపట్టడానికిసంగీతం శ్రీనివాస్, చక్రధర్‌రెడ్డి, గడ్డం నర్సయ్య తదితరులు ప్రయత్నిస్తున్నారు. పెద్దపల్లి జిల్లా డిసిసి అధ్యక్షుడైన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ స్థానంను పొందాలని కాచె శశిభూషణ్, తిరుపతి యాదవ్, సదానందం, సారయ్యగౌడ్ ప్రయత్నాలు చేస్తున్నారు. జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్థానంలో అందుకోవాలని సుజిత్‌రావు, కొమిరెడ్డి కరంచంద్, జువ్వాడి కృష్ణారావు తదితర నాయకులు దస్తీవేయాలని చూస్తు న్నారు. నిజామాబాద్,కామారెడ్డిలో కూడా రెడ్డి,మున్నూరు కాపు సామాజికవర్గం మధ్య అధ్యక్షపీఠంపై పాగావేసేందుకు తీవ్ర ప్రయత్నం

### యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో

## హైకోర్టు చీఫ్‌జస్టిస్ ప్రత్యేక పూజలు



### వర్చువల్‌గా మంచిర్యాల జిల్లా కోర్టు భవన సముదాయానికి శంకుస్థాపన

### పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అర్చకులు, అధికారులు

**భువనగిరి, అక్టోబరు 11, ప్రభాతవార్త:** రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్‌కుమార్ సింగ్ యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారిని శనివారం ఉదయం భక్తిపూర్వకంగా దర్శించుకున్నారు. ఉదయం 10:25 గంటలకు కొండపైకి చేరుకున్న సిజె అతిథి గృహంలో సాంప్రదాయ దుస్తులు ధరించి, పోలీసుల గౌరవవందనం స్వీకరిం చారు. అనంతరం 10:45 గంటలకు తూర్పు రాజగోపురం గుండా ఆలయంలోకి ప్రవేశించారు. క్షేత్ర పాలక ఆంజనేయ స్వామి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు నామ తిలకం, చందనం బొట్టుపెట్టి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ధ్వజస్తంభ దర్శనం అనంతరం సిజె ప్రధాన గర్భాల యంలోకి ప్రవేశించి స్వయంభు నరసింహ స్వామి వారి సన్నిధిలో పది నిమిషాలపాటు ప్రత్యేక పూజలు చేశారు. అష్టోత్తర సువర్ణ పుష్పార్చన పూజలను అర్చకస్వాములు మంగవెల్లి సాందీపని, అరుణ కుమార్‌చార్యులు నిర్వహించారు. అనంతరం అండాళ్ అమ్మవారి దర్శనం చేసుకున్న సిజెకు ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, బట్టర్ సురేంద్ర చార్యులు, ఇతర అర్చక బృందం వేద, దివ్య ప్రబంధ ఆశీర్వచనములు చేసి అభిషేక లడ్డు ప్రసాదంను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఇఒ రవినాయక్, చీఫ్‌జస్టిస్‌కు స్వామివారి చిత్రపటాన్ని బహుమతిగా అందజేశారు. పశ్చిమ రాజగోపురం గుండా ఉదయం 11:10 గంటలకు ఆలయం నుంచి బయలుదేరి, ప్రత్యేకబ్యాటరీ వాహనంలో తిరిగి అతిథి గృహానికి చేరు కున్నారు. అనంతరం సిజె వర్చువల్ మోడ్ ద్వారా మంచిర్యాల జిల్లా నరసాపురం నూతన జిల్లా కోర్టు భవన సముదాయం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు కే శరత్, కే లక్ష్మణ్, కె.సృజన, వాకిటి రామకృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఏ.జయరాజు, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, పలువురు న్యాయాధికా రులు పాల్గొన్నారు. ఆలయ అధికారులు, పోలీసు శాఖ అధికా



మాట్లాడుతున్న కేంద్రమంత్రి బండి సంజయ్

## బిజెపి కార్యకర్తలు ఆత్మహత్యలకు పాల్పడవద్దు

### అధైర్య పడవద్దు.. పార్టీ అండగా ఉంటుంది

### కేంద్ర మంత్రి బండి సంజయ్

**వేమనపల్లి, అక్టోబరు 11, ప్రభాతవార్త:** మంచిర్యాల జిల్లాలోని వేమనపల్లి బిజెపి మండల అధ్యక్షుడు ఏట మధుకర్ ఆత్మహత్య చేసుకొని మరణించిన విషయం తెలిసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వారి కుటుంబ సభ్యులను శనివారం రోజున పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడి సూచన మేరకు ఏటా మధుకర్ కుటుంబానికి పరామర్శిచడానికి రావడం జరిగిందని వారి కుటుంబానికి బిజెపి తరుపున ప్రగాఢ సానుభూతి తెలిజేస్తున్నట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మధుకర్ ది ఆత్మహత్య కాదని కాంగ్రెస్ నాయకుల హత్యగా భావిస్తున్నట్లు తెలిపారు. బిజెపి కార్యకర్త ఆత్మహత్య చేసుకోదని కాంగ్రెస్ నాయకులు, పోలీసులు ఎంత ఇబ్బంది పెడితే తప్ప ఆత్మ హత్యకు చేసుకోవడం జరిగిందని అన్నారు.వచ్చేది తమ బిజెపి ప్రభుత్వం అని కాంగ్రెస్, బిఆర్ఎస్ చుక్కలు చూపిస్తామని హెచ్చరించారు.

బిజెపి కార్యకర్తలకు ఆత్మ హత్యలు అనేవి పరిష్కారం కావని సమాజానికి బరోసా ఇచ్చేది బిజెపి పార్టీ అని అన్నారు.మధుకర్ కుటుంబానికి,ప్రతి ఒక్క బిజెపి కార్యకర్తలకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు బరోసా ఇచ్చారని అన్నారు.

మధుకర్ ఆత్మహత్యకు కారకులను 48 గంటలలో అరెస్ట్ చేయాలని అలాగే సంబంధించి పోలీస్ అధికారులను కూడా సస్పెండ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీరితో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నాగునూరి వెంకటేశ్వర్లు, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హారీశ్‌రావు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

## బిసి రిజర్వేషన్లపై తక్షణమే అఖిలపక్షాన్ని ఏర్పాటు చేయాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు విషయంలో హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటుచేయాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్రకమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రాష్ట్ర సర్కార్ కులగణన నిర్వహించి, శాసనసభలో ఏకగ్రీవంగా బిల్లును రూపొందించి కేంద్రానికి పంపిస్తే, 6 నెలలైనా రాష్ట్రపతి నుంచి ఎలాంటి ఉత్తర్వులు రాలేదని తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ విమర్శించారు. గతంలో కొన్ని తీర్పులలో సుప్రీంకోర్టు చెప్పిన ప్రకారం రాష్ట్రపతి అయినా సరే మూడు నెలల్లోగా తేల్చాలని, లేదంటే బిల్లులను వెనక్కి పంపించాలని సూచించిందని.. కానీ ఇది జరగలేదన్నారు. మూడు నెలలు పూర్తయినందున చట్టంగా తీసుకోవచ్చని సుప్రీంకోర్టు చెప్పినందున .. బిసిలకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేసుకునే అవకాశం ఉందని, అలా సాధ్యం కాకపోతే మొత్తం బిసి రిజర్వేషన్స్ మీద కేంద్ర ప్రభుత్వంతో పోరాడి బిల్లును అమలు చేసే విధంగా 9వ షెడ్యూల్లో చేర్చే విధంగా పోరాటం సాగించాలన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయబద్ధంగా చేయాల్సిన ప్రయత్నం చేస్తూనే, కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి సాధించడం కోసం ఉద్యమాన్ని కొనసాగించాలని జాన్‌వెస్లీ సూచించారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీజేపీకి 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంనరద మంత్రులు, మరికొందరు ఎమ్మెల్యేలు ఉన్నారని.. వాళ్ళందరూ రాష్ట్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్స్‌కు అనుకూలంగా మాట్లాడుతూ, కేంద్రంలో మాత్రం వ్యతిరేకంగా ఉంటున్నారని విమర్శించారు. కేంద్రం మీద ఒత్తిడి తెచ్చి అమలు చేయించాల్సిన బాధ్యత బీజేపీ నాయకులు, ఆ పార్టీ ఎంపీలు, కేంద్ర మంత్రుల మీద ఉందన్నారు. అది సాధ్యం కాకపోతే వారే బాధ్యత వహించి రాజీనామాలు చేయాలన్నారు. బిజెపి మనువాద పార్టీ, రిజర్వేషన్లకు వ్యతిరేకమైన పార్టీ అని ఆ పార్టీ ఇదే వైఖరి కొనసాగిస్తే రాష్ట్రంలో జూబ్లిహిల్స్, స్థానిక సంస్థల ఎన్నికల్లోనే కాదు, ఏ ఎన్నికలు జరిగినా బీజేపీకి ఓట్లు వేయకుండా సామాజిక తరగతులన్ని తగిన గుణపాఠం చెప్పాలని జాన్ వెస్లీ పిలుపునిచ్చారు.

## గిరిజన జాతుల జనాభాకు అనుగుణంగా బడ్జెట్ పెట్టాలి

### బంజారా భారత్ వ్యవస్థాపకుడు మాజీ ఎంపి రవీంద్రనాయక్

**హైదరాబాద్, అక్టోబరు 11,ప్రభాతవార్త:** గిరిజన జాతుల జనాభా నిష్పత్తికి అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు చేయాలని బంజారా భారత్ వ్యవస్థాపకులు మాజీ ఎంపి రవీంద్రనాయక్ కోరారు. శనివారం హైదరాబాద్‌లోని ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, తెలంగాణ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, సెక్రటరీ సవ్యచాచిలను కలిసి గిరిజనుల మధ్య సమన్వయం కోసం నిజనిర్ధాణకమిటీ వేయాలని కోరారు.తెలంగాణలో లంబాడాలు, ఎరుకలు 8శాతం ఉండగా, గోండ్లు,కోలాం,కోయ తదితర జాతులు కేవలం మూడు శాతంలోపే ఉంటాయని బడ్జెట్ ఆయా జనాభా దామాషపద్ధతిలో కేటాయించాలని దీనితో అక్రమాలు జరగకుండా కట్టడి చేయగలమని ఆయన వివరించారు. రాజకీయనిరుద్యోగులు ఉద్దేశ పూర్వకంగానే గిరిజనలను విడదీస్తున్నారని లంబాడాలను వలసవచ్చినవారిగా చిత్రీకరణ చేస్తూ దాడులకు పురికగొల్పుతున్నారని ఆయన ఆవేదన చెందారు. బంజారాభారత్ మహిళా కన్వీనర్ నాగమణి నాయక్ బంజారా భారత్ చైర్మన్ జగన్‌నాయక్ విశ్వలత తదితరులు ఉన్నారు.

## ఆర్థికమంత్రిగా హరీశ్ గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి చేసింది శూన్యం

### రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ అనిల్ ఈరవత్రి

**హైదరాబాద్, అక్టోబరు 11,ప్రభాతవార్త:** రేవంత్ సర్కార్ అమలు చేస్తున్న గల్ఫ్ సంక్షేమ కార్యక్రమాలపై అబద్దాలు ఆడుతున్న హరీశ్‌రావును గల్ఫ్ కార్మికులు తిరగబడే పరిస్థితి ఏర్పడిందని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ అనిల్ ఈరవత్రి హెచ్చరించారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రెండువేల మంది తెలంగాణ కార్మికులు గల్ఫ్ దేశాలలో చనిపోతే వారికి ఎక్స్ గ్రేషియా ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. గల్ఫ్ కార్మికుల పాలిట కెసిఆర్ ఒక నరరూప రాక్షసుడని, కెటిఆర్, కవిత, హరీష్ చిన్న రాక్షసులని అనిల్ విమర్శించారు. ఆర్థిక మంత్రిగా పనిచేసిన హరీష్ రావు, గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ఒక్క రూపాయి కేటాయించలేదని ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని మాట్లాడుతున్నాడని ఎన్నారై అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్, అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్ ప్రశ్నించారు. బొగ్గుబాయి బొంబాయి దుబాయి అనే నినాదంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలోవలస కార్మికులను రెచ్చగొట్టి వాడుకుని, అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని వదిలేసి, నట్టేట ముంచిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని కమిటీ సభ్యులు చెన్నమనేని శ్రీనివాసరావు అన్నారు. గల్ఫ్ కార్మికులకు ఎన్నో హామీలు ఇచ్చిన కెసిఆర్, కెటిఆర్, కవిత తో పాటు ఆర్థిక మంత్రులుగా పనిచేసిన ఈటల రాజేందర్, తన్నీరు హరీశ్‌రావు మాట తప్పారని కమిటీ సభ్యులు నంగి దేవేందర్ రెడ్డి అన్నారు. ఈ అయిదుగురూ 'గల్ఫ్ ద్రోహులు'గా చరిత్రలో నిలిచిపోయారని అన్నా రు. ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి మాట్లాడుతూ హరీష్ రావు గల్ఫ్ కార్మికులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

గల్ఫ్ సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలని, ప్రవాసీ ప్రజావాణి ని సందర్శించాలని సూచించారు. బిఆర్ఎస్ హయాంలోని రెండు వేల మంది గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల చొప్పున వంద కోట్ల రూపాయలను బిఆర్ఎస్ పార్టీ నిధుల నుండి చెల్లించి పాపానికి ప్రాయచిత్తం చేసుకోవాలని హితవు పలికారు.



గాంధీభవన్‌లో శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ అనిల్ ఈరవత్రి

## నటుడు శ్రీకాంత్ అయ్యంగార్‌పై చర్యలు తీసుకోండి

### మంత్రి కోమటిరెడ్డికి ఫిర్యాదు చేసా: ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్



**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మాగాంధీ పట్ల అనుచిత వాఖ్యలు చేసిన నటుడు శ్రీకాంత్ అయ్యంగార్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ డిమాండ్ చేశారు. గాంధీభవన్‌లో శనివారం మాట్లాడుతూ ఇప్పటికే నటుడు శ్రీకాంత్ అయ్యంగార్‌పై సిసిఎల్‌లో ఫిర్యాదు చేశానని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డితోపాటు, మా అసోసియేషన్, ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌కు ఫిర్యాదు చేస్తామని వివరించారు. శ్రీకాంత్ అయ్యంగార్‌పై కేసులు నమోదు చేసి శిక్షించాలని కోరారు. నటుడు శ్రీకాంత్ అయ్యంగార్‌ను మా అసోసియేషన్ నుంచి సభ్యత్వం తొలగించాలని సూచించారు. అల్లు అర్జున్ విషయంలో స్పందించిన ఫిల్మ్ ఇండస్ట్రీ వారు.. శ్రీకాంత్ అయ్యంగార్ గాంధీజీపై చేసిన కామెంట్స్‌పై స్పందించకపోవడం బాధాకరమని రాష్ట్రవ్యాప్తంగా పోలీసుస్టేషన్లలో ఫిర్యాదులు చేయాలని కోరారు. మహాత్మాగాంధీజీపై సోషల్ మీడియాలో అసభ్యకర, అనుచితవ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు.

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల నియామకానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాసిన రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ చిన్నారెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకం కోసం ప్రభుత్వమే ప్రత్యేకంగా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రంలో వేలాది మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్నారని, అయితే వారిని ప్రైవేట్ ఏజెన్సీలు నియమించడం వల్ల శ్రమ దోపిడీకి గురవుతున్నారని చిన్నారెడ్డి పేర్కొన్నారు.ప్రైవేట్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలు ఈపిఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇవ్వకపోవడంతోపాటు దాదాపు 20శాతం వరకు వేతనాల్లో కోత విధిస్తున్నారని, పైగా ఆ వేతనాలు కూడా ప్రతి నెల ఆలస్యం చేస్తున్నారని చిన్నారెడ్డి సిఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు. ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకం కోసం ప్రభుత్వ పరంగా నూతనంగా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారని చిన్నారెడ్డి ఆ లేఖలో వివరించారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకం కోసం 2023 కంపెనీస్ యాక్ట్ 8 ప్రకారం ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో సైతం ఇదే తరహా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కార్పొరేషన్‌ను ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేయాలని చిన్నారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.





# బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత ఆదివారం అక్టోబర్ 12 న రాజమహేంద్రవరం పర్యటన



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , అక్టోబర్ 11 ( ప్రభాతవార్త ) :**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బిసి సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి మరియు వైయస్ఆర్ కడప జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఎస్. సవిత ఆదివారం తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం పర్యటనలో పాల్గొననున్నారు. అక్టోబర్ 12 ఉదయం 10గంటల30 నిముషాలు కు గుంటూరు జిల్లా తాడేపల్లి లోని నివాసం నుండి బయలుదేరి, మధ్యాహ్నం 1గంట30 నిముషాలు కు రాజమహేంద్రవరం చేరుకుంటారు. అనంతరం ఆర్ అండ్ బి అతిథి గృహంలో బిసి సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 3గంటల45 నిముషాలు కు గోదావరి గట్టు వద్ద కరెంట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న త్యాగరాజ కళ్యాణ మండపానికి బయలుదేరి, సాయంత్రం 4గంటలకు చేరుకుంటారు.

సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 7గంటల45 నిముషాలు వరకు సెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొంటారు. పర్యటన ముగిసిన తరువాత మంత్రి రాత్రి 8 గంటలకు గుంటూరు జిల్లా తాడేపల్లి బయలుదేరి వెళతారు.

# అటవీ సంరక్షణకు ప్రత్యేక చర్యలు : డీఎఫ్ఓ రామచంద్రరావు



**శంకవరం , అక్టోబర్ 11 ( ప్రభాతవార్త ) :**
అటవీ సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అటవీ శాఖ అధికారి ఎన్ రామచంద్రరావు పేర్కొన్నారు. అన్నవరం దేవస్థానం ఆధ్వర్యంలో శనివారం అటవీ సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమం అటవీ శాఖ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించారు. వేప, నేరేడు, జామ, గానుగ, ఫ్రూట్ బేరింగ్ విత్తనాలకు సంబందించిన సుమారు 30 వేల విత్తన బంతులను దేవస్థానం విద్యార్థినీ, విద్యార్థులు రత్నగిరి, సత్యగిరి కొండలలో వెదజల్లారు. సుమారు లక్ష విత్తన బంతులను కాకినాడ కు చెందిన సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు తయారుచేసినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారి మాట్లాడుతూ ఆలయ పరిసర ప్రాంతాలు పచ్చని ప్రకృతి దృశ్యాలతో నెలకొనేందుకు అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఈ విధంగా బాలులు జరగడం ద్వారా కొండ ప్రాంతంలో మొక్కలు మొలిసి పర్యావరణాన్ని కాపాడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ అటవీ సంరక్షణ సలహాదారు రిటైర్డ్ ఐఎఫ్ఎస్ టి. మల్లికార్జున రావు, కాకినాడ ఎఫ్ఆర్వో సోషల్ ఫారెస్ట్రీ సత్య పద్మజ, ఏలేశ్వరం ఎఫ్ఆర్వో దుర్గారాం ప్రసాద్, శంఖవరం ఎఫ్ఆర్వో జి నాగేశ్వరరావు, అన్నవరం దేవస్థానం గార్డెన్ విభాగం సూపరింటెండెంట్ శౌంఠి ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# "విజ్ఞాన సదస్సు" ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు



**రావులపాలెం , అక్టోబర్ 11 ( ప్రభాతవార్త )**
జ్ఞానవంతమైన విద్యార్థి ఆరోగ్యవంతమైన సమాజాన్ని స్థాపిస్తాడని, కాబట్టి విద్యార్థి దశ నుండే విద్యార్థులను జ్ఞానం వైపుకు మళ్ళించడానికి సైన్స్ ఎగ్జిబిషన్ లు ఎంతగానో దోహదం చేస్తాయని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం సెయింట్ ఫ్యాట్రిక్స్ అకాడమీలో విజ్ఞానము కళలు అనే అంశంపై శనివారం ప్రత్యేక సదస్సును నిర్వహించారు. అకాడమీ ప్రిన్సిపాల్ రెవరెండ్ బ్రదర్ మనూ మాథ్యూ అధ్యక్షతన జరిగిన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు పాల్గొని విజ్ఞాన సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి ఉన్నత విలువలతో కూడిన జ్ఞానాన్ని అందించే విద్యాసంస్థలు మన రావులపాలెంలో ఉండడం మనకు ఎంతో గర్వకారణమన్నారు, జ్ఞానవంతమైన విద్యార్థి ఆరోగ్యవంతమైన సమాజాన్ని స్థాపిస్తాడని కాబట్టి విద్యార్థి దశ నుండే విద్యార్థులను జ్ఞానం వైపుకు మళ్ళించదానికి సైన్స్ ఎగ్జిబిషన్ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ వంటి విజ్ఞాన సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఇటువంటి విజ్ఞాన సదస్సును నిర్వహిస్తున్న సెయింట్ ఫ్యాట్రిక్స్ అకాడమీ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రాజెక్ట్ లను పరిశీలించారు. అనంతరం అకాడమీ ప్రిన్సిపాల్ రెవరెండ్ బ్రదర్ మనూ మాథ్యూ మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న జ్ఞానాన్ని పెంపొందించేటట్లు చేయడమే ఈ విజ్ఞాన సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ కమ్యూనిటీ లీడర్ రెవరెండ్ బ్రదర్ సోల్మన్ అలెగ్జాండర్ , స్పోర్ట్స్ సెక్రటరీ రెవరెండ్ బ్రదర్ శశి రాజు,విద్యార్థుల తల్లిదండ్రులు ,అకాడమీ కోఆర్డినేటర్లు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి బాలికలే రేపటి సాధికారత మహిళలు

## - అంబాజీపేటలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం



**అంబాజీపేట , అక్టోబర్ 11 ( ప్రభాతవార్త ) :**
నేటి బాలికలే రేపటి సాధికారత మహిళలని, బాలికలకు అన్ని విధాలా అండగా నిలవడంతో పాటు, వారికి మంచి భవిష్యత్తును కల్పించేందుకు తల్లితండ్రులు కృషి చేయాలని సీహెచ్ఓ బి.అప్పారావు అన్నారు. అంబాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ బాలికలకు సామాజికంగా,ఆర్థికంగా, మానసికంగా భరోసానివ్వాలని పిలుపు నిచ్చారు.

బాలికలకు రక్షణ కల్పించడంతో పాటు వారికి చక్కని చదువు. ఆరోగ్యం అందించాలని, వారి సంక్షేమానికి కృషి చేయాలన్నారు. అనంతరం గంగలకుర్రు సమీకృత బాలుర వసతి గృహంలో ఉన్న విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవం




**మామిడికుదురు , అక్టోబర్ 11 ( ప్రభాతవార్త )**
మండల పరిధిలోని నగరం గ్రామంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఆరు గ్రామాలకు చెందిన సుమారు 200 మంది ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఏడాది చేపట్టనున్న పంచ పరివర్తనపై ప్రధానంగా ప్రస్తావించారు. ఆర్ఎస్ఎస్ జిల్లా సహకార్యవాహ్ దొంగ రామ్మోహన్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ ప్రధానంగా సామరశ్యత,కుటుంబ విలువలు స్వదేశీ వస్తువులఆదరణ,పౌర సేవలు, పర్యావరణ పరిరక్షణ అంశాలపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తుందన్నారు. సమావేశంలో జాలెం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమను నిరాకరించిన యువతి..ఆత్మహత్యా యత్నంకు పాల్పడ్డ యువకుడు

**అంబాజీపేట , అక్టోబర్ 11 ( ప్రభాతవార్త ) :**
గత కొన్ని నెలలుగా ఒక యువతిని ప్రేమించమని వెంట పడి వేధిస్తున్న ఒక యువకుడు ఆ యువతి ప్రేమను నిరాకరించడంతో గొంతుకోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అంబాజీపేటకు చెందిన ఒక యువతి బి.ఎస్సీ నర్సింగ్ చదువుతూ అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తోంది. ఆ యువతిని మండలంలోని ఇరుసుమండ కు చెందిన ఎస్.పవన్ అనే యువకుడు గత కొంత కాలంగా ప్రేమించమని వెంట పడి వేధిస్తున్నాడని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం స్థానిక బస్ స్టేషన్లో పవన్ ఆ యువతితో ప్రేమ విషయమై మాట్లాడాడని, అయితే ఆ యువతి నిరాకరించడంతో బ్లేడ్ తో గొంతుకోసుకున్నాడని స్థానికులు తెలిపారు. సమాచారాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ కు తెలపడంతో హెడ్ కానిస్టేబుల్ పి.వి.వి.ఎస్.ఎన్. మూర్తి సంఘటనా స్థలానికి చేరుకొని పవన్ ను వైద్య చికిత్స నిమిత్తం అమలాపురం తరలించారు.

# రాజకీయంలో స్థానిక, స్థానికేతరులు అనే పదాలకు మారిన అర్థం

## - విజ్ఞత,వివేకంతో పాటు ఆర్థిక అంశాలలో బలపడిన వారికే గుర్తింపు



**అంబాజీపేట , అక్టోబర్ 11 ( ప్రభాతవార్త ) :**
సాంకేతిక పరిజ్ఞానంతో ఎంతో అభివృద్ధి చెంది అరచేతిలో ఇమిడిపోతున్న ప్రపంచంలో స్థానిక,స్థానికేతరులు అనే పదాలకు అర్థం మారిపోతోంది. ముఖ్యంగా రాజకీయ రంగంలో ఈ మార్పు కొట్టొచ్చినట్టే కనిపిస్తోంది. వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికలలో నిలబెట్టేందుకు తమ అభ్యర్థుల ఎంపికలో స్థానిక, స్థానికేతర అంశాలను పక్కనపెట్టి అన్ని కోణాలలోనూ విశ్లేషణ జరిపి అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు. ముఖ్యంగా విజ్ఞత,వివేకంతో పాటు ఆర్థిక అంశాలను పరిగణనలోకి తీసుకుని వడపోత పోస్తున్నారు. రాజకీయంగా ఒక పార్టీ చేపట్టే కార్యక్రమాలను ప్రజల చెంతకు చేరువ చేయడంలో నియోజకవర్గ స్థాయి నుండి మండల,గ్రామ స్థాయి వరకు తీసుకువెళ్లడంలో కార్యకర్తలు ఎంతో కృషి చేయాలి. గ్రామ, మండల నియోజవర్గ స్థాయి నాయకులు,కార్యకర్తలను ఒక తాటిపైకి తీసుకువచ్చేందుకు ఏ పార్టీకైనా ఎంతో అవసరం. వీరందరినీ సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గంలో తమ పార్టీకి ఉన్న బలాన్ని,బలగాన్ని అధిష్టానం దృష్టికి తీసుకు వచ్చేందుకు ఒక బలమైన నాయకత్వం చాలా అవసరం. రాజకీయంలోకి వచ్చే 60 నుండి 80 శాతం మంది వయసుతో సంబంధం లేకుండా (పురుషులు, మహిళలు) ఏదో ఒక పదవిని ఆశించటం పరిపాటి. గ్రామ,మండల స్థాయి పార్టీ పదవులతో పాటు స్థానిక సంస్థల పదవులు వరకు వారి కోరికలు నెరవేరినా నియోజకవర్గ స్థాయి పదవికి వచ్చేసరికి పార్టీల అధిష్టానాలు గుర్తించాల్సిందే. ఈ ఎంపిక ఏ పార్టీ అధిష్టానానికైనా కత్తి మీద సామే. జనరల్ స్థానమైతే అన్ని సామాజిక వర్గాలకు చెందినవారు అర్హులైనప్పటికీ కులం,వర్గం,బలం-బలగం, ప్రాంతంతో పాటు వ్యక్తిగత ప్రాబల్యం,ఆర్థిక, స్థానిక, స్థానికేతర అంశాలను పరిగణలోకి తీసుకుని ఎంపిక చేయాల్సి ఉంటుంది. అలాగే ఎస్సీ రిజర్వడ్ నియోజకవర్గమైతే ప్రధానంగా రెండు సామాజిక వర్గాల మధ్యే పోటీ నెలకొంటుంది. ప్రత్యేకంగా కొన్ని నియోజకవర్గాలే రిజర్వడ్ కావడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆ రెండు సామాజిక వర్గీయులు రిజర్వడ్ స్థానాలపై దృష్టి పెట్టి పార్టీల అధిష్టానాల వద్ద తమ ప్రాబల్యాన్ని పెంచుకొని తాము కోరుకున్న నియోజకవర్గానికి ప్రతినిధి కావాలని పోటీ పడుతుంటారు. సీట్లు తక్కువ,ఆశావాహులు ఎక్కువ కావడంతో స్థానిక, స్థానికేతర అంశం ముఖ్యంగా ఎస్సీ రిజర్వడ్ నియోజకవర్గాలలోనే ఆయా పార్టీలకు ఎదురవుతోంది. పార్టీ అభివృద్ధికి ఎంతో కృషిచేసి, ఎంతోమంది అభ్యర్థుల స్థానిక,సార్వత్రిక ఎన్నికల గెలుపులో కీలక పాత్ర పోషించిన స్థానిక ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మాలో ఒకరిని నియోజకవర్గానికి ప్రతినిధి చేయాలని డిమాండ్ చేస్తుంటే, పరిమితంగా ఉన్న రిజర్వ్ సీట్లలో తమ ప్రతిభను చాటుకోవాలని స్థానికేతరులైన (రిజర్వడ్ నియోజకవర్గానికి చెందని బయట వ్యక్తులు) ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఎంతో మంది పోటీ పడుతుంటారు. దీంతో ఏ పార్టీ అధిష్టానానికైనా రిజర్వడ్ నియోజకవర్గం ప్రతినిధిని ఎంపిక చేయడం కొంత కష్టంతో కూడుకున్న పనే. అయితే ఏ పార్టీ అధిష్టానమైన కోరుకునేది తమ పార్టీ అభివృద్ధి, తమ అభ్యర్థి గెలుపే. దీంతో స్థానిక, స్థానికేతర అంశాలను పక్కన పెట్టి పార్టీ అభివృద్ధి,గెలుపే లక్ష్యంతో స్థానిక,స్థానికేతర అంశాలను పెద్దగా పరిగణలోకి తీసుకోవడం లేదు. ఏ పార్టీకైనా గెలుపే ముఖ్యం. స్థానికులతో గెలుపు సాధ్యం కానప్పుడు,స్థానికేతరులపై ఏ పార్టీ అధిష్టానమైనా మొగ్గు చూపడంలో తప్పేమీలేదు.

**ఎవరు స్థానికులు.. ఎవరు స్థానికేతరులు..**
**పార్టీ అభివృద్ధి, గెలిపే లక్ష్యంగా పనిచేస్తున్న పార్టీల అధిష్టానాలు..**

రాజకీయ వ్యవస్థలో స్థానిక, స్థానికేతర అంశం పూర్తిగా స్థానిక

8వ పేజీలో

# భక్తులతో కిటకిట లాడిన బాలబాలాజీ ఆలయం



**మామిడికుదురు ,అక్టోబర్ 11 ( ప్రభాతవార్త)**
అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామివారి ఆలయం శనివారం భక్తులతో కిటకిట లాడింది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తెల్లవారుజాము నుండే పవిత్ర వైనతేయ గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు. అనేక మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి ముడుపులు, మొక్కు బడులు చెల్లించుకున్నారు. పలు అర్జీత సేవల ద్వారా ఒక్కరోజు స్వామి వారికి రూ.2,91,233 లు ఆదాయం సమకూరినట్టు కార్యనిర్వాహణాధికారి తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బంది పలు జాగర్తలు తీసుకున్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**మామిడికుదురు , అక్టోబర్ 11 ( ప్రభాతవార్త ) :**
ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను పాశర్లపూడి గ్రామంలో నగరం మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ పెనుమాల లక్ష్మి శనివారం లబ్ధిదారులకు అందజేశారు. జనసేన మండలశాఖ అధ్యక్షులు జాలెం శ్రీనివాస రాజా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నలుగురికి రూ.రెండు లక్షల విలువైన చెక్కులు అందించారు. లూటుకుర్రు సర్పంచ్ అడబాల తాతకాపు,సోసైటీ చైర్మన్ మంద గాంధీ, బోనం బాబు,మెండా ఆదినారాయణ కూటమి నేతలు పాల్గొన్నారు

# బంధుత్వాలను తెలియజేసేందుకే గ్రాండ్ పేరెంట్స్ డే : ప్రిన్సిపల్ రాంప్రసాద్



**అమలాపురం ( కోనసీమ బ్యూరో ), అక్టోబర్ 11 ( ప్రభాతవార్త ) :**
విద్యార్థిని,విద్యార్థులకు బంధుత్వాలను తెలియజేసేందుకు గ్రాండ్ పేరెంట్స్ డే ఎంతగానో ఉపయోగపడుతుందని అమలాపురం కామన గరువు ఆదిత్య స్కూలు ప్రిన్సిపల్ రాంప్రసాద్ తెలిపారు. శనివారం గ్రాండ్ పేరెంట్స్ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్నారుల అమ్మమ్మ, తాతయ్య లతో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 300 మంది గ్రాండ్ పేరెంట్స్ పాల్గొన్నారు . అనంతరం అమ్మమ్మ, తాతయ్య లతో చిన్నారులకు దీవెనలను అందించారు . అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాంప్రసాద్ మాట్లాడుతూ . నానాటికి దిగజారిపోతున్న బంధుత్వాలను అలాగే చిన్ననాటి రోజుల్లో తనఅమ్మమ్మ,తాతయ్యలతో తిరిగిన రోజులు చెప్పిన నీతి కథలను ఆయన మరోసారి జ్ఞాపకం చేశారు. అలాగే ఒక్క గ్రాండ్ పేరెంట్స్ డే రోజునే కాకుండా ప్రతిరోజు అమ్మమ్మ తాతయ్యలతో ప్రేమానురాగాలతో మెలగాలని అలాగే ఆప్యాయత అనురాగాలను అమ్మమ్మ తాతయ్యలు చిన్నారుల మనసుల్లో నింపాలని అన్నారు. అమ్మమ్మ తాతయ్యలను ఎల్లప్పుడూ ప్రేమగా చూసుకుంటామని, వారి కి తోడుగా ఉంటామని చిన్నారులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జరిగిన క్రీడా పోటీలలో పెద్దఎత్తున తరలివచ్చిన అమ్మమ్మ , తాతయ్యలు క్రీడా పోటీలలో పాల్గొన్నారు. గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. అక్కడకు విచ్చేసిన చిన్నారుల అమ్మమ్మ, తాతయ్యలు చక్కటి గ్రాండ్ పేరెంట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించిన ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డా. నల్లమిల్లి శేషారెడ్డి, డైరెక్టర్ ఎన్. శృతి రెడ్డి, కాలేజీ ప్రిన్సిపాల్ చలపతిరావు, స్కూల్ ప్రిన్సిపాల్ రామ ప్రసాద్, మరియు వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ సుధ లను అభినందించారు.

# జీఎస్టీ సవరణలతో పేద,మధ్య తరగతి కుటుంబాలకు ఎంతో లాభం : అమూల్య



**మామిడికుదురు , అక్టోబర్ 11 ( ప్రభాతవార్త )**
జీఎస్టీ సవరణలతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు,వ్యాపారులకు ఎంతో ఉపయోగ కరమని రాజోలు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గొల్లపల్లి అమూల్య పేర్కొన్నారు. శనివారం మామిడికుదురు,గెద్దాడ గ్రామాల్లో జరిగిన గ్రామశాఖ సమావేశాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా అమూల్య మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నాయకుల,కార్యకర్తల,సూచనలు సలహాలు తీసుకొని రాష్ట్రంలోనే రాజోలు నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో ఉంచదానికి తన వంతు కృషి చేస్తానన్నారు. జీఎస్టీ పై మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేస్తున్నందున సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం జీఎస్టీ లో తీసుకువచ్చిన సంస్కరణల గురించి వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ముదునూరి వేణుగోపాలకృష్ణం రాజు,జిల్లా గోదావరి డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, జిల్లా పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి అడబాల సాయిబాబా,మండల పార్టీ అధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్,సొసైటీ అధ్యక్షులు ఈలి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు,స్థానిక సర్పంచ్ గౌస్ మొహిద్దీన్ వర్ధినేని బాబ్జి, బోనం బాబు,సొసైటీ అధ్యక్షులు ఈలి శ్రీనివాస్,కంచి విశ్వనాథం,నామన రాధాకృష్ణ మనోహర్, గుబ్బల కృష్ణమూర్తి, అప్పన ఉమామహేశ్వరరావు, సాపే కాశీ, అప్పారి వెంకటేశ్వరరావు, ఎర్రం శెట్టి తాతాజీ,కడలి రంగా,కాట్రేనిపాడు నాగేంద్ర,పెచ్చెట్టి భాస్కరరావు, తాటిపాక సర్పంచ్ కోటిపల్లి రత్నమాల,సాయిబాబా రాజు,అనుచూరి రామ పురుషోత్తం,బొంతు శ్రీను,తెలుగు మహిళలు చింతా లక్ష్మి,పరసా సుజాత తదితరులు పాల్గొన్నారు.

# మందేశ్వర స్వామి ఆదాయం రూ.1,48, 331లు



**కొత్తపేట , అక్టోబర్ 11 ( ప్రభాతవార్త ) :**
కొత్తపేట మండలం లోని మందపల్లి మందేశ్వర స్వామిని శనివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానానికి తైలాభిషేకములు ద్వారా రూ.1,24,155లు,అన్న ప్రసాదం విరాళాలుగా రూ.24,176 లు వెరసి రూ.1,48,331లు ఆదాయం వచ్చినట్టు సహాయకమిషనర్, కార్యనిర్వహణాధికారి దారపురెడ్డి సురేష్ బాబు తెలిపారు.



# మెర్సిడిస్ వరల్డ్ గోల్ఫ్ ఫైనల్‌లో మెరిసిన ఇండియా టీమ్!

**స్టట్‌గార్ట్, అక్టోబరు 11:** జర్మనీలోని స్టట్‌గార్ట్‌లో జరిగిన మెర్సిడెస్ గోల్ఫ్ ట్రోఫీ వరల్డ్ ఫైనల్ 2025లో టీమ్ ఇండియా అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది, ప్రపంచ గోల్ఫ్ కప్ నెట్ విభాగంలో మొత్తం 163 పాయింట్లతో మొదటి స్థానంలో నిలిచింది, చైనీస్ తైపీ (156) మరియు స్వీడన్ (155) కంటే ముందుంది. భారత జట్టులో విజయ్ కుమార్ రెడ్డి (హైదరాబాద్), ఈశ్వర్ కాప్సి (బెంగళూరు) మరియు శివ్ అగర్వాల్ (ముంబై) మెర్సిడెస్‌బెంజ్ యొక్క ప్రధాన అమెచ్యూర్ గోల్ఫ్ ఛాంపియన్‌షిప్‌కు నిలయమైన 'డెర్ ఓష్‌బర్గ్‌హాఫ్'లో ఆకట్టుకున్నారు. రెండురౌండ్లలోను విజయ్‌కుమార్‌రెడ్డి 43 మరియు 34 పాయింట్లు సాధించగా, కాప్సి 38 మరియు 34, మరియు అగర్వాల్ 23 మరియు 48 పాయింట్లు సాధించి భారతదేశం మొట్టమొదటి మెర్సిడెస్ గోల్ఫ్ ట్రోఫీ వరల్డ్ ఫైనల్ టైటిల్‌ను కైవసం చేసుకున్నారు. ప్రతి ఏటా జరిగే వరల్డ్ ఫైనల్ 60 కి పైగా దేశాలలో జరిగే మెర్సిడెస్ ట్రోఫీ జాతీయ క్వాలిఫైయర్‌ల నుండి విజేతలను ఎంపికచేస్తుంది, ఇందులో మూడు రౌండ్లలో దాదాపు 200 మంది గోల్ఫర్లు పోటీ పడుతున్నారు. 2025 ఈవెంట్ మెర్సిడెస్‌బెంజ్ గ్లోబల్ కార్యాలయం స్టట్‌గార్ట్‌లో జరిగే ట్రోఫీ ఇండియా సిరీస్ యొక్క దీర్ఘకాలిక విజయలక్ష్యాన్ని సాధించింది, ఈ సిరీస్ ప్రతి ఏటా 60వేల మందికి పైగా భారతీయ గోల్ఫర్లను ఆకర్షిస్తుంది. భారతదేశ జాతీయ ఫైనల్స్ విజేతలు 'స్టట్‌గార్ట్'లో దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని పొందారు, అయితే ప్రత్యేకమైన"డ్రైవ్ టు మేజర్" పోటీ మరోసారి ఒక విశిష్ట భారతీయుడికి ది ఓపెన్ ఛాంపియన్‌షిప్‌కు విఐపి ట్రిప్‌ను అందించింది. ఈ సంవత్సరం "డ్రైవ్ టు మేజర్" విజేత కేదార్ థాపర్, గత జూలైలో ఉత్తర ఐర్లాండ్‌లోని రాయల్ పోర్ట్‌రష్‌లో జరిగిన ది ఓపెన్ ఛాంపియన్‌షిప్‌కు అన్ని ఖర్చులతో కూడిన ట్రిప్‌ను సంపాదించాడు, అక్కడ అతను ది ఓపెన్ యొక్క అధికారిక ఆటోమొబైల్ భాగస్వామి అయిన మెర్సిడెస్‌బెంజ్ అతిథిగా చివరి రౌండ్ తర్వాత ఛాంపియన్ షిప్ వేదికలో ఫైనల్స్ ఆడాడు. మెర్సిడెస్‌బెంజ్ యొక్క ప్రపంచ ప్రధాన కార్యాలయం స్టట్‌గార్ట్‌లో ఏటా జరిగే మెర్సిడెస్‌ట్రోఫీ వరల్డ్ ఫైనల్ అమెచ్యూర్ గోల్ఫ్ యొక్క అత్యంత ప్రతిష్టాత్మక ఈవెంట్‌లలో ఒకటిగా ఉంది ఈ పోటీ వివిధ దేశాలమధ్య స్నేహం మరియు బ్రాండ్ ప్రభావిత ఆతిథ్యరంగాన్ని కలపడం లక్ష్యాలుగా ఈ ఈవెంట్ జరుగుతుంటుంది.



## జోహోర్ కప్ తొలి మ్యాచ్‌లో భారత్ విక్టరీ

**న్యూఢిల్లీ:** సుల్తాన్ ఆఫ్ జోహోర్ కప్-2025, తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ గ్రేట్ బ్రిటన్‌ను భారత్ ఓడించింది. మలేషియాలోని జోహోర్ బహ్రులో శనివారం జరిగిన 2025 సుల్తాన్ ఆఫ్ జోహోర్ కప్‌లో భారత పురుషుల హాకీ జట్టు గ్రేట్ బ్రిటన్‌తో తన ప్రచారాన్ని ప్రారంభించింది. గ్రేట్ బ్రిటన్ జట్టుతో తలపడిన భారత్ 3-2 తేడాతో ఉత్కంఠభరితమైన విజయంతో టోర్నమెంట్‌ను ప్రారంభించింది. 22వ నిముషంలో భారత్ ఎదురుదాడిలో మ్యాచ్‌లో తన తొలి గోల్ సాధించింది. 26వ నిముషంలో గ్రేట్ బ్రిటన్ భారత రక్షణకు వ్యతిరేకంగా 3 ఆన్ 2 పరిస్థితిలో 1-1తో సమం చేసింది.



మొదటి క్వార్టర్ తర్వాత రెండు జట్లు గోల్ కోసం చేసిన గట్టి ప్రయత్నంలో రెండు గోల్స్ వచ్చాయి. రెండవ అర్ధభాగంలో భారత్ ఆటను తన ఆధీనంలో ఉంచుకుంటూ బ్రిటిష్ రక్షణ వ్యవస్థపై ఒత్తిడి తెచ్చింది. ఆట ముగియడానికి కేవలం 2 సెకన్లు మాత్రమే ఉండగా, భారత్‌కు పెనాల్టీ కార్నర్ లభించింది. 45వ నిముషంలో కెప్టెన్ రోహిత్ గోల్ కీపర్ శక్తివంతమైన డ్రాగ్‌ఫ్లిక్‌తో సులభంగా గోల్‌గా మార్చాడు. అయితే 46వ నిముషంలో బ్రిటన్ చివరి క్వార్టర్ మొదటి నిమిషంలో పెనాల్టీ స్ట్రోక్‌తో స్కోరును 2-2గా సమం చేసింది. 52వ నిముషంలో రోహిత్ తన రెండవ పెనాల్టీ కార్నర్ కన్వర్షన్ తర్వాత రెండు గోల్స్ పూర్తి చేసి భారత్‌ను తిరిగి 3-2తో ఆధిక్యంలోకి తీసుకెళ్లి బ్రిటన్‌ను ఓడించాడు.




# కంగారూలకు టెర్రర్

## ఆస్ట్రేలియాను హారెత్తించిన బౌలర్లు

**న్యూఢిల్లీ:** టీమిండియా, ఆస్ట్రేలియా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఈ నెల 19న పెర్త్‌లో ప్రారంభమవుతుంది. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలోని భారత క్రికెట్ జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపికైంది. గత సిరీస్‌లో టీమ్ ఇండియాలో భాగమై ఆసిస్‌ను బెంబేలెత్తించిన ప్లేయర్లలో ఇద్దరికి ఈసారి చోటు దక్కలేదు. గత ఆస్ట్రేలియాతో జరిగిన చివరి ఐదు వన్డే సిరీస్‌లను పరిశీలిస్తే భారత్ బౌలర్లు కంగారులను కంగారెత్తించారు. ఈ బౌలర్లను చూస్తే ఆస్ట్రేలియాకు టెర్రర్.

అయితే ఇప్పుడు జరగనున్న మ్యాచ్‌కు టీమిండియాలో వారిలో ఇద్దరికి భారత్ సెలక్టర్లు స్థానం కల్పించకపోవడం విశేషం. గత సిరీస్‌లలో ఆసిస్‌ను హారెత్తించిన 5 గురు భారత్ బౌలర్లలో 2019లో ఆస్ట్రేలియాతో జరిగిన స్వదేశీ వన్డే సిరీస్‌లో కుల్దీప్ యాదవ్ భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ఉన్నాడు. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో అతను 10 వికెట్లు పడగొట్టాడు. రెండవ, మూడవ వన్డేల్లో అతను మూడు వికెట్లు పడగొట్టాడు. ఈ సిరీస్‌ను ఆస్ట్రేలియా 3-2తో గెలుచుకున్నప్పటికీ, కుల్దీప్ ఖచ్చితంగా ఆసీస్‌కు కష్టకాలం ఇచ్చాడు. అలాగే 2020లో ఆస్ట్రేలియాతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో మహ్మద్ షమీ అద్భుతంగా రాణించాడు. ఈ సిరీస్‌లో షమీ అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు, మూడు మ్యాచ్‌ల్లో మొత్తం 7 వికెట్లు పడగొట్టాడు. అందుకే టీం ఇండియా ఆస్ట్రేలియాను 2-1 తేడాతో ఓడించింది. 2021లో భారత్, ఆస్ట్రేలియా మూడు వన్డేలు కూడా ఆడాయి. ఈ సిరీస్‌ను ఆస్ట్రేలియా 2-1తో గెలుచుకుంది. సిరీస్‌ను గెలవడంలో టీమ్ ఇండియా విఫలమైనప్పటికీ, మహమ్మద్ షమీ, జస్‌ప్రీత్ బుమ్రా ఆసీస్‌కు కష్టకాలం ఇచ్చారు. ఇందులో ఇద్దరు బౌలర్లు చెరో 4 వికెట్లు పడగొట్టారు. శార్దూల్ ఠాకూర్ కూడా 3 వికెట్లు పడగొట్టాడు. అలాగే 2022లో భారత్, ఆస్ట్రేలియా జట్లు మూడు వన్డేల సిరీస్ కూడా ఆడాయి.

ఈ సిరీస్‌ను ఆస్ట్రేలియా 2-1తో గెలుచుకుంది. టీమ్ ఇండియా తరఫున మహమ్మద్ సిరాజ్ అసాధారణ ప్రదర్శన ఇచ్చి 5 వికెట్లు తీసుకుని అత్యధిక వికెట్లు పడగొట్టిన ప్లేయర్‌గా ఉన్నాడు. 2023 ఐసీసీ వన్డే ప్రపంచ కప్‌కు ముందు, భారత్, ఆస్ట్రేలియా మూడు వన్డేల సిరీస్ ఆడాయి. ఈ సిరీస్‌లో భారత్ ఆస్ట్రేలియాను 2-1 తేడాతో ఓడించింది. భారత్ విజయంలో మహమ్మద్ షమీ కీలక పాత్ర పోషించాడు. భారత్ తరఫున షమీ కేవలం రెండు మ్యాచ్ ల్లోనే 6 వికెట్లు పడగొట్టాడు.

# భారత్ 518తో ఇన్నింగ్స్ డిక్లేర్

## 378 రన్స్‌తో వెనుకబడిన వెస్టిండీస్

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో రెండో టెస్ట్‌లో టీమిండియా పట్టు బిగించింది. ముందుగా బ్యాటింగ్‌లో భారీ స్కోర్ చేసిన భారత్ ఆ తర్వాత బౌలింగ్‌లో చెలరేగింది. రవీంద్ర జడేజా (3/98) తీన్మార్ బౌలింగ్‌తో రెండో రోజు శనివారం ఆట ముగిసే సమయానికి వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 43 ఓవర్లలో 4 వికెట్లకు 140 పరుగులు చేసింది. ఆ జట్టు ఇంకా 378 పరుగుల వెనుకంజలో ఉంది. ఓపెనర్లు త్యాగనరైన్ చంద్రపాల్ (67 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 34), జాన్ కాంప్‌బెల్ (25 బంతుల్లో 2 ఫోర్లతో 10) మరోసారి నిరాశపర్చగా, అలిక్ అథనాజే (84 బంతుల్లో 5 ఫోర్లతో 41), షైహోప్ (46 బంతుల్లో 5 ఫోర్లతో 31 బ్యాటింగ్) పర్వాలేదనిపించారు. రోస్టన్ ఛేజ్ (0) డకౌట్ కాగా, టెవిన్ ఇమ్లాచ్ (14 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. భారత బౌలర్లలో జడేజా మూడు వికెట్లు, కుల్దీప్ యాదవ్ ఒక వికెట్ పడగొట్టాడు. అంతకు ముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 134.2 ఓవర్లలో 5 వికెట్లకు 518 పరుగుల భారీ స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (258 బంతుల్లో 22 ఫోర్లతో 175), శుభ్‌మన్ గిల్ (196 బంతుల్లో 2 సిక్స్‌లతో 16 ఫోర్లతో 129 నాటౌట్) శతకాలతో చెలరేగారు. నితీష్ కుమార్ (43), ధ్రువ్ జురెల్ (44), కేఎల్ రాహుల్ (38) హాఫ్ సెంచరీలు చేజార్చుకున్నారు. వెస్టిండీస్ బౌలర్లలో జొమెల్ వారికన్ 3, రోస్టన్ ఛేజ్ ఒవికెట్ పడగొట్టారు. కాగా, రెండోరోజూ టీమిండియా ఆధిపత్యం చెలాయించింది. 318/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆట ప్రారంభించిన భారత్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. రెండో ఓవర్‌లో అనవసర పరుగుకు యత్నించి యశస్వి జైస్వాల్ రనౌట్‌గా వెనుదిరిగాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 74 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి వచ్చిన నితీష్‌తో కలిసి గిల్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఈ క్రమంలో గిల్ 95 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. మరో ఎండ్‌లో నితీష్ దూకుడుగా ఆడే యత్నంలో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగి హాఫ్ సెంచరీ చేజార్చుకున్నాడు. క్రీజులోకి ధ్రువ్ జురెల్ రాగా, మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడిన గిల్ తొలి సెషన్‌ను ముగించాడు. దాంతో టీమిండియా 427/4 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది.





## జీఎస్టీ తగ్గింపుతో ట్రాక్టర్ సేల్స్‌జోరు

**ముంబయి, అక్టోబరు 11:** జీఎస్టీ తగ్గింపు, పండుగ సీజన్ నేపథ్యంలో పెరిగిన డిమాండ్‌తో సెప్టెంబర్ ట్రాక్టర్ల అమ్మకాలు రికార్డులను సృష్టించాయి. ట్రాక్టర్, మెకనైజేషన్ అసోసియేషన్ డేటా ప్రకారం సెప్టెంబర్‌లో దేశీయ మార్కెట్లో 1.46లక్షల కంటే ఎక్కువ ట్రాక్టర్లు అమ్ముడయ్యాయి. గతంలో అత్యధిక సంఖ్య అక్టోబర్ 2024లో 1,44,675 ట్రాక్టర్లు అమ్ముడయ్యాయి. కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 22 నుంచి జీఎస్టీ రేట్లను తగ్గించింది. తాజాగా ట్రాక్టర్లపై జీఎస్టీని 12 శాతం నుంచి కేవలం 5శాతానికి తగ్గించారు. 1,800 సీసీ కంటే ఎక్కువ ఇంజిన్ సామర్థ్యం కలిగిన రోడ్ ట్రాక్టర్లపై పన్నును 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబర్ మధ్య మొత్తం 7.61 లక్షల ట్రాక్టర్లు అమ్ముడయ్యాయి. ఇది గత సంవత్సరం ఇదే కాలం కంటే 20 శాతం ఎక్కువ. దీపావళి సీజన్‌లో డిమాండ్ మరింత పెరుగుతుందని, వార్షికఅమ్మకాలు మొదటిసారిగా 10లక్షల యూనిట్లను దాటవచ్చని నిపుణులు భావిస్తున్నారు. భారత్‌లో అతిపెద్ద ట్రాక్టర్ తయారీదారు మహీంద్రా అండ్ మహీంద్రా, సెప్టెంబర్‌లో డీలర్‌షిప్‌లకు సరఫరాలను 50 శాతం పెంచింది. ఎంఅండ్‌ఎం వ్యవసాయ పరికరాల వ్యాపార అధ్యక్షుడు విజయ్ నక్రా మాట్లాడుతూ.. జీఎస్టీ రేటు తగ్గింపు నవరాత్రి తొమ్మిది రోజుల్లో అమ్మకాల్లో గణనీయమైన పెరుగుదలకు దారి తీసింది. ఎస్కార్ట్స్ కుబోటా అమ్మకాలు సెప్టెంబర్‌లో 49 శాతం పెరిగి 17,800 యూనిట్లకు చేరుకున్నాయి. ఇది కంపెనీ చరిత్రలో అత్యుత్తమ నెలగా నిలిచింది. సోనాలికా ట్రాక్టర్స్ దాదాపు 27,800 ట్రాక్టర్లను విక్రయించింది.

## గూగుల్‌పేతో చెల్లింపుల రక్షణ లేదు!

### టెలికాం సెక్రటరీ నీరజ్ మిట్టల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** గ్లోబల్ పేమెంట్ అగ్రిగేటర్ గూగుల్‌పే ఇప్పటివరకూ ఫ్రాడ్‌రిస్క్ ఇండికేటర్ (ఎఫ్‌ఆర్‌ఐ)వ్యవస్థలోకి రాలేదని టెలికాం సెక్రటరీ నీరజ్ మిట్టల్ అన్నారు. దీనితో గూగుల్‌పేలో జరుగుతున్న లావాదే వీలకు ఎలాంటి రక్షణ లేదని అన్నారు. ఎఫ్‌ఆర్‌ఐలో చేరకపోవడంవల్ల మూడోవంతు యుపిఐ చెల్లింపులు సురక్షితంగా లేవని అన్నారు. సైబర్‌మోసాల కట్టడికోసం టెలికాం డాట్ ఫైనాన్షియల్ ఫ్రాడ్ రిస్క్ ఇండికేటర్ (ఎఫ్‌ఆర్‌ఐ)ను ప్రవేశపెట్టింది. బ్యాంకులు, యుపిఐ సర్వీస్‌ప్రొవైడర్లు ఆర్థికసంస్థలతోముందుగానే ఉన్న సమాచారం ఆధారంగా పనిచేస్తుంది. డిజిటల్ చెల్లింపులను ఏదైనా మొబైల్ నంబరుకు చేసే సమయంలో ఈ టూల్ తనిఖీచేస్తుంది. ఏదైన మొబైల్‌నంబరువల్ల ఆర్థికమోసం జరిగేందుకు ఎంత అవకాశం ఉందో కూడా ఎఫ్‌ఆర్‌ఐ మీడియం, హై, వెరీ హై అని వర్గీకరించి తెలియచేస్తుంది.

## క్రిప్టో మార్కెట్‌లో 7 లక్షల కోట్ల డాలర్లు ఆవిరి!

### చైనాపై 100% సుంకాలు వేస్తామన్న ట్రంప్ ప్రకటన కీలకం



**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ తీసుకున్న కొత్తనిర్ణయం క్రిప్టో మార్కెట్‌ను సమూలంగా వణికించింది. క్రిప్టోమార్కెట్‌లో ఏకంగా రెండు లక్షలకోట్ల డాలర్లు ఆవిరి అయ్యాయి. చైనాపై 100శాతం సుంకాలనుప్రకటించడమే క్రిప్టోమార్కెట్‌పై ఒత్తిడిని పించింది. బిట్‌కాయిన్, ఎథెరియం, డాగ్‌కాయిన్‌వరకూ క్రిప్టో ఆస్తులన్నీ దెబ్బకు క్షీణించాయి. ఇవేకాకుండాఅమెరికా స్టాక్ మార్కెట్‌కూడా గణనీయమైన నష్టాలు ఎదుర్కొంది. టెస్లా, అమెజాన్‌స్టాక్‌లు ఒత్తిడికి లోనయ్యాయి. ట్రంప్ నిర్ణయం ప్రపంచ వ్యాప్తంగా 1.6 మిలియన్లకుపైగా క్రిప్టో పెట్టుబడిదారులను ప్రభావితంచేసింది. ఆయన నిర్ణయం 19 బిలియన్‌డాలర్లకుపైగాక్రిప్టో షేర్లను తుడిచిపెట్టింది. ఒక గంటలోనే ఏడు బిలియన్ డాలర్లకుపైగా వాటాలు తుడిచిపెట్టుకుపోఆయయి. డిజిటల్ ఆస్తుల చరిత్రలో అతిపెద్ద అమ్మకంగా రికార్డు అయింది. క్రిప్టో మారెనకట్‌క్యాప్ 560 బిలియన్ డాలర్లుగా చెపుతున్నాయి. క్రిప్టో, స్టాక్ మార్కెట్లను కలిపితే పెట్టుబడిదారులు ఒక్కరోజులో సుమారు రెండు ట్రిలియన్ డాలర్లు లేదా 177.44 లక్షలకోట్లు కోల్పోయారని బిజినెస్ అనలిస్టులు చెపుతున్నారు. ట్రంప్ ప్రకటించిన ట్రేడింగ్ మొదటి గంటలోనే ఏడు బిలియన్ డాలర్లకుపైగా పొజిషన్లు స్క్వేర్‌చేసారని తేలింది. మల్టీకాయిన్ క్యాపిటల్ ప్రధాన వ్యాపారి బ్రియాన్ స్టుగాట్స్ ఎక్స్ఛేంజిలు డీఫై ప్లాట్‌ఫామ్‌ల ద్వారా భయాందోళనలు రావడంతో మొత్తం మార్కెట్‌నష్టాలు 30 బిలియన్ డాలర్లకు మించే ఉంటుందని అంచనావేస్తున్నారు.




వాణిజ్యం

## డీమార్ట్ రాబడులు రూ.16,218 కోట్లు!

**ముంబయి, అక్టోబరు 11:** ప్రముఖ రిటైల్ సంస్థ డీమార్ట్ (అవెన్యూ సూపర్‌మార్ట్స్) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలను శనివారం ప్రకటించింది. ఈ ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. కంపెనీ ఆదాయం గణనీయంగా పెరిగినప్పటికీ, నికర లాభం గత త్రైమాసికంతో పోలిస్తే తగ్గింది. ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో డీమార్ట్ రూ. 746.55 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. ఇది గత త్రైమాసికంలో నమోదైన రూ. 829.73 కోట్లతో పోలిస్తే సుమారు 10 శాతం తక్కువ. అయితే, గతేడాది ఇదే సమయంతో (రూ. 710.37 కోట్లు) పోల్చినప్పుడు లాభం 5 శాతం పెరగడం గమనార్హం. మరోవైపు, కంపెనీ కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం భారీగా పెరిగింది. ఈ త్రైమాసికంలో ఆదాయం రూ. 16,218.79 కోట్లుగా నమోదైంది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 15 శాతం అధికం. అదేవిధంగా, గత త్రైమాసికంతో పోలిస్తే ఆదాయం దాదాపు 2 శాతం వృద్ధి చెందింది. ఆదాయం పెరిగినా లాభం తగ్గడానికి ప్రధాన కారణంగా ఖర్చులు పెరగడమేనని తెలుస్తోంది. ఈ త్రైమాసికంలో కంపెనీ మొత్తం ఖర్చులు రూ. 15,248.89 కోట్లకు చేరాయి. ఇది గతేడాదితో పోలిస్తే 16 శాతం, గత త్రైమాసికంతో పోలిస్తే 2.5 శాతం ఎక్కువ. దీంతో కంపెనీ లాభదాయకతపై ప్రభావం పడింది. ఎబిటా (వడ్డీ, పన్నులు, తరుగుదల ముందు లాభం) మార్జిన్ గతేడాది 7.9 శాతం ఉండగా, ఈసారి 7.6 శాతానికి తగ్గింది. ఈ ఫలితాలపై అవెన్యూ సూపర్‌మార్ట్స్ సీఈఓ అన్షుల్ అసావా మాట్లాడుతూ, ఈ త్రైమాసికంలో మా ఆదాయం 15.4 శాతం పెరిగింది. నికర లాభం 5.1 శాతం వృద్ధి చెందింది. ప్రభుత్వం ఇటీవల జీఎస్టీ రేట్లలో చేసిన మార్పుల ప్రయోజనాన్ని వినియోగదారులకు బదిలీ చేశాం. ఈ త్రైమాసికంలో 8 కొత్త స్టోర్లను ప్రారంభించాం. దీంతో సెప్టెంబర్ 30 నాటికి మా మొత్తం స్టోర్ల సంఖ్య 432కు చేరిందని వివరించారు.




## రిలయన్స్ పవర్ సిఎఫ్‌ఒను అరెస్టు చేసిన ఇడి!

**ముంబయి, అక్టోబరు 11:** ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గట్టి షాక్ ఇచ్చింది. రూ.68 కోట్ల నకిలీ బ్యాంక్ గ్యారెంటీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో రిలయన్స్ పవర్ లిమిటెడ్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్‌వో) అశోక్ కుమార్ పాల్‌ను శనివారం అరెస్ట్ చేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) నిబంధనల కింద ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఏడేళ్లుగా రిలయన్స్ పవర్‌లో సీఎఫ్‌వోగా పనిచేస్తున్న అశోక్ పాల్, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌ఈసీఐ)కి రూ.68 కోట్లకు పైగా విలువైన నకిలీ బ్యాంక్ గ్యారెంటీని సమర్పించారని ఈడీ ఆరోపించింది. ఈ నకిలీ గ్యారెంటీలను నిజమైనవిగా నమ్మించేందుకు, ఎస్‌బీఐ, పీఎన్‌బీ వంటి ప్రముఖ బ్యాంకుల పేర్లను పోలిన ఫేక్ ఈమెయిల్ డొమైన్లను సృష్టించి ఉపయోగించినట్లు దర్యాప్తులో తేలింది. అంతేకాకుండా, ఫిలిప్పీన్స్‌లోని మనీలాలో అసలు ఉనికిలోనే లేని ఓ విదేశీ బ్యాంక్ బ్రాంచ్ నుంచి కూడా గ్యారెంటీ పత్రాలు సృష్టించినట్లు అధికారులు గుర్తించారు. ఈ మోసంలో ఒడిశాకు చెందిన బిస్వాల్ ట్రేడ్‌లింక్ అనే చిన్న కంపెనీ కీలక పాత్ర పోషించినట్లు ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. కేవలం కాగితాలపై మాత్రమే ఉన్న ఈ కంపెనీ ద్వారానే రిలయన్స్ పవర్ తరఫున నకిలీ గ్యారెంటీలను ఏర్పాటు చేసినట్లు తేలింది. ఈ ఆరోపణలకు సంబంధించి బిస్వాల్ కంపెనీ డైరెక్టర్‌ను గత ఆగస్టులోనే అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు. అనిల్ అంబానీకి చెందిన పలు కంపెనీలు రూ.17 వేల కోట్లకు పైగా బ్యాంకు రుణాలను దారి మళ్లించాయన్న ఆరోపణలపై ఈడీ ఇప్పటికే విస్తృత దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగా యస్ బ్యాంక్ నుంచి పొందిన రూ.3 వేల కోట్ల రుణం, రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కు సంబంధించిన రూ.14వేల కోట్ల మోసంపై విచారణ కొనసాగుతోంది. ఈ కేసుల దర్యాప్తులో భాగంగానే తాజా అరెస్ట్ జరిగినట్లు తెలుస్తోంది. గతంలో ఈడీ అధికారులు అనిల్ అంబానీని కూడా విచారించిన విషయం తెలిసిందే.

## ఎక్ఛేంజిల్లో 'టాటాసన్స్' లిస్టింగ్‌చేయండి

### -షాపూర్జీ పల్లోంజీ మిస్త్రీ వెల్లడి

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** టాటాగ్రూప్‌ప్రధాన సంస్థ టాటాసన్స్‌ను స్టాక్ మార్కెట్‌లో నమోదుచేయాలంటూ ఎస్పీ గ్రూప్ ఛైర్మన్ షాపూర్జీ పల్లోంజీ మిస్త్రీ స్పష్టంచేసారు. టాటాసన్స్‌లో 66శాతం వాటా కలిగిన టాటా ట్రస్ట్ సభ్యుల వివాదాలనేపథ్యంలోమరోమారు మిస్త్రీ ఈ వ్యాఖ్యలుచేసారు. టాటాసన్స్‌లో 18.37శాతం వాటాతో షాపూర్జీ పల్లోంజీ కుటుంబం అతిపెద్ద మైనార్టీ వాటాదారుగా ఉంది. ఆర్బీఐ నిర్దేశించిన ఎన్‌బిఎఫ్‌సి అప్పర్‌లేయర్ వర్గీకరణ కింద టాటాసన్స్‌ను గతనెల 30లోగా స్టాక్ ఎక్ఛేంజిల్లో నమోదుచేయాల్సి ఉందని మిస్త్రీ అన్నారు. నిబంధనలు పాటించి ఎక్స్ఛేంజిల్లో నమోదుచేయాలని కోరారు. పారదర్శకత పరంగా ఈ ప్రతిష్టాత్మక సంస్థ తన వ్యవస్థాపకుడు జెంషెడ్జీ టాటాస్ఫూర్తిని కొనసాగిస్తుందనే ఆశిస్తున్నట్లు షాపూర్జీ అన్నారు. ఉద్యోగులు, ఇన్వెస్టర్లు, ప్రజలు ఇలా అన్ని వర్గాలకు ఈసంస్థపై ఉన్న విశ్వాసాన్ని కొనసాగిస్తుందనే అనుకుంటున్నామని పేర్కొన్నారు. సమానత్వం న్యాయం ప్రజాప్రయోజన సూత్రాల ఆధారంగా ఆర్‌బిఐ నిర్ణయం తీసుకుంటుందన్న నమ్మకం తమకు ఉందన్నారు. అనుకున్నట్లే బోర్డు సమావేశం జరిగినా వివాదాస్పద అంశాలేవీ చర్చకురాలేదు. బోర్డు నియామకాలు, పాలన అంశాలజోలికి పోలేదు.



ఆసుపత్రులు, గ్రామీణాభివృద్ధి ప్రాజెక్టులు వంటి ధాతృత్వఅంశాలపైనే నివేదికలు రాగా వాటిపై చర్చించారు. మెహ్లీ మిస్త్రీ ఆధ్వర్యంలోని నలుగురు ట్రస్టీలు, నియోల్ టాటా వర్గానికి మధ్య పొరపొచ్చాలు వచ్చి టాటాసన్స్‌ను విభజించాలన్న స్థాయికి వివాదాలు చేరుకున్న సంగతి తెలిసిందే.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

# సులభతరమైన విధానంలో త్వరితగతిన రుణాలు

## - ఎస్.బి.ఐ రీజనల్ మేనేజర్ అశోక్ నాగరాజన్



**రావులపాలెం , అక్టోబర్ 11 ( ప్రభాతవార్త ) :** చిన్న మధ్య తరహా వ్యాపార వేత్తలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సులభతరమైన విధానంలో త్వరితగతిన రుణాలు అందించేందుకు సిద్ధంగా ఉందని ఎస్.బి.ఐ అమలాపురం రీజనల్ మేనేజర్ అశోక్ నాగరాజన్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం రావులపాలెం న్యూ భాస్కర్ రెస్టారెంట్ వద్ద ఎస్.బి.ఐ రావులపాలెం శాఖ మేనేజర్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో చిన్న మధ్య తరహా వ్యాపార వేత్తల సమ్మేళనం (ఎస్.ఎం.ఈ కనెక్ట్) నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రీజనల్ మేనేజర్ అశోక్ నాగరాజన్ మాట్లాడుతూ రుణాలు కావాలనుకునే వ్యాపారులు తమను సంప్రదిస్తే వారి డిజిటల్ డేటా ఆధారంగా కేవలం గంట లోపే రుణాలు అందించేలా బి.ఆర్.ఈ అనే విధానం, మహిళలకు సెక్యూరిటీ లేకుండా రుణాలు ఇచ్చేందుకు అస్మిత బి.ఆర్.ఈ, ఏ.బి .ఎల్ పథకాల గురించి వివరించారు. వ్యాపారుల డిజిటల్ డేటా ఆధారంగా రూ.10 నుంచి 50 లక్షలు, రూ.50 లక్షల నుంచి రూ.5 కోట్ల వరకు రుణాలు అందిస్తామన్నారు. ఆసక్తి గల వ్యాపారులు తమను సంప్రదించాలని సూచించారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930, 1945 నెంబర్లను సంప్రదించి ఫిర్యాదు చేయాలన్నారు. అలాగే ఎస్.బి.ఐ ఖాతాదారులు సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 18001234 నెంబర్ ను సంప్రదించాలని వెంటనే అకౌంట్ బ్లాక్ చేసి నష్టం జరగకుండా చూస్తామని చెప్పారు. ఇటీవల కాలంలో కొందరు అపరిచిత వ్యక్తులు పేద వర్గాలు, అమాయకులకు కమీషన్ ఆశ చూపి వారి బ్యాంకు అకౌంట్ల ద్వారా నగదు లావాదేవీలు జరుపుకున్నారని, దీని వల్ల ఖాతాదారులకు భవిష్యత్తులో సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని, ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పోతంశెట్టి కనికిరెడ్డి, ఛాంబర్ మాజీ అధ్యక్షుడు కర్రి సుబ్బారెడ్డి, సి.ఆర్.సి డైరెక్టర్ చిర్ల కనికిరెడ్డి, ఎస్.ఎం.ఈ ఏ.జి.ఎం పి.రమేష్, గంటా అనిల్, అధిక సంఖ్యలో వ్యాపారులు పాల్గొన్నారు.

# ఆంధ్రా శబరిమలైలో వైభవంగా మహా కుంభాభిషేకం

## - ప్రపంచంలోనే తొలిసారిగా 60 ఆధ్యాత్మిక జ్ఞానపీఠాలు ప్రారంభం
## - లోక కల్యాణర్థం ప్రత్యేక పూజలు, అభిషేకాలు



**శంఖవరం , అక్టోబర్ 11 ( ప్రభాతవార్త )** శంఖవరం మండలంలోని సిద్దివారి పాలెంలో సిద్ధి పుణ్యక్షేత్రం గా పేరుగాంచిన ఆంధ్రా శబరిమలై అయ్యప్ప స్వామి వారి సన్నిధిలో మహా కుంభాభిషేకాన్ని శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆంధ్రా శబరిమలై లో అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వేడుకలు సందర్భంగా భూపతి బిరుదాంకితులు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త డాక్టర్ కుసుమంచి శ్రీసత్య శ్రీనివాసరావు గురుస్వామి, సతీమణి సత్యవతి దంపతులు ఇరువురు చేతులు మీదుగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య 1008 కలశాలతో శనివారం మహా కుంబాభిషేకాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో గత మూడు రోజులుగా శ్రీస్వామి వారికి ఊరేగింపు, విఘ్మేశ్వర పూజ, మండపారాధనలు, పుణ్యాహ వాచనములు, అభిషేకములు, పూజలను వేద పండితులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీనివాసరావు గురు స్వామి మాట్లాడుతూ లోక కళ్యాణార్థం ఆంధ్రా శబరిమలై పుణ్యక్షేత్రంలో మహా కుంభాభిషేకాన్ని నిర్వహించడం జరిగిందని, ఆలయానికి వచ్చే ప్రతి భక్తునికి ఆధ్యాత్మికంగా, ఆర్ధికంగా మనశాంతిగా ఎదగాలని ఈ మహా పుణ్య కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో కుసుమంచి సత్య శ్రీనివాస రావు పేరు మీదుగా ప్రపంచంలోనే తొలిసారిగా 60 ఆధ్యాత్మిక జ్ఞాన పీఠాలు ప్రారంభించడం జరిగిం దన్నారు. అదే విధంగా ఆలయ ప్రాంగణంలో 28న సహస్ర బిల్వార్చన, 29 న లక్షబిల్వార్చన నిర్వహిస్తామని, 30న అత్యంత అద్భుతమైన మహా కోటి బిల్వార్చన ప్రారంభించి, నవంబరు 18 వరకూ ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకూ నిత్యం కొనసాగిస్తామన్నారు. ఈ 18 రోజులు నిత్యం మహాకోటి బిల్లార్చన, 18 రోజులు మెట్ల పూజ (పడి వెలుగించుట) నిర్వహిస్తామని శ్రీనివాసరావు గురుస్వామి వెల్లడించారు. అయ్యప్ప దర్శనార్ధం వచ్చిన భక్తులు, అయ్యప్ప దీక్షా స్వాములు స్వయంగా పూజలో పాల్గోనే అవకాశాన్ని కల్పిస్తున్నామని చెప్పారు. అనంతరం వచ్చిన భక్తులు అందరికీ ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారిని మండల అధ్యక్షులు పర్వత రాజబాబు, సర్పంచ్ రామిశెట్టి ఏసుబాబు, మాజీ జెడ్పిటిసి ఈగల అప్పారావు, పర్వత వివేక్, బొమ్మిడి లిల్లియ్య, రేలంగి సూరిబాబు, పలువురు ప్రముఖులు, భక్తులు, స్వాములు దర్శించుకున్నారు.

# తలంపులమ్మ తల్లిని దర్శించుకున్న డీఎఫ్ఓ



**తుని ( రౌతులపూడి),అక్టోబర్ 11 ( ప్రభాతవార్త )** లోవ గ్రామంలో వేంచేసియున్న శ్రీ తలుపులమ్మ అమ్మవారిని శనివారం జిల్లా అటవీశాఖ అధికారి యన్. రామచంద్ర రావు దర్శించుకున్నారు. ఆయనకు కార్యనిర్వహణాధికారి విశ్వనాథరాజు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ వేదపం డితులు అర్చకులు నిర్వహించిన శ్రీ అమ్మవారి ప్రత్యే క పూజలు నందు పాల్గొన్నారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీ అమ్మవారి శేష వస్త్రంతో సత్కరించారు. వేదపండితులు మరియు అర్చకులు వేదాశీర్వచనం చేశారు. జిల్లా అటవీ శాఖ అధికారి, ఆలయ అభివృద్ధి పనులను కార్యనిర్వహణాధికారిని అడిగి తెలుసుకొన్నారు. అభివృద్ధి పనులను మరియు నిర్మాణ పనుల్లో యున్న ఎస్కూలేటర్ ఏర్పాట్లు పనులను ఈవో వివరించారు. అనంతరం శ్రీ అమ్మవారి చిత్రపటం, ప్రసాదములు అందచేశారు. ఆయనతోపాటు జిల్లా అటవీ శాఖ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజకీయంలో స్థానిక, స్థానికేతరులు అనే పదాలకు మారిన అర్థం

**7 తరువాయి**

సంస్థల ఎన్నికల వరకే. రాష్ట్ర, కేంద్ర ఎన్నికల వచ్చేసరికి శాసనసభ్యుడు పోటీకి అయితే ఆ రాష్ట్రానికి చెందిన వ్యక్తి ఓటరు అయి ఉండాలి, అలాగే పార్లమెంటు స్థానానికైతే దేశంలో ఎక్కడైనా ఓటరై ఉంటే చాలు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ నుండి, కాంగ్రెస్ అధినాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, నారా లోకేష్, నందమూరి బాలకృష్ణ, దగ్గుబాటి పురందేశ్వరి, వాసంశెట్టి సుభాష్, తోట త్రిమూర్తులు,పిల్లి సుభాష్ చంద్రబోస్, పాములు రాజేశ్వరి దేవి, మానేపల్లి అయ్యాజీ వేమా, గతంలో ఎమ్మెల్యేలుగా గెలిచి మంత్రి పదవులు చేపట్టిన గొల్లపల్లి సూర్యారావు,పినిపే విశ్వరూప్, అమలాపురం పార్లమెంటు సభ్యులుగా రెండుసార్లు గెలుపొందిన జి.వి. హర్షకుమార్, అమలాపురం పార్లమెంటు స్థానానికి పోటీ చేసిన సినీ నటుడు బాబూ మోహన్, గొల్ల బాబూరావు లతో పాటు ఎంతోమంది ఉద్దండులైన రాజకీయ నాయకులు తమ సొంత అసెంబ్లీ,పార్లమెంటు నియోజకవర్గ స్థానాలను వదిలి జనరల్, రిజర్వ్ నియోజకవర్గాలలో పోటీ చేశారు. అలాగే రాష్ట్రంలోని పలు నియోజకవర్గాలలో బలమైన అభ్యర్థిని నిలబెట్టి, గెలుపు సాధించాలనే లక్ష్యంతో ఆయా పార్టీల అధిష్టానాలు పనిచేస్తాయే తప్ప స్థానిక, స్థానికేతర అంశాన్ని ఏమాత్రం పరిగణలోకి తీసుకోవు. కొన్ని కొన్ని సందర్భాల్లో కొన్ని కొన్ని నియోజకవర్గాల్లో ప్రత్యర్థి పార్టీ అభ్యర్థికి ధీటుగా తమ అభ్యర్థిని నిలబెట్టాల్సిన సమయంలో స్థానిక,స్థానికేతర అంశాన్ని ఏమాత్రం గుర్తించవు. ఏ పార్టీ అధిష్టానమైనా ఆయా నియోజకవర్గాలలో బలమైన నాయకత్వాన్నే కోరుకుంటుంది.స్థానిక, స్థానికేతర అంశాన్ని పరిగణలోకి తీసుకొని తమ పార్టీ మనుగడను ప్రశ్నార్థం చేసుకోదు. ఏది ఏమైనా ఏ నియోజకవర్గానికి ఇన్చార్జిని నియమించాలన్నా, అభ్యర్థిని ఎంపిక చేయాలన్నా తమ పార్టీల శ్రేయస్సు దృశ్యా ఆయా పార్టీల అధిష్టానాలు తీసుకునే నిర్ణయాలు ఒక్కొక్కసారి ఆయా నియోజకవర్గాల ప్రజలకు చేదుగానే ఉంటాయి.

# బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవానికి వేలాది భక్త జనం

## - సరస్వతి అలంకరణలో- హంస వాహనంపై శ్రీవారు
## - మహా పుష్ప యాగంతో పులకించిన వాడపల్లి క్షేత్రం



**ఆత్రేయపురం , అక్టోబర్ 11 ( ప్రభాతవార్త ) :** శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో 13 వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా కోనసీమ తిరుమల వాడవల్లి దేవస్థానం లో రెండో రోజు శనివారం.బ్రాహ్మత్సవాలు అంబరాన్నినంటాయి. ఉదయం వివిధ రకాల పుష్పాలతో అలంకరించి శ్రీ స్వామివారికి మహా పుష్పయాగం పండితులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాద చార్యులు ఆధ్వర్యంలో అర్చకుల స్వాములు శాస్త్రోక్తంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారికి ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు శ్రావణి దంపతులు, ఆలయ డిప్యూటీ కమిషనర్ . కార్యనిర్వాహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు,దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం శ్రీ స్వామివారికి సంకల్పము, విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం,సప్త కళశారాధన, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. ప్రధాన హెూమములు,దిగ్దేవతా ప్రార్ధన, మహా పుష్పయాగం 25 రకాల పుష్పాలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. నీరాజన మంత్రపుష్పం, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.సాయంత్రం స్వస్తి వచనము,ప్రధాన హెూమాలు, సహస్ర దీపాలంకరణ సేవ,దిగ్దేవతా బలిహరణ,విశేషార్చన, నీరాజన మంత్రపుష్పం ,పండితులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు స్వాములు వేదమంత్రాలతో శాస్త్రుకంగా ఘనంగా నిర్వహించారు. రాత్రి శ్రీవారు హంస వాహనం పై ఊరేగారు.


శ్రీ స్వామి వారు సరస్వతీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మాడ వీధుల్లో విహరించిన శ్రీవారిని శనివారం కావడంతో వేలాదిమంది భక్తజనం మధ్య వివిధ కళాకారులతో మంగళ వాయిద్యాలు నడుమ సాంస్కృతిక కార్యక్రమాలతో కొనసాగింది.శ్రీ స్వామివారి సేవలో లొల్ల సర్పంచ్ కాయల జగన్నాథం దంపతులు, సొసైటీ అధ్యక్షులు ముదునూరి రామభద్ర రాజు దంపతులు, ఎపుగంటి వెంకటేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







# డ్రోన్ కెమెరా నిఘాలో సామర్లకోట పట్నం



**సామర్లకోట , అక్టోబర్ 11 ( ప్రభాతవార్త ) :** కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు సామర్లకోట పట్టణంలో డ్రోన్ కెమెరా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది. శనివారం సాయంత్రం స్థానిక రైల్వే స్టేషన్ బస్టాండ్ రద్దీ ప్రాంతంలో డ్రోన్ ఎగరవేసి ఆ ప్రాంతం మీద నిఘా పెడుతున్నామని భీమేశ్వరాలయం, కాలేజీల దగ్గర, జన సమూహం ఎక్కువగా ఉన్నచోట్ల నిఘా పెడుతున్నామని డ్రోన్ ఎగరవేసిన ప్రదేశం నుంచి సుమారుగా మూడు కిలోమీటర్ల వరకు దీని పరిధి ఉంటుందని ప్రతిరోజు ఉదయం నుండి రాత్రి వరకు షిఫ్ట్ ప్రకారం ఆపరేట్ చేస్తామని డ్రోన్ ఆపరేటర్ సామర్లకోట పోలీస్ కానిస్టేబుల్ గోపాలకృష్ణ తెలియజేశారు.

# దిశ కమిటీ సభ్యురాలుగా సరస్వతి



**శంఖవరం , అక్టోబర్ 11 ( ప్రభాతవార్త )** దిశ కమిటీ సభ్యురాలిగా జర్త సరస్వతిని నియమించారు దీనికి సంబంధించి రైల్వే డివిజన్ కమిటీ సభ్యుడు గొర్ల నాగేశ్వర రావు తెలిపిన వివరాలు ప్రకారం కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ప్రోత్సాహంతో 'దిశ' కమిటీ సభ్యురాలిగా శంకవరం మండలం పెదమల్లాపురం గ్రామానికి చెందిన చెందిన గిరిజన మహిళ జర్త సరస్వతి నియమించారని ఈ సందర్భం గా శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపామని ఆయన పేర్కొన్నారు

# వాడపల్లి 'వెంకన్న'ను దర్శించుకున్న ఆర్డీవో పి.శ్రీకర్



**ఆత్రేయపురం ,అక్టోబర్ 11 ( ప్రభాతవార్త)** ప్రసిద్ధి పుణ్యక్షేత్రం కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న 13వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం ఆర్డీవో పి. శ్రీకర్ దంపతు లు స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనా నంతరం ఆలయ అర్చకులు శ్రీకర్ దంపతులకు వేదాశీర్వచనం, అందించగా ఆలయ డిప్యూటీ కమిషనర్ కార్యనిర్వాహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు స్వామివారి చిత్రపటం ప్రసాదాలు అందజేశారు.

# ఆర్టీసీ బస్టాండ్ స్థలాన్ని కాపాడాలంటూ నిరాహార దీక్ష

## - ముమ్మిడివరం తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన
## - ఆర్టీసీ ఉదాసీన వైఖరితో ప్రయాణికులు రోడ్డున పడ్డారు.. రవికుమార్



**అమలాపురం రూరల్,అక్టోబర్ 11 ( ప్రభాతవార్త )** ప్రజలకు ఎంతో ప్రయోజకరంగా ఉండే ముమ్మిడివరం ఆర్టీసీ బస్టాండ్ ప్రస్తుతం కబ్జా కోరల్లో చిక్కుకుందని, దీనిని వెంటనే పరిరక్షించి ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి చీకురుమిల్లి రవికుమార్ రిలే నిరాహార దీక్షకు దిగారు. ముమ్మివరం తహసీల్దార్ కార్యాలయం ముందు శనివారం నుంచి ఈ నిరసనకు పూనుకున్నారు. ఈసందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ప్రయివేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిన ఆర్టీసీ స్థలాన్ని వెంటనే వెనక్కు తీసుకుని ప్రజలకు ఉపయోగపడేలా బస్టాండ్ నిర్మించాలని రవికుమార్ డిమాండ్ చేశారు. లేకపోతే ఆమరణ నిరాహార దీక్షకు సైతం వెనుకాడేది లేదని ఆయన హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు పథకాన్ని ఇస్తుందని, ఈ పథకాన్ని నీరు కార్చేలా ముమ్మిడివరంలో మాత్రం ప్రయాణికులకు ఎటువంటి సదుపాయం లేకుండా ఆర్టీసీ బస్ స్టాండ్ ను కబ్జా దారులకు అప్పగించి ఆపై ప్రయాణికులను రోడ్డున పడేశారన్నారు. ముమ్మిడివరంలో బస్సు ఎక్కే ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా మహిళా ప్రయాణికులు అయితే ఎండకు ఎండుతూ వర్షానికి తడుస్తూ రోడ్డు మీదే నిలబడి అనేక పాట్లు పడుతున్నారని మండిపడ్డారు. బస్టాండ్ ఆర్టీసీ స్థలం ప్రయివేటు వ్యక్తులకు లీజు ప్రాతిపదికన అప్పగించడం వల్ల మిగిలిన ఆర్టీసీ స్థలాన్ని కూడా ఆక్రమించారని, అదేవిధంగా బస్టాండ్‌కు వెళ్లే రోడ్డు మార్గాలు కూడా క్రమక్రమంగా ఆక్రమణకు గురవుతున్నాయని, దీనిపై ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి వెంటనే దురాక్రమణలో ఉన్న ఆర్టీసీ బస్ స్టాండ్ స్థలాన్ని వెనక్కు తీసుకుని ప్రజలకు ఉపయోగపడేలా బస్టాండ్ నిర్మించాలని రవికుమార్ డిమాండ్ చేశారు. లేకపోతే ఆమరణ నిరాహార దీక్షకు సైతం వెనుకాడేది లేదని హెచ్చిరించారు.

# బ్రహ్మోత్సవాలకు బ్రాహ్మరధం పట్టిన భక్తులు

## - స్వామివారి ఒక్కరోజు ఆదాయం, రూ 54.66,లక్షలు



**ఆత్రేయపురం , అక్టోబర్ 11 ( ప్రభాతవార్త ) :** ఏడు వారల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం శనివారం, బ్రాహ్మత్సవాలు కావడంతో లక్షలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివార్ని దర్శించుకున్నారు. ఆలయ పరిసరాలు సుగంధ పుష్పలతో అలంకరించడంతో పుష్ప వనం లా మారింది. ఏడు శనివారాల నోము ఆచరించే భక్తులతో పాటు సాధారణ భక్తులు బ్రహ్మోత్సవాలు చూడడానికి తండోప తండాలు గా తరలి రావడంతో మాడ వీధులన్నీ గోవింద నామస్మరణతో మర్మోగాయి. ఇప్పటికే.. క్షేత్రానికి వచ్చిన దివ్యాంగులు, వృద్ధులు, చంటి పిల్లల కోసం ప్రత్యేక క్యూలైన్లు ద్వారా దర్శనం ఏర్పాటు చేయడంతో సంతృప్తి వ్యక్తం చేసారు.

చంటి పిల్లలకు పాలు, బిస్కెట్లు, మంచినీరు భక్తులకు అందించారు. వేకువజామునుండి భక్తులకు సులభ తరమైన దర్శనాలు ఏర్పాటు చేయడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేసారు. మెడికల్ క్యాంపులు తదితర సౌకర్యాలను ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎప్పటికప్పుడు ఆలయంలోపల, మాడవీధుల్లోనూ, పరిసర ప్రాంతాల్లోనూ భక్తులకు ఏ విధమైన ఇబ్బంది తలెత్తకుండా ఏర్పాట్లన్నీ దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు దగ్గరుండి పర్యవేక్షిం చారు. ఏడాదిలోపు చంటి పిల్లల తల్లిదండ్రులకు, దివ్యాం గులకు ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ప్రత్యేక దర్శనం సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ సౌకర్యాన్ని పలువురు భక్తులు వినియోగించుకుని స్వామివారిని దర్శనం చేసుకున్నారు. సుమారు 80వేలమంది భక్తులు స్వామివార్ని దర్శించుకున్నారని తెలిపారు.వచ్చిన భక్తులలో దాదాపు 35 వేల మంది అన్న ప్రసాదాలు స్వీకరించినట్లు డీసీ, ఈఓ నల్లం సూర్య చక్రధరరావు వెల్లడించారు. వివిధ సేవల ద్వారాస్వామి వారికి రూ 54,66, 022లు వరకు ఆదాయం సమకూరినట్లు ఆయన తెలిపారు. సూపరింటెండెంట్ పులపర్తి రాంబాబు, సీనియర్ అసిస్టెంట్ కుమార్ , మనోజ్, వర్మ, జూనియర్ అసిస్టెం ట్ వై శ్రీను, కనకయ్య, నందీశ్వరుడు .నారా యణ, ప్రసాద్, సిబ్బందితో పాటు వాలంటీర్ల, గ్రామస్తులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps